ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
శుక్రవారం 4 ఆగస్టు 2017 | 16



శ్రావణ సందడి



తెలుగువారి సంప్రదాయ పూజల్లో ఒకటైన వరలక్ష్మీ వ్రతానికి అంతా సిద్ధమయ్యారు. శుక్రవారం జరగనున్న ఈ వేడుక సందర్భంగా గురువారం మార్కెట్లు కిటకిటలాడాయి. పూజా సామగ్రి కొనుగోలుకు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఎటు చూసినా సందడి వాతావరణమే నెలకొంది. సాధారణ రోజుల కంటే ధరలు పెంచి విక్రయాలు జరపడంతో భారమైనా తప్పని సరిస్థితిలో కొనుగోలు చేశారు. 16

అనకాపల్లి చిన నాలుగు రోడ్ల జంక్షన్‌లో పండ్ల అమ్మకాలు

అవి డి.పట్టా భూములే

డీఎల్ పురంలో 1969-71 మధ్య 14 మంది నిరుపేదలకు పంపిణీ

- సర్వే నంబరు 189లోని ప్రభుత్వ భూమి సబ్‌డివిజన్
- సముద్ర తీరం కావడంతో లబ్ధిదారులు సాగు చేసుకోలేని పరిస్థితి
- గత ఏడాది మార్చి 23న రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్
- హైదరాబాద్‌కు చెందిన దండు రామలింగరాజు పేరు మీద జిరాయితీగా నమోదు
- పత్రికల్లో కథనాలు వచ్చిన తరువాత అతుకుబడిగా మార్పు
- రెండు మూడు దఫాలు క్రయవిక్రయ రిజిస్ట్రేషన్లు జరిగినట్టు తహసీల్దార్ గుర్తింపు
- మరింత లోతుగా దర్యాప్తు



డీఎల్‌పురంలో డీ పట్టా భూములు

నక్కపల్లి, ఆగస్టు 3: నక్కపల్లి మండలం డీఎల్‌పురంలో సర్వే నంబర్ 193/2 నుంచి 199/2 వరకు వున్న 64.65 ఎకరాలు డి. పట్టా భూములేనని తేలింది. వీటిని 1969-71 మధ్యకాలంలో ఇదే గ్రామానికి చెందిన 14 మంది నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం పంపిణీ చేసింది. కానీ ఈ మధ్య కాలంలో కొంతమంది బడా బాబులు, ... మిగతా 6వ పేజీలో

గంజాయిపై ఉక్కుపాదం

నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

- ఏవోబీలో సాగు, రవాణా అడ్డుకట్టకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్
- ఎర్రచందనం మాదిరిగా గంజాయికీ చెక్ పెట్టేందుకు కార్యాచరణ
- పది కొత్త చెక్‌పోస్టులతో దశ దిశలా దిగ్బంధనం
- మూడేళ్లలో ఆనవాళ్లు లేకుండా చేయాలని ప్రభుత్వ నిశ్చయం
- ఎక్సైజ్ శాఖ ప్రతిపాదనలకు త్వరలో కార్యరూపం?



ఏవోబీలో సాగు చేస్తున్న గంజాయి పంట (ఫైల్ ఫొటో)

హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల అమ్మకాలు, వినియోగంలో ప్రముఖులు వున్నట్టు సిట్ విచారణలో బయటపడుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లో ప్రధాన సమస్యగా ఉన్న గంజాయి సాగు, రవాణాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది.

... మెయిన్‌లో

రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తప్పనిసరి



- రోస్టర్‌పాయింట్ అనుసరించి రిజర్వేషన్లు
- మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధి అవసరం
- రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు 11

పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లే నూకరత్నం మృతి



- పచ్చకామెర్లు, మలేరియా, టైఫాయిడ్‌తో బాధపడుతున్నా పట్టించుకోలేదు
- కళాశాలలో ఉన్న మందులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు
- ఆస్పత్రికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేశారు 10
- నూకరత్నం అమ్మమ్మ, మేనమామ ఆరోపణ

మా బతుకులు మారవా?

తాగడానికి ఊట నీరే గతి



తాగేందుకు ఊట నీటిని తీసుకువెళ్తున్న గిరి మహిళలు



రాకెట్ యుగంలోనూ తప్పని డోలి మోత

- మారుమూల గ్రామాలకు రవాణా సదుపాయాలు అంతంతమాత్రమే
- మిథ్యగా మారిన వైద్యం
- వ్యాధులబారిన పడి మృత్యువాత
- నేడు శాసనసభ ఎస్టీ కమిటీ పాడేరులో గిరిజనాభివృద్ధిపై సమీక్ష
- సమస్యలను పరిష్కరించేలా చూడాలని వేడుకోలు

గిరిజనుల అభివృద్ధికి, వారికి మౌలిక సదుపాయాలు కల్పించడానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా వున్నాయి. తాగడానికి గుక్కెడు మంచినీరు దొరకదు. వర్షాకాలంలో ఊటగెడ్డలు, వేసవిలో చెలమలే దిక్కు. కలుషిత నీరు తాగి రోగాలబారిన పడి, ప్రాణాలు కోల్పోతున్న దుస్థితి. మారుమూల గ్రామాలకు రవాణా, వైద్య సేవలు అంతంతమాత్రమే. చుట్టుచూపుగా కూడా కొండలపై వున్న పల్లెల వైపు కన్నెత్తి చూడని వైద్య సిబ్బంది. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల్లో అణువణువునా అవినీతి. వెరసి మన్యంలో గిరిజనుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా వున్నాయి. శుక్రవారం పాడేరులో పర్యటించనున్న పాడేరులో శుక్రవారం పర్యటిస్తున్న సందర్భంగా తమ గోడు పట్టించుకోవాలని గిరిజనులు కోరుతున్నారు. ... వివరాలు 14వ పేజీలో

19న ఉద్యమ గీతాల ఆవిష్కరణ

విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని



విశాఖపట్నం: ప్రత్యేక హోదా పోరాటంలో భాగంగా ఈ నెల 19న అనకాపల్లిలోని రావుగోపాల రావు కళాక్షేత్రంలో విద్యార్థుల సమక్షంలో ఉద్యమ గీతాల ఆవిష్కరణ చేపట్టనున్నట్టు ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంతో సఖ్యతగా ఉంటేనే సాధించుకోగలమని చంద్రబాబు మూడున్నరేళ్లుగా మాటలు మాత్రమే చెప్పి నెట్టుకొస్తున్నారని విమర్శించారు. ఒక్క ప్రధాన అంశాన్ని కూడా నెరవేర్చలేకపోయారని ఎద్దేవా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్, వెనుకబడిన ఉత్తరాంధ్రకు నిధుల కేటాయింపు తదితర అంశాలన్నిటిని కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే జోన్ కూడా ఎన్నికల ముందు ఇవ్వాలని చూడడం నీచ రాజకీయమన్నారు. రైల్వే జోన్ ఇచ్చి కేకే లైన్ ఆపాలని చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు స్టాలిన్, మాజీ వీసీ జార్జ్ విక్టర్, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

బడ్జెట్‌లో రూ.3,100 కోట్లు కేటాయింపు

ఏజెన్సీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్ర బడ్జెట్‌లో రూ.3,100 కోట్లు కేటాయించడమే దీనికి నిదర్శనమని రాష్ట్ర శాసనసభ గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు మొడియం శ్రీనివాసరావు అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటన నిమిత్తం గురువారం విశాఖపట్నం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. గిరిజనులు అందజేసే ఆర్జీల్లోని అంశాలను, సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని, కొత్త పథకాలను ప్రవేశ పెడుతున్నామని, కానీ క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు, సిబ్బంది సరిగా దృష్టిసారించకపోవడం వల్ల అనుకున్న ఫలితాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో కమిటీ సభ్యులు గిడ్డి ఈశ్వరి, వంతల రాజేశ్వరి, కిడారి సర్వేశ్వరరావు, కొండపల్లి అప్పలనాయుడు, జి.వీరాంజనేయులు, వి.బాల సుబ్రహ్మణం, ఎమ్మెల్సీ రత్నాబాయి ఉన్నారు.

నృత్య సన్నిధ

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో ప్రదర్శనలు..అవార్డులు



కూచిపూడిలో రాణిస్తున్న సాయికృష్ణ

n.r.u.t.y.a. s.a.n.n.i.d.h.a.

నాట్యమంటే ఆమెకు ప్రాణం. చిన్నతనం నుంచే డ్యాన్స్‌పై మక్కువ పెంచుకున్నారు. అందుకు తండ్రి ప్రోత్సాహం తోడవ్వడంతో అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చే స్థాయికి ఎదిగారు. ఆమె... ప్రముఖ కూచిపూచి నాట్య కళాకారిణి డి.సాయికృష్ణ సన్నిధ. ఈ వారం 'తరుణి'లో ఆమె గురించి తెలుసుకుందాం...

తరుణి

విశాఖపట్నం, ఆగస్టు 3:

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రదర ్శనలిస్తూ తనదైన శైలిలో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారు సాయికృష్ణ సన్నిధ. ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా వందకు పైగా ఆమె ప్రదర్శనలిచ్చారు. అన్ని రాష్ట్రాల్లోని ప్రధాన వేదికలపై, ప్రముఖ దేవాలయాల ప్రాంగణాల్లోను కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. అమెరికాలోని రిచ్‌మాండ్, డల్లాస్, మేరీల్యాండ్, న్యూజెర్సీ, కాలిఫోర్నియా, అట్లంటా, డెట్రాయిట్ వంటి ప్రాంతాల్లోని వేదికలపై ప్రదర్శనవ్వడంతో పాటు అక్కడి నిర్వాహకుల నుంచి సత్కారాలు, ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతనం దూరదర్శన్‌లో 'ఏ' గ్రేడ్ ఆర్టిస్టుగా వ్యవహరిస్తున్న సాయికృష్ణ సమిధ... దూరదర్శన్ నిర్వహించిన 'మువ్వలసవ్వడి' పోటీలో ప్రథమ స్థానంలో నిలిచారు.

చిన్నతనం నుంచే..

బాలయ్యశాస్త్రి లేఅవుట్‌కు చెందిన సన్నిధ నాలుగేళ్ల ప్రాయం నుంచే కూచిపూడి నాట్యంపై మక్కువ పెంచుకున్నారు. దీన్ని గుర్తించిన తండ్రి చంద్రశేఖరవర్మ కూచిపూడి కళాక్షేత్రంలో శిక్షణ నిమిత్తం చేర్పించారు. ప్రముఖ కూచిపూడి నాట్యకళాకారుడు, నాట్యాచార్చుడు డాక్టర్ వెంపటి చినసత్యం, మరో నాట్యాచార్యులు హరిరామ్మూర్తిల వద్ద కూచిపూడి క్లాసికల్ నృత్యాన్ని ఆమె నేర్చుకున్నారు. ప్రస్తుతం ఎమ్మెస్సీ చేస్తున్న సన్నిధ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి డ్యాన్స్‌లో డిప్లొమా చేసి డిస్టెంక్షన్‌లో ఉత్తీర్ణులయ్యారు. అంతేకాక సీసీఆర్‌టీ స్కాలర్‌షిప్‌తోపాటు ఆలిండియా లెవెల్‌కు సంబంధించిన హెచ్‌ఆర్‌డీ స్కాలర్‌షిప్‌ను అందుకున్నారు.

ఎన్నో వేదికలు

పుట్టపర్తిలో భగవాన్ శ్రీసత్య సాయిబాబా సమక్షంలో కూచిపూడి నృత్యాన్ని సాయికృష్ణ సమిధ ప్రదర్శించారు. గుంటూరులో జరిగిన తానా ఫోక్ ఫెస్టివల్‌లో, న్యూఢిల్లీ ఏపీ భవన్‌లో, భక్తి ఛానల్ నిర్వహించిన ప్రత్యేక నృత్య కార్యక్రమంలో కూచిపూడి నాట్యకళా కౌసలాన్ని ప్రదర్శించి నిర్వాహకుల మన్ననలు పొందారు. సిలికాంధ్ర హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రతిభను ప్రదర్శించారు. మోహిని భస్మాసుర నృత్యరూపకంలో మోహినిగా విశాఖపట్నం, జంషెడ్ పూర్, గుంటూరు, హైదరాబాద్ వేదికలపై నాట్యం చేశారు. దీనికి కూచిపూడి నాట్యగురువు శ్రీ హరిరామ్మూర్తి సారథ్యం వహించారు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కూచిపూడి ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన సూర్య డ్యాన్స్ ఫెస్టివల్‌లో, అహ్మదాబాద్‌లో జరిగిన నాట్యాంజలి డ్యాన్స్ ఫెస్టివల్‌లోను, కూచిపూడిలో నిర్వహించిన సిద్ధేంద్రయోగి నాట్యకళా ఉత్సవ్‌లో, ఏలూరులోని సరస్వతి గానసభ నిర్వహించిన నాట్యోత్సవాల్లో సాయికృష్ణ సమిధ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి అందరి ప్రశంసలను సొంతం చేసుకున్నారు.



సాయికృష్ణ సన్నిధ నృత్యాభినయం..

ఎన్నో అవార్డులు..

కూచిపూడి నృత్యంలోని మెలకువలు తెలుసుకుని వాటిని వివిధ వేదికలపై ప్రదర్శించి అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు సాయికృష్ణ సన్నిధ. దూరదర్శన్ నిర్వహించిన 'మువ్వలసవ్వడి' పోటీల్లో ప్రథమ బహుమతి పొందడంతో పాటు 2011లో కూరెళ్ల గ్రూప్ ఆఫ్ ట్రస్ట్ నుంచి కళా పురస్కారం, టాలెంట్ అవార్డు అందుకున్నారు. 2013లో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ నుంచి బెస్ట్ అప్‌కమింగ్ డ్యాన్సర్ అవార్డు అందుకున్నారు. అలాగే చెన్నై కూచిపూడి ఆర్ట్ అకాడమీ నుంచి నాట్య విశారద అవార్డును, 2015లో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ నుంచి బెస్ట్ డ్యాన్సర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును కైవశం తీసుకున్నారు. ఏలూరు నాట్య కౌముది సంస్థ నుంచి అభినయ నృత్య భారతి అవార్డును తీసుకున్నారు.

నాట్యాచార్యుల కొరియోగ్రఫీలో..



కూచిపూడి నృత్య గురువులు కొరియోగ్రాఫర్లుగా నిర్వహించిన పలు నృత్యరూపకాల్లో గురువులే ఆశ్చర్యపోయే విధంగా సమిధ నృత్యం చేశారు. శ్రీహరిరామ్మూర్తి కొరియోగ్రఫీలో నిర్వహించిన మోహిని భస్మాసుర నృత్య రూపకంలో మోహినిగా, కల్యాణ కార్తికేయంలో శ్రీవల్లీగా, వెంపటి రవిశంకర్ కొరియోగ్రఫీలో నవదుర్గ నృత్య రూపకంలో దుర్గగా, వెంపటి చినసత్యం కొరియోగ్రఫీలో ప్రదర్శించిన రామాయణం నృత్యరూపకంలో మాండవికగాను. శ్రీకృష్ణ పారిజాతం నృత్యరూపకం సత్యభామగా అభినయించి...అందరి అభినందనలు అందుకున్నారు.

కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి హాజరు తప్పనిసరి

విశాఖపట్నం: ఉత్తరాంధ్రలో నిర్వహిస్తున్న టీడీపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి అందరూ కచ్చితంగా హాజరుకావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జిల్లా, అర్బన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ నుంచి రెండు నెలలపాటు జరగబోయే ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంపై చర్చించారు. నియోజకవర్గాల్లో బూత్ కమిటీల నియామకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు కేంద్రాల్లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి క్యాడర్ తప్పనిసరిగా హాజరుకావాలని సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షుడు పంచకర్ల రమేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శి బుద్ధా నాగజగదీశ్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామ్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు రేపు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 3: జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు శనివారం బుల్లయ్య కాలేజీలో నిర్వహించనున్నట్టు విశాఖపట్నం అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి డి.నాగేశ్వరరావు తెలిపారు. అండ ర్-14, 16, 18, 20 బాలబాలిక విభాగాలలో జరిగే ఎంపికల్లో పాల్గొనే అథ్లెట్లు వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన అథ్లెట్లు ఈ నెల 19 నుంచి కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 98482 66315, 94403 16022 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

సిట్ అడిగితే వివరాలు ఇస్తా: ఎమ్మెల్యే అనిత

విశాఖపట్నం: పీఎల్ పురంలో రిజర్వు ఫారెస్టు భూముల అన్యాక్రాంతంపై సిట్ అడిగితే వివరాలు ఇస్తానని ఎమ్మెల్యే అనిత తెలిపారు. గురువారం కలెక్టర్‌ను కలిసి బంగారంపేట గ్రామస్థుల సమస్యను వివరించిన ఆమె విలేఖరులతో మాట్లాడారు. 171 సర్వే నంబరు లేకపోయినా ప్రత్యేకంగా సృష్టించి పీఎల్ పురంలో రిజర్వు అటవీ భూముల అన్యాక్రాంతంపై అధికారులు ఇప్పటికే వివరాలు సేకరిస్తున్నారన్నారు. దీనిపై గతంలోనే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని చెప్పారు.




బహిరంగ సభకు హాజరైన గిరిజనులు (ఫైల్).. ఏవోబీలో మావోయిస్టుల నిర్మించిన సంస్మరణ భవనం

ప్రశాంతంగా మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలు

సభలు పెట్టి నివాళులు అర్పించిన మావోలు

ఊపిరి తీసుకున్న గిరిజనులు, పోలీసులు

విశాఖపట్నం:

ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో మావోయిస్టు అమర వీరులు వారోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. సరిహద్దులోని అటవీ ప్రాంతంలో అక్కడక్కడ సభలు పెట్టి అమరులకు నివాళులు అర్పించడం మినహా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో పోలీసులు, గిరిజనులు ఊపిరి తీసుకున్నారు.

మన్యంలో గత నెల 28వ తేదీ నుంచి గురువారం వరకు మావోయిస్టులు అమరవీరుల వారోత్సవాలు నిర్వహించారు. బహిరంగ సభలు నిర్వహించి వివిధ ఎన్‌కౌంటర్లలో అమరులైన వారికి నివాళులు అర్పించడంతో పాటు పీఎల్‌జీఏలో ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి చేరాలని పిలుపునిచ్చినట్టు సమాచారం. సరిహద్దులోని గుర్రశెట్టి ప్రాంతంలో ఆదివారం బహిరంగ సభ నిర్వహించి మావోయిస్టు అమరవీరుల సంస్మరణ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారని తెలిసింది. ఆ భవనంలో రామగఢ్ ఎన్‌కౌంటర్‌లో అమరులైన మావోయిస్టుల ఫోటోలు, వివిధ ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్‌లో అమరులైన మావోయిస్టుల ప్లెక్సీలు, పోటో ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు సమాచారం. టడువ, గొర్లమెట్ట, రామగఢ్ తదితర ఎన్‌కౌంటర్‌లో అమరులైన మావోయిస్టులకు ఘన నివాళి అర్పించారని సమాచారం. రామగఢ్‌లో ఎన్‌కౌంటర్‌లో అమరులైన 31 మంది మావోయిస్టుల స్థూపాలు ఆవిష్కంచిన జోహార్లు అర్పించినట్టు తెలిసింది. వారి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతామని, వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని నినాదాలు చేసినట్టు సమాచారం. ఆటపాటలు, థింసా నృత్యాలు, భారీ ర్యాలీలు, బ్యానర్లు, మావోయిస్టు పార్టీ జెండాలతో ఆయా ప్రాంతాలు ఎరుపెక్కాయని భోగట్టా.

గిరి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి


డీడీ విజయకుమార్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పాడేరు: ఏజెన్సీలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టిసారిస్తామని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు విజయకుమార్ తెలిపారు. ఏజెన్సీలో 'గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం' అనే శీర్షికన గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించిన కథనానికి ఆయన స్పందించారు. ఆశ్రమాల్లోని విద్యార్థులకు నిత్యం వైద్య పరీక్షలు నిర్వహించేందుకు హెల్త్ వలంటీర్లను నియమించామని, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. ఇప్పటికే విద్యాలయాల్లో హెల్త్ రిజిస్టర్లను నిర్వహించాలని ఉపాధ్యాయులకు ఆదేశించామన్నారు. అలాగే మలేరియా నివారణ చర్యల్లో భాగంగా ప్రతి పాఠశాలలోనూ దోమల నివారణ మందు పిచికారి పనులు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన చర్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు హెల్త్ సెల్‌ను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఈ నెల నుంచి గిరిజన విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేకంగా 'ఆదివాసీ ఆరోగ్యం' పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని డీడీ విజయకుమార్ పేర్కొన్నారు.















మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

అరకులోయ	94408 67497	డుంబ్రిగుడ	94918 02681
అరకు రూరల్	94401 13448	హుకుంపేట	85000 97775
అనంతగిరి	73828 27555	ముంచంగిపుట్టు	94928 19993
అనంతగిరి రూరల్	94411 79874	పెదబయలు	94923 44301

ఆటో ఢీ కొని ఒకరికి తీవ్ర గాయాలు

అరకురూరల్: ఆటో ఢీ కొన్న ఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ఉన్న ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు. గురువారం బొండాం పంచాయతీ రంపుడు వలసకు చెందిన ఆటో అరకులోయకు వస్తుండగా రవ్వలగుడ సమీపంలో రోడ్డుపై ఉన్న ఓ కుక్కను తప్పించబోయి... రోడ్డు పక్కనే ఉన్న లిట్టిగుడ గ్రామానికి చెందిన కొర్రా క్రిష్ణమూర్తి(50) అనే వ్యక్తిపై దూసుకు పోయింది. దీంతో అతడి కాళ్ల విరిగిపోవ డమే కాకుండా తీవ్ర రక్తస్రావం అయ్యింది. ఆటోలో ఉన్న ఐదుగురికి స్వల్ప గాయాల య్యాయి. వీరందర్నీ 108 లో ఏరియా ఆస్ప త్రికి తరలించి ప్రాథమిక వైద్యసాయం అందించారు. కృష్ణమూర్తిని కేజీహెచ్‌కు తర లించేందుకు స్థానిక ఏరియా ఆస్పత్రి వైద్యులు ఏర్పాట్లు చేశారు. కాగా ఆటో డ్రైవర్ అనిల్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

రేపు తెలుగుదేశం సమావేశం

డుంబ్రిగుడ: ఈనెల ఐదో తేదీన మండ లంలోని తెలుగుదేశం అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు.. ఆ పార్టీ మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు తెలిపారు. గురు వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బూత్ కమిటీ ఏర్పాటుకు గ్రామ కమిటీ అధ్యక్షులు, పంచాయతీ ఇన్‌చార్జ్‌లు, పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సీనియర్ నాయ కులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ కమిటీతో పాటు, బూత్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామ న్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ ప్రచార కార్య దర్శి కుంతురు సుబ్బారావు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత గాలింపు చర్యలు

ముంచంగిపుట్టు: మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు విస్తృత గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ వాహన తనిఖీలను నిర్వహిస్తు న్నారు. అనుమానితులను అదుపులో తీసుకు ని ప్రశ్నించి విడిచి పెడుతన్నారు. ఈ తరు ణంలో మారుమూల గ్రామాల్లో మావోలు వారోత్సవాలు నిర్వహించడంతో ఏ క్షణంలో ఎటువంటి సంఘటనలు తలెత్తుతాయోనని గిరిజనుల భయాందోళన చెందారు. అయితే వారోత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

బాలికకు మలేరియా

ఏరియా ఆస్పత్రిలో చికిత్స

పాడేరు రూరల్: వాతావరణంలో మార్పులతో మన్యంలో జ్వర బాధితులు పెరుగుతున్నారు. ఈ నేపథ్యంలో చిన్నారులు మలేరియా బారిన పడి అల్లాడుతున్నారు. హుకుంపేట మండలం బాకూరు గ్రామానికి చెందిన బాకూరు రవితేజ కుమార్తె చరిష్మ(4) నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడడంతో కుటుంబ సభ్యులు గురు వారం ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాలి కకు పరీక్షలు చేయగా మలేరియా ఉన్నట్టు తేలింది. దీంతో ఏరియా ఆస్పత్రిలో ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు. ఇదిలా ఉం డగా ఏజెన్సీ సహా జిల్లాలోని వివిధ ప్రాంతా లలో జ్వరాలు అధికంగా ఉన్నాయి.

నీటి కోసం రోగుల ఇక్కట్లు

పెదబయలు 24 గంటల ఆస్పత్రిలో దుస్థితి
ఆరోగ్య శాఖా మంత్రి ఆదేశించినా ఫలితం లేదు

పెదబయలు, ఆగస్టు 3: మండ ల కేంద్రంలోని 24 గంటల ఆస్పత్రిలో రన్నింగ్ వాటర్ సౌకర్యం లేకపోవడంతో.. బాలింతలు, మహిళా రోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త ఆస్పత్రి భవనం ప్రారంభమై పది నెలలు కావస్తున్నా నీటి సౌకర్యానికి నోచుకో లేదు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల పదో తేదీన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు నేరు గా ఆస్పత్రిని సందర్శించిన సమ యంలో నీటి సమస్యను మహిళా రోగులు వివరించారు. దీంతో స్పందించిన మంత్రి తక్షణమే



ఆస్పత్రిలో నీటి సౌకర్యం కల్పించాల ని ఐటీడీఏ పీవో, డీఎంహెచ్‌వోకు ఆదేశాలు జారీ చేశారు. అయినా నేటి వరకు మంత్రి ఆదేశాలు అమలు చేయడంలో అధికారులు వి ఫలమయ్యారు. ఆస్పత్రిలో నీటి స మస్య తీవ్రంగా ఉండడంతో ప్రసూతి సమయంలో గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే వార్డుల్లో చేరిన రోగులు సై తం నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆస్పత్రి వెలుపలికి నీటి కోసం వెళ్ల న్నామని రోగులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆస్పత్రిలో నీటి సౌకర్యం కల్పించాలని రోగులు, స్థానికులు కోరుతున్నారు.

వంట గ్యాస్‌ను సద్వినియోగించాలి

జడ్పీటీసీ సభ్యురాలు సాగర వసంతకుమారి

హుకుంపేట, ఆగస్టు : ప్రభుత్వం అందిస్తున్న ఉచితగ్యాస్ పథకాన్ని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు సాగర వసంతకుమారి కోరారు. మండలంలోని తాడిపుట్టు పంచాయతీ గడుగుపల్లి గ్రామంలో 50 మంది లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ స్టౌ, గ్యాస్ సిలెండర్ల అందజే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. మహిళలకు కట్టెల పొయ్యిల నుంచి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ పథ కాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకాలను ఎవరూ వృథా చేయ కుండా సక్రమంగా వినియోగించుకో వాలని విజ్ఞప్తి చేశారు. మహిళల అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం పలు


ఉచిత గ్యాస్‌ని అందిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు సాగర వసంతకుమారి

సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాగరి సుబ్బారావు, వీఆర్వో సత్యారావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

టీడీపీ మండల నాయకుడు కొర్రా తులసీరావు

హుకుంపేట: మండలంలోని అన్ని పంచాయతీ కేంద్రాల్లో ప్రతీ నెల 9వ తేదీన సమావేశాలను స్థానిక నాయకులు ఏర్పాటు చేయా లని టీడీపీ మండల నాయకులు కొర్రా తులసీరావు తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో టీడీపీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను తీసుకెళ్లేందుకు సమస్యలు సత్వర పరిష్కారానికి ఈ సమావేశాలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు. తాగునీటి స మస్యలు, పింఛన్లు, విద్య, వైద్యం, తదితర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి


మాట్లాడుతున్న కొర్రా తులసీరావు

కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ పేసా, పార్టీ నాయ కులు శెట్టి లక్ష్మణుడు, గాసన్న, బి.వెం కటరమణరాజు, గోపాలరాజు, పి.కా మేష్, ఎస్.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ ఉత్పత్తిదారుల సదస్సు

కొయ్యూరు: వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు చేసే రైతుల ఆర్థికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహిస్తామని వెలుగు ఏపీఎం ఈశ్వరరావు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించనున్న ఈ సదస్సుకు మండలంలోని వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ అధికారులు హాజరవుతారని చెప్పారు.

గిరిజనుడికి గాయాలు

చింతపల్లి: సీలేరు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొని ద్విచక్ర వాహనదారుడు గాయపడ్డాడు. ముల్లు మెట్ట గ్రామానికి చెందిన జల్లు వెంకటరమణ (45) ద్విచక్ర వాహనంతో వస్తున్నాడు. ఐటీఐ బస్టాప్ వద్ద బస్సును తప్పిస్తుండగా ప్రమాదం సంభవించింది. బాధితుడిని సీహెచ్‌సీకి తీసుకురాగా, పరీక్షలు నిర్వ హించిన వైద్యులు నర్సీపట్నం తరలించారు.


విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

జీనబాడులో పంచాయతీలో విద్యార్థులకు మీజిల్స్ వ్యాక్సిన్

అనంతగిరిరూరల్: జీనబాడు పంచాయతీ కేంద్రంలో 306 మంది చిన్నారులకు పినకోట వైద్య సిబ్బంది మీజిల్స్ అండ్ రుబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో 280 మంది విద్యార్థినులతో పాటు గ్రామంలోని ఎలిమెంటరీ పాఠ శాల, అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్య క్రమంలో వైద్య సిబ్బంది రామరాజు, రమణి పాల్గొన్నారు.

పెదబయలులో..


విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

మండలంలోని స్థానిక గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశా లతో పాటు కస్తూర్బా విద్యాలయంలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సినేష న్ ప్రారంభించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుల్తాన ఆధ్వర్యంలో మీజిల్స్- రూబెల్లా వ్యాక్సిన్లను వేశారు. కస్తూర్బా విద్యాల యంలో 200 మంది విద్యార్థినీలకు 188 మందికి ఈ వ్యాక్సిన్ను వేయగా, గిరిజన ఆశ్రమ ఉన్నత బాలకల పాఠశాలలోని 336 మంది విద్యార్థినీలకు గాను 296 మందికి టీకాలను వేశారు. మీజిల్స్ (తట్టు) వ్యాధితో పాటు, ప్రాణాంతకమైన రూబెల్లా వ్యాధులు సోకుండా ఉంటేందుకు గాను 9 నెలల నుంచి 15 సంవత్సరాలోపు చిన్నారులంద రికీ ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని డాక్టర్ సుల్తాన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు బింగురాజు, కొండమ్మ, హెల్త్ అసిస్టెంట్ మూర్తి, మెహర్, బాబురావు, ఏఎన్‌ఎంలు సుమలత, సూకాలమ్మ, మనీషా, మంగ, జ్యోతి, లక్ష్మీ, జయ పాల్గొన్నారు.

తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన


సీమంతాలు చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

హుకుంపేట: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-2లో తల్లిపాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణమ్మ మాట్లాడుతూ.. తల్లిపాల వారోత్స వాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ నెల 7వ తేదీ వరకు ఈ వారోత్సవాలను మండలంలోని ఘనంగా నిర్వహించేం దుకు అన్ని చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన ముగ్గురు గర్భిణీలకు సీమంతాలు చేశారు. గర్భిణులు అంగ న్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన రోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు త్వరితగతిన సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
94917 64122



తరగతి గదిలో నేలపై కూర్చున్న విద్యార్థులు

డిగ్రీ కళాశాలకు ఇప్పటికీ అవసరమైనవి

- అన్ని తరగతి గదుల్లో కూర్చొనేందుకు ఫర్నీచర్
- సైన్స్ గ్రూపు విద్యార్థుల సౌకర్యార్థం ప్రయోగశాలలు
- అన్ని గ్రూపులకు అవసరమైన తరగతి గదులు
- కళాశాల ప్రాంగణంలో బాలబాలికలకు వేర్వేరు వాష్ రూంలు
- తాగునీటి సౌకర్యం
- బాలికలకు అద్దె గృహాల నుంచి విముక్తి కలిగిస్తూ వసతి గృహం
- కళాశాలకు అవసరమైన క్రీడా మైదానం అభివృద్ధి, క్రీడాసామగ్రి పంపిణీ
- కళాశాలకు కేటాయించిన స్థలం హద్దులను నిర్ణయించి అందుకు అవసరమైన ప్రహారి, ప్రధాన రహదారి నుంచి కళాశాలకు వచ్చేలా రహదారి ప్రదాన గేటు ఏర్పాటు చేయాలి.
- ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకుల సౌకర్యార్థం నివాస గృహాలు
- వృత్తి విద్యా కోర్సులను మంజూరు

నేలబారు చదువులు

ఫర్నీచర్ లేక నేలపైనే విద్యార్జన
అద్దె గృహాల్లో ఉంటున్న బాలికలు
అరకు డిగ్రీ కళాశాల పరిస్థితి ఇది

అరకురూరల్: గత ఏడాది ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి, స్థానిక ఎంపీ గీత, స్థానిక శాశన సభ్యుడు కిడారి సర్వేశ్వరరావు వేర్వేరు సందర్భాల్లో సందర్శించి, మౌలిక సౌకర్యాలు కల్పనకు హామీలు ఇచ్చారు. కానీ అమలు చేయడం మాత్రం మరిచారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ ఆచరణకు నోచుకోలేదు. ఫలితంగా డిగ్రీ విద్యార్థులు నేలబారు చదువులు కొనసాగిస్తున్నారు. ఇది స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న దుస్థితి. ఈ కళాశాలలో నాలుగు గ్రూపులు ఉన్నాయి. వీటిలో బీఏ, బీఎస్సీ, బీకాం, సీబీజడ్ గ్రూపుల్లో మొత్తం 758 మంది విద్యనభ్యసిస్తున్నారు. ఇక్కడ విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక ప్రతీ రోజూ ఇబ్బందులు పడుతూనే చదువును కొనసాగిస్తున్నారు. ఫర్నీచర్ లేమితో పాటు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ప్రయోగశాల వంటి సౌకర్యాలు లేక విద్యార్థులు, అధ్యాపకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే బాలికల కోసం నిర్మాణం చేపట్టిన వసతి గృహ భవనాలు అందబాటులో లేకపోవడంతో బాలికలంతా పట్టణంలోని అద్దె భవనాల్లో ఉంటూ చదువులు కొనసాగిస్తున్నారు.

కనీస సౌకర్యాలు కల్పనలో పాలకులు, ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనడానికి అరకులోయ డిగ్రీ కళాశాలే నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఆర్థిక స్థోమత లేని గిరిజన విద్యార్థులు డిగ్రీ పూర్తిచేయాలనుకునే ఆశ, ఆసక్తితో సమీపంలో ఉండే అరకులోయ, పాడేరు వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పైనే ఆధారపడి చేరుతున్నారు. ఇక్కడి డిగ్రీ కళాశాలలపై ఐటీడీఏ పీవో, కళాశాలలను పర్యవేక్షించాల్సిన జాయింట్ కలెక్టర్, ఆర్‌జేడీ స్థాయి అధికారులు కన్నెతి చూడకపోవడం గమనార్హం. విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మన్యంలో ఉండే కళాశాలలో కనీస వసతులు కల్పించడం, ఈ ప్రాంతానికి తగ్గట్టు కోర్సులను అమలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



స్థానిక డిగ్రీ కళాశాలలో నాలుగు గ్రూపులకు సంబంధించి 758 మంది విద్యార్థులు ఉన్నాం. అందుబాటులో ఉన్న తొమ్మిది తరగతి గదుల్లో ఫర్నీచర్ లేక నేలపైనే కూర్చొని చదువుతున్నాం. తక్షణం ఫర్నీచర్‌ను మంజూరు చేయాలి. అలాగే సరిపడిన తరగతి గదులు, ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి.

- పి.మణికంఠ,
కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు.

వసతి సౌకర్యం లేక అవస్థలు



తక్షణం బాలికల సౌకర్యార్థం నిర్మించిన వసతి గృహాలను బాలికలకు కేటాయించాలి.కళాశాల ప్రాంగణంలో బాలికలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. తాగునీటి సౌకర్యం కల్పించాలి. వసతి సౌకర్యం లేక నిత్యం పట్టణ నుంచి మూడు కిలోమీటర్ల దూరం నుంచి కళాశాలకు వస్తున్నాం.

- కె.శ్రావణి, సీబీజడ్, సెకెండ్ ఇయర్

భవనాలు అవసరం



కళాశాలలో 11 గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో పది గదులు వరకు అవసరం. ముఖ్యంగా కళాశాలకు రాకపోకలకు వీలుగా మెయిన్‌రోడ్ నుంచి మార్గం ఏర్పాటు చేయాలి. కళాశాలలో అవసరమైన మౌలిక సౌకర్యాలను గురించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. ప్రస్తుతం ఉన్నవాటితో తరగతులను నిర్వహిస్తున్నాం. **- కె.పద్మావతి,** ప్రిన్సిపాల్, డిగ్రీ కళాశాల

ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం

వి.అరుణ్ కిరణ్, ఎస్ఐ, ముంచంగిపుట్టు

ఇంటర్వ్యూ



ప్రశ్న: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు: ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. వాహన డ్రైవర్లు, యజమానులతో ప్రతీ నెలా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. అలాగే వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమదాల బారిన పడకుండా డ్రైవర్లకు సలహాలు, సూచనలు అందిస్తున్నాం.

ప్రశ్న: ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు: మండల కేంద్రంలో వారపుసంత రోజున ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు గస్తీ ఏర్పాటు చేస్తున్నాం. అలాగే వాహనాలు అడ్డదిడ్డంగా నిలుపుదల చేయకుండా చూస్తున్నాం. అలాగే సీరియల్ ప్రకారంగా వాహనాలు నడపాలని, నాలుగు రోడ్ల కూడలిలో ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలపరాదని ఆదేశించాం. ట్రాఫిక్ సమస్యలకు కారణమైన వాహనదారులపై కేసులు నమోదు చేస్తున్నాం.

ప్రశ్న: జూదం, సారా నివారణకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు: సారా తయారీ చేసినా, విక్రయించినా దాడులు చేసి, వారిపై కేసులు నమోదు చేస్తాం. అలాగే ఎక్కడైనా సార తయారీ చేస్తున్నట్లు సమాచారం అందిస్తే నివారణకు చర్యలు చేపడతాం. గ్రామాల్లో, వారపుసంతల్లో పేకాట, గుళ్లాట, కోడిపందాలు నిర్వహించకుండా చూస్తున్నాం. వాటి వల్ల ఎదురయ్యే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

- ముంచంగిపుట్టు

ఎస్టీ కమిటీకి ఎమ్మెల్యే కిడారి వినతి పత్రం



అసెంబ్లీ లెజిస్లేటివ్ ఎస్టీ కమిటీ గురువారం నుంచి విశాఖ జిల్లాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావును అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు నగరంలో కలుసుకుని మన్యంలోని సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.

- ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

తాజంగి రిజర్వాయర్ అభివృద్ధికి చర్యలు

చింతపల్లి: తాజంగి రిజర్వాయర్ అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ ప్రత్యేకాధికారి నవీణ్ జ్ఞానమణి తెలిపారు. తాజంగి పంచాయతీ కార్యాలయంలో గురువారం మన గ్రామం-మన విశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ సమస్యను సర్పంచ్ రామస్వామి ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకు వచ్చారు. ఆయన వెంటనే ఇరిగేషన్ డీఈ రాజేశ్వరరావుకు ఫోన్ మాట్లాడి సమస్య తెలిపారు. రిజర్వాయర్ మరమ్మతుకు రూ.20 లక్షలు మంజూరయ్యాయని, పనులు తక్షణమే ప్రారంభిస్తామని డీఈ చెప్పారన్నారు. అలాగే తాజంగిలో తాగునీటి సమస్య పరిష్కారానికి, పారిశుధ్యం మెరుగు పరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి రవి రత్నకుమార్, ఉపాధి ఏపీవో లక్ష్మీనారాయణ, పెసా సభ్యులు పాల్గొన్నారు.

శాసన సభ ఎస్టీ కమిటీకి అరకులోయలో ఘన స్వాగతం



అరకులోయ విచ్చేసిన శాసన సభ ఎస్టీ కమిటీకి స్థానిక ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పాడేరు ఆర్డీవో వేణుగోపాల్ పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఫైర్‌క్యాంప్‌ను ఏర్పాటు చేసి థింసా నృత్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అమ్మన్న, మండల టీడీపీ అధ్యక్షుడడు బాబురావు, జడ్పీటీసీ సభ్యురాలు వణజలతో పాటు పాడేరు టీడబ్ల్యూ ఈఈ శ్రీనివాసరావు, ఉపాధి హామి పథకం ఏపీడీ లచ్చన్న, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


- అరకురూరల్


చట్టాలు పక్కాగా అమలు చేయాలి

చింతపల్లి: ఏజెన్సీలో గిరిజన చట్టాలు పక్కాగా అమలు చేయాలని ఎస్టీ కమిటీకి వినతిపత్రం అందజేసినట్టు భారతీయ ఆదివాసీ సమాఖ్య అధ్యక్షుడు జి.రామ్‌గోపాల్ తెలిపారు. గురువారం విశాఖపట్నం వచ్చిన కమిటీ చైర్మన్ శ్రీనివాసరావును కలిసి సమస్యలు వివరించామన్నారు గిరిజన ప్రాంతాల్లో భూ బదలాయింపు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని, బినామీల సంఖ్య పెరిగిపోయిందని కమిటీకి దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఆదివాసీ చట్టాలను ఉల్లంఘిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అలాగే ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సాధారణ రోగాలతో మృతి చెందుతున్నారని, ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కోరామన్నారు. దీనికి కమిటీ చైర్మన్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు పోతురాజు బాలయ్య, డాక్టర్ టి.నరసింహారావు పాల్గొన్నారు.

అవి డి.పట్టా భూములే


రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్


రికార్డుల్లో 2016 మార్చిలో జిరాయితీగా వున్న దృశ్యం


ప్రస్తుతం అతుబడిగా నమోదైన దృశ్యం

... మొదటి పేజీ తరువాయి

రెవెన్యూ ఉద్యోగులు కుమ్మక్కై, రికార్డులను ట్యాంపరింగ్ చేసి, జిరాయితీ భూములుగా మార్చేశారు. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న లబ్ధిదారులు, రెవెన్యూ అధికారులకు, సిట్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ బాగోతం వెలుగు చూసింది. నిన్నమొన్నటి వరకు వెబ్‌ల్యాండ్‌లో దండు రామలింగరాజు పేరుతో జిరాయితీ భూమిగా కనిపించగా, పత్రికల్లో కథనాలు వచ్చిన తరువాత జిరాయితీ స్థానంలో 'అతుకుబడి'గా మారిపోయింది. దీనిపై స్పందించిన తహసీల్దార్ రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

నక్కపల్లి మండలం డీఎల్‌పురం గ్రామంలో సర్వే నంబర్ 189లో ప్రభుత్వ భూమి వుంది. ఇది సముద్ర తీరానికి సమీపంలో వుంది. దీనిని సబ్ డివిజన్ చేసి 1969-71 మధ్యకాలంలో ఇదే గ్రామానికి చెందిన 14 మంది నిరుపేద కుటుంబాలకు డి.పట్టాలుగా ప్రభుత్వం పంపిణీ చేసింది. సర్వే నంబరు 193/2 నుంచి 199/2 వరకు ఒక్కొక్కరికి నాలుగు ఎకరాలకు పైగా ఇచ్చింది. అయితే ఇది పంటలు పండించుకోవడానికి అనువైన నేల కాకపోవడంతో పశువులను మేపుకుంటున్నారు. ఈ 14 మంది లబ్ధిదారులు ప్రస్తుతం లొడగల కనకారావు, డీఎస్ రాజు మాత్రమే జీవించి వున్నారు. ఈ నేపథ్యంలో సుమారు ఏడాది క్రితం కొంతమంది వ్యక్తులు వచ్చి ఈ భూముల చుట్టూ ఫెన్సింగ్ వేశారు. ఇదేమిటని లబ్ధిదారులు అడిగితే, ఈ భూములను తాము కొనుగోలు చేశామని చెప్పారు. దీంతో వారు లబోదిబోమంటూ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. పలుమార్లు కలిశారు. కానీ పట్టించుకోలేదు. తాజాగా విశాఖ వెళ్లి సిట్‌కు కూడా ఫిర్యాదు చేశారు. ఈ భూబాగోతానికి సంబంధించి లబ్ధిదారులు కూపీ లాగగా... రెవెన్యూ రికార్డుల్లో హైదరాబాద్‌కు చెందిన దండు రామలింగరాజు పేరుతో జిరాయితీగా నమోదై వుంది. 2016, మార్చి 23న ఈ భూమిని జిరాయితీగా చూపిస్తూ రికార్డులను టాంపరింగ్ చేసినట్టు తెలిసింది. సరిగ్గా అదే సమయంలో కోస్టల్ కారిడార్‌కు సంబంధించి నక్కపల్లి మండలంలో భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ భూములు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో వుండడంతో, ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని కాజేయడానికి రెవెన్యూ ఉద్యోగులు, బడాబాబులు కుమ్మక్కై, రికార్డులను మార్చేశారని వారు అనుమానిస్తున్నారు.

రికార్డుల్లో మరోసారి మార్పు

భూ కుంభకోణంపై వార్త పత్రికల్లో కథనాలు రావడంతో రెవెన్యూ యంత్రాంగం స్పందించింది. గురువారం బాధిత రైతులతోపాటు, రెవెన్యూ అధికారులు కూడా గతంలో 14 మందికి ఇచ్చిన పట్టాల సర్వే నంబర్లు ఆధారంగా ఆన్‌లైన్‌లో రికార్డులను పరిశీలించగా జిరాయితీ స్థానంలో అతుకుబడి పట్టాగా కనిపించింది. కానీ అనుభవదారుడి పేరు మాత్రం రామలింగరాజు అలియాస్ కృష్ణంరాజు పేరే వుండడం గమనార్హం. మొత్తం 14 మందికి ప్రభుత్వం ఇచ్చిన భూముల సర్వే నంబర్లలోనూ ఆ పేరే వుంది. అంటే డి. పట్టా భూములను ఒకే వ్యక్తి పేరుమీద జిరాయితీ భూములుగా పేర్కొంటూ గత ఏడాది ఫిబ్రవరి-మార్చి నెలల్లో రికార్డులను తారుమారు చేసినట్టు స్పష్టమవుతున్నది. దీనిపై గురువారం మరికొన్ని ఆధారాలను తహసీల్దార్ రాణీ అమ్మాజీకి డి.పట్టా లబ్ధిదారులు అందజేశారు.

మరింత లోతుగా దర్యాప్తు

రాణీ అమ్మాజీ, తహసీల్దార్

డీఎల్‌పురం గ్రామంలో వెలుగు చూసిన భూకుంభకోణానికి సంబంధించి మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి వుందని తహసీల్దార్ రాణీ అమ్మాజీ చెప్పారు. గతంలో 14 సర్వే నంబర్లతో వున్న ఈ భూములను రెండు, మూడు దఫాలుగా విక్రయించి రిజిస్ట్రేషన్లు జరిగినట్టు గుర్తించామన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఈ సర్వే నంబర్లలో వున్న 64.65 ఎకరాల భూములన్నీ అతుకుబడి డీ ఫారం) భూములుగానే వున్నట్టు రికార్డుల్లో వుందన్నారు. ఎప్పుడు, ఏ రకంగా మార్పులు జరిగాయి? డీ పట్టా భూములను ఎవరు కొనుగోలు చేసి విక్రయించారనే దానిపై గత రికార్డులను కూడా పరిశీలించాల్సి వుందన్నారు. ఏదిఏమైనా దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరుపుతామని ఆమె స్పష్టం చేశారు.



పథకాల అమలుపై కేంద్రమంత్రి రామ్‌దాస్ సమీక్ష

షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జిల్లాలో అమలు చేస్తున్న పథకాలపై ఆరా

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలపై కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి రామ్‌దాస్ అతవాలే ఆరా తీశారు. గురువారం సాయంత్రం విశాఖ నగరానికి వచ్చిన ఆయన ప్రభుత్వ అతిథిగృహంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జేసీపీ నాగేంద్రకుమార్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమానికి జిల్లాలో అమలు చేస్తున్న పలు పథకాలను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ, షెడ్యూల్డ్ కులాలు, తెగలపై దాడులు, అత్యాచారాల నివారణకు తీసుకుంటున్న చర్యలను పోలీసు సూపరింటెండెంట్ రాహుల్‌దేవ్‌శర్మ కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ వసతిగృహాలు, విద్యార్థులకు అందజేస్తున్న పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలు, కులాంతర వివాహాలకు అందజేస్తున్న నగదు ప్రోత్సాహకాల వివరాలు తెలిపారు. ఎస్సీలకు అమలు చేస్తున్న భూ కొనుగలు పథకం, పారిశ్రామికవేత్తలుగా ఎస్సీలను ప్రోత్సహించేందుకు చేస్తున్న కృషిని వివరించారు. ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు నివారణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రమణమూర్తి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మహాలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ మురళి, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారులు హాజరయ్యారు.

CLASSIFIEDS

REAL ESTATE

FLAT FOR SALE

☞ విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతిదగ్గరలో 2B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్ లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర. సెల్ : 95057 22843
AJB_281

PLOT FOR SALE

☞ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : 99897 89749
AJB_375

HOUSE FOR SALE

★ అనకాపల్లి ఆనందిని హోమ్స్ వుడా అప్రూవ్డ్ లే అవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్ 26 లక్షలు నుండి. సంప్ర: 9502839924, 9848039898.
AJV_394666

For Classifieds Contact :
9985411644

శివసాయి ఆర్మీ కోచింగ్

■ ఆర్మీ, నావి, ఎయిర్‌ఫోర్స్‌లకు కోచింగ్ ఇవ్వబడును. జ్యాబ్ 100% గ్యారంటీ, 1-08-2017 నుండి ఆర్మీకి ఫిజికల్ ఫిట్‌నెస్ క్లాసులు ప్రారంభం. హాస్టల్ + మెస్‌వసతి కలదు. పొన్నూరు, గుంటూరు. సెల్ : 79938 97235, 88861 38055.
AJO_372436

LOANS

★ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు.బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 8054189600.
AJH-276

● అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595.
AJH-277

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

పొడుగుపాలెం, పెద్దిపాలెంలో ప్రపంచ బ్యాంకు బృందం పర్యటన

ఆయుకట్టు భూముల పరిశీలన... రైతులకు సలహాలు, సూచనలు

ఆనందపురం: మండలంలోని పొడుగుపాలెం, పెద్దిపాలెం గ్రామాలలో వున్న చింతల చెరువు, దత్త చెరువుల కింద వున్న ఆయుకట్టు భూములను ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు గురువారం సందర్శించారు. అనంతరం ఆయుకట్టు భూముల రైతులతో అధిక దిగుబడులు సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు.వ్యవసాయాధికారుల సలహాల మేరకు ఎరువుల వినియోగాన్ని చేపట్టాలని, సాధ్యమైనంత వరకు రసాయన ఎరువుల వాడకాన్ని విడనాడి సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు.

యంత్ర పరికరాలపై అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చెరువులపై ఆధారపడడం వల్ల పంటలు పండించలేకపోతున్నామని, బోరు బావులను మంజూరు చేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని రైతులు బృందం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చెరువులలో నీరు చేరడానికి ప్రధానమైన కాలువులను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాని కోరారు.

రైతుల సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారు. పెద్దిపాలెం, పొడుగుపాలెం గ్రామాలలో బృందం సభ్యులు రంజాన్ సమనంతారాయ్, పాల్‌సింగ్ సింధు,యోనామో, కజూహీరో, సుధీరేంద్ర శర్మ, శేఖర్ తదితరులు సందర్శించారు. అనంతరం అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో వరల్డ్ బ్యాంకు టీమ్, వ్యవసాయ సంయుక్త సంచాలకుడు శివప్రసాద్ పాణిగ్రహీ, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, వ్యవసాయ సహాయ సంచాలకుడు సీహెచ్ సుబ్రహ్మణ్యం, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



భారీ నీటి పథకం ఏర్పాట్లపై ఆరా

● నర్సీపట్నంలో పర్యటించిన రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీ



పెద్ద చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న స్టేట్ లెవల్ టెక్నికల్ కమిటీ బృందం

నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.138 కోట్ల భారీ తాగునీటి పథకం ఏర్పాటుకు సంబంధించి ఇక్కడ ఏయే వనరులు ఉన్నాయి, పథకం నిర్మించడానికి అవసరమైన స్థలం ఉందా ? లేదా? ల్యాండ్ క్లియరెన్స్ అయ్యిందా? లేదా? తదితర అంశాలను పరిశీలించడానికి రాష్ట్రస్థాయి సాంకేతిక బృందం (స్టేట్‌లెవల్ టెక్నీకల్ కమిటీ) గురువారం ఇక్కడ పర్యటించింది. పర్యటనకు వచ్చిన వారిలో టెక్నీకల్ కమిటీ సభ్యులు జి.వెంకటేశ్వరరావు, వి.కోటేశ్వరరావుతో పాటు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖాధికారులు బిహెచ్ శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్‌రావులు ఉన్నారు. ఈసందర్భంగా వారు కోటవురట్ల మండలం యండపల్లి గ్రామం నుంచి పట్టణంలోని జోగినాథునిపాలెం, దుగ్గాడ ప్రాజెక్ట్, బలిఘట్టం హెడ్‌వాటర్‌ట్యాంకుతో పాటు పెద్దచెరువు, ఎస్సీకాలనీ, సీబీఎం కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో నీటి వనరులు ఏవిధంగా లభ్యమవుతున్నాయి, పంపింగ్ వ్యవస్థ ఏవిధంగా పనిచేస్తుందనే విషయాలపై స్థానిక ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆరా తీసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి భారీ తాగునీటి పథకాలను కేంద్ర ప్రభుత్వం 30 వరకు మంజూరు చేసిందన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో ప్రతిష్టాత్మకంగా 138 కోట్ల రూపాయలతో ఏలేరు కాలువ ద్వారా నీటిని సరఫరా చేయడానికి అవసరమైన అన్ని వనరులు ఇక్కడ ఉన్నాయా లేదానే విషయమై పరిశీలించి తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. నర్సీపట్నంలో ప్రాజెక్ట్ నిర్మించడానికి అవసరమైన అన్ని వనరులు ఉన్నాయని భావించామన్నారు. అలాగే సీబీఎం కాంపౌండ్ వెనుక గల ఎస్సీకాలనీలోనూ, తహసీల్దార్ కార్యాలయంతో పాటు మరొక రెండుచోట్ల నాలుగు భారీ తాగునీటి పథకాలను నిర్మించడానికి రూపొందించిన మ్యాప్‌లను వారంతా పరిశీలించారు.

పర్యటనకు అడ్డంకిగా మారిన వర్షం

ఇదిలా ఉంటే పర్యటనకు వచ్చిన కమిటీ సభ్యులకు వర్షం అడ్డంకిగా మారింది. ఒకరోజంతా నర్సీపట్నంలోనే ఉండి భారీ తాగునీటి పథకం ఏర్పాటుకు అవసరమైన వసతులు, వనరులు ఉన్నాయాలేదో పరిశీలనకు వచ్చిన వారికి వర్షం కారణంగా కొంత అడ్డంకి ఏర్పడింది. అయినప్పటికీ గొడుగులు వేసుకుని పర్యటించారు.

దుగ్గాడ ప్రాజెక్ట్ వద్దకు వెళ్లేసరికి అక్కడ రహదారి అంతా చిత్తడిగా ఉండటంతో పరిశీలించకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ పర్యటనలో స్థానిక మున్సిపల్ డీఈ కామేశ్వరరావు, విశాఖ నగరపాలక సంస్థ డీఈ మహేష్‌తో పాటు ఏఈలు డి.శ్రీహరి, నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

10-15 తేదీల మధ్య తాండవ నీరు విడుదల

ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కొండబాబు వెల్లడి



మాట్లాడుతున్న చైర్మన్ కొండబాబు

నాతవరం: తాండవ జలాశయం నుంచి ఆయకట్టుకు ఈ నెల 10 నుంచి 15 తేదీల మధ్య నీరు విడుదల చేయనున్నట్టు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పి.కొండబాబు తెలిపారు. కాలువలకు నీటి విడుదల విషయమై గురువారం తాండవలో రైతులు, నీటి సంఘాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొంతమంది రైతులు 10వ తేదీ నుంచి, మరికొంతమంది రైతులు 15వ తేదీ నుంచి నీటిని విడుదల చేయాలని కోరారని, ఈ విషయాలను మంత్రి అయ్యన్న పాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి, ఆయన సలహా మేరకు 10-15 తేదీల మధ్య ఏ రోజు నీటిని విడుదల చేయాలో త్వరలో వెల్లడిసామన్నారు. నాతవరం జడ్పీటీసీ సభ్యుడు కరక సత్యనారాయణ మాట్లాడుతూ, ఏటా ఆగస్టు 15వ తేదీలోగా తాండవ నుంచి నీటిని విడుదల చేస్తున్నారని, ఈసారి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరారు. డీఈ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం తాండవలో నీటిమట్టం 364 అడుగులు వుందని, కాలువలకు నిరంతరాయంగా నీరు విడుదల చేస్తే 70 రోజులు సరిపోతుందని రానున్న రోజుల్లో వర్షాలు కురిసి, జలాశయంలోకి నీరు చేరుతుంది కాబట్టి ఖరీఫ్‌కు ఇబ్బంది వుండదని భావిస్తున్నట్టు చెప్పారు. కోటనందూరు సెక్షన్‌లో కొంతమంది ఉద్యోగులు రిటైర్ అయ్యారని, జలాశయం నుంచి నీరు విడుదల చేసేటప్పుడు రైతులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించాలని రైతులు కోరారు.

ఈ సమావేశంలో ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేముడు, నీటి సంఘాల అధ్యక్షులు చింతకాయల కొండబాబు, చిటికెల రమణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

అప్పన్న ఆలయంలో రోస్టర్ విధానం భేష్

ఏపీ అసెంబ్లీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు



ఆలయ ఈవోతో ఏపీ అసెంబ్లీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు

సింహాచలం: వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు (రోస్టర్ విధానం) అమలు తీరు సంతృప్తికరంగా ఉందని ఏపీ అసెంబ్లీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఎం.శ్రీనివాసరావు సంతృప్తి వ్యక్తం చేశారు. కమిటీలోని ఇతర సభ్యులతో కలిసి గురువారం ఉదయం ఆయన సింహాద్రి నాథుడిని దర్శించుకున్న అనంతరం ఆల య పరిధిలో అమలు జరుగుతున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానంపై దేవస్థానం కాటేజీలో అధికారులతో సమగ్రంగా చర్చించారు. దేవస్థానంలో ఔట్ సోర్సింగ్ విధానంలో చేపడుతున్న ఉద్యోగాల భర్తీలో 213 మందిలో 61మంది ఎస్టీలకు ఉద్యోగ అవకాశం కల్పించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. దేవస్థానం రికార్డులను పరిశీలించిన కమిటీ సభ్యుడు ఎమ్మెల్సీ వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆలయంలో 16మంది శాశ్వత జూనియర్ అసిస్టెంట్లు పని చేస్తుండగా, వారిలో ఒకరు కూడా ఎస్టీ అభ్యర్థి లేకపోవటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్టీకి జూనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ లభించకపోవటం పట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుకు దేవస్థానం ఈవో కోడూరి రామచంద్రమోహన్ సమాధానమిస్తూ... రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉద్యోగికి ప్రమోషన్‌కు కావలసిన అర్హత లేకపోవడంతో లభించలేదన్నారు. సింహగిరిపై తరతరాలుగా నివశిస్తున్న గిరిజనుల స్థితిగతులు, వారి ఆర్థిక పరిస్థితులపై వాకబు చేశారు. దేవస్థానం ట్రాన్స్‌పోర్టు విభాగంలో మెకానిక్‌గా పనిచేస్తున్న గోవర్ధన్ తనకు ప్రమోషన్ అంశంలో జరిగిన అన్యాయాన్ని కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. గోవర్ధన్ అందజేసిన వివరాల ప్రకారం క్లీనర్ నుంచి మెకానిక్‌గా పోస్టుకు మార్పు చేసే వేళ ఆర్థికంగా నష్ట పోయినట్లు గణాంకాలతో వివరించారు. వివరాలను పరిశీలించిన కమిటీ సభ్యులు అతడికి పే ప్రొటెక్షన్ కల్పించాలని ఆదేశించారు.

కమిటీలోని మరొక సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మీడియాతో మాట్లాడుతూ సింహాచల దేవస్థానంలో రోస్టర్ విధానం అమలు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవస్థానం పరిధిలో షెడ్యూల్డ్ కులాల వారికి సముచిత స్థానం ఇవ్వడంలో దేవస్థానం అధికారులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఔట్‌సోర్సింగ్‌లో కావలసిన దానికంటే ఎక్కువమంది ఎస్టీలకు అవకాశం కల్పించినప్పటికీ వారందరినీ శానిటరీ, హౌస్‌కీపింగ్ పనులకే కేటాయించారన్నారు.

సమీక్షలో పాల్గొన్న గజపతినగరం ఎమ్మెల్యే కేఏ నాయుడు మాట్లాడుతూ కేంద్ర మంత్రి, దేవస్థానం అనువంశిక ధర్మకర్త పి.అశోక్‌గజపతిరాజు హయాంలో భక్తులకు కావలసిన సౌకర్యాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. సమీక్షలో కమిటీలోని సభ్యులందరూ పాల్గొన్నారు.

అప్పన్న సేవలో..



వరాహలక్ష్మీనృసింహస్వామిని వెల్ఫేర్ ఆఫ్ షెడ్యూల్ ట్రైబ్స్ ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కమిటీ సభ్యులు గురువారం ఉదయం దర్శించుకున్నారు. కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావుతో పాటు ఇతర శాసన సభ్యులు, బి. చిరంజీవులు, కె.సూర్యనాగ సన్యాసి రావు, జి.వీరాంజనేయులు, బి.ప్రసాద్, కె. అప్పలనాయుడు, గిడ్డి ఈశ్వరి, పి.పుష్పశ్రీవాణి, వి.రాజేశ్వరి, వంగలపూడి అనిత, కేఎస్‌ఎన్‌ఎస్ రాజు, విధానమండలి సభ్యుడు వి.బాలసుబ్రహ్మణ్యం, టి.రత్నాబాయ్ తదితరులు దర్శించుకున్నారు. కమిటీ సభ్యులకు సింహాచల ఆలయ ఈవో కోడూరి రామచంద్రమోహన్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.

దిగివచ్చిన కోడి ధరలు

శ్రావణమాసం ఎఫెక్ట్

స్కిన్‌లెస్ కిలో రూ.120



విశాఖపట్నం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): చికెన్ ధరలకు శ్రావణం దెబ్బ తగిలింది. అమ్మకాలు లేక ధరలు నేలచూపులు చూస్తున్నాయి. దీంతో ఫారాల్లో కోళ్ల పేరుకుతున్నాయి. 45 రోజుల్లో ఫారం నుంచి కోడి అమ్మకానికి తీసుకువస్తారు. అటువంటిది రెండునెలలు వరకు ఫారాల్లో కోళ్లు వుండిపోతున్నాయి. పెద్ద కంపెనీల్లో అయితే 80 రోజుల వరకు కోళ్లు వుండడంతో ఒక్కొక్క కోడి నాలుగు కిలోల బరువు పెరిగింది. జూన్ నెల తొలి వారంలో వర్షాలు ప్రారంభం కావడంతో కోళ్ల పెంపకానికి వాతావరణం అనుకూలించింది. మార్కెట్ బాగుంటుందనే విరివిగా కోళ్ల పెంపకం చేపట్టారు.ఈలోగా శ్రావణ మాసం ప్రారంభమైంది. వర్షాలు తగ్గడంతో కూరగాయల పంట జోరందుకుంది. వీటి ప్రభావంతో చికెన్ ధరలు పతనం ప్రారంభమైంది. గడచిన పక్షం రోజుల నుంచి ధరలు క్రమేపీ తగ్గుతూ వచ్చాయి. రెండువారాల కిందట వరకు స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ.150 వుండేది. బుధవారానికి కిలో చికెన్ రూ.120కు చేరింది. గ్రామీణ ప్రాంతాల్లో కిలో రూ.100కు చేరింది. శ్రావణం మాసం ప్రభావంతో ధరలు తగ్గాయని కోళ్ల వ్యాపారులు వ్యాఖ్యానించారు. మార్కెట్‌లో కిలో స్కిన్‌లెస్ రూ. 120 పలికినా రైతుకు చేరేది రూ.50 నుంచి రూ.52 మాత్రమే.అదే సమయంలో కోడి పిల్ల ఖరీదు 43 వుంది. ప్రస్తుతం ధరల పతనంలో కిలోకు పాతిక రూపాయులు నష్టం వస్తోందని బ్యాగ్ అధ్యక్షుడు టి.ఆదినారాయణ తెలిపారు.

సి(హి)ట్ లిస్ట్‌లో మరికొందరు నేతలు?

విశాఖపట్నం : మధురవాడ భూములు వ్యవహారంలో ఇప్పటికే మధురవాడ పరిసరాల్లోని ఇద్దరి నేతలపై దృష్టిపెట్టిన సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) త్వరలో మరికొందరి నేతలపై కూడా కొరడా ఝుళిపించనున్నట్లు తెలియడంతో మధురవాడ పరిసరాల్లోని కొందరి నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. బుధవారం నాలుగో వార్డు మాజీ కార్పొరేటర్ మన్నా ల సోమయ్యను అదుపులోకి తీసుకొని విచారించిన సిట్ బృందం కొమ్మాది పరిసరాల్లోని మరొక నాయకుడిని కూడా త్వరలో విచారించనున్నట్లు తెలిసింది.అలాగే మల్లయ్యపాలెంకు సమీపంలో ఉంటున్న ఒక నాయకుడికి ఈ భూముల ట్యాంపరింగ్‌తో సంబంధం ఉన్నట్లు వారిదృష్టికి వెళ్లింది. అలాగే మధురవాడ, నగరంపాలెం పరిసరాల్లోని కొందరిపై కూడా నిఘా కొనసాగుతున్నట్లు వార్తలు వినబడుతున్నాయి.సుమారు పదేళ్ల కిందటి వరకు చేతిలో చిల్లిగవ్వ లేని నాయకులు ప్రస్తుతం ఖరీదైన కార్లులో షికార్లు చేయడంతో వారిపై నిఘా కొనసాగుతోంది.ఏ క్షణంలోనైనా నాయకుల ఇళ్లపై దాడులు జరగవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.


గవరవరం వద్ద కుంగిపోయిన వంతెన (ఫైల్)

కొత్తవంతెన పనులకు ఎట్టకేలకు శ్రీకారం

గవరవరం వద్ద ముమ్మరంగా పాత వంతెన కూల్చివేత పనులు

శారదా నదిపై గవరవరం వద్ద కుంగిపోయిన వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభం అయ్యాయి. 15 కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ పనుల్లో భాగంగా పాత వంతెనను ఎక్స్‌కవేటర్లతో కూల్చి వేస్తున్నారు. అనంతరం మార్కింగ్ చేసి, కొత్త వంతెన పనులు మొదలు పెడతారు. రెండేళ్లలో నిర్మాణం పూర్తికావాలన్నది ప్రణాళిక.

రెండేళ్లలో పూర్తి చేయాలన్నది లక్ష్యం

అప్పటి వరకు డైవర్షన్ కాజ్‌వేనే ఆధారం

చోడవరం:
గవరవరం వద్ద శారదా నదిపై వున్న పురాతన వంతెన 2012వ సంవత్సరంలో సంభవించిన వరదలకు కుంగిపోయింది. దీంతె వంతెన మీద నుంచి వాహనాల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. చోడవరం, మాడుగుల నియోజవర్గాల్లోని పలు గ్రామాల వారు చుట్టూ తిరిగి రావలసిన పరిస్థితి ఏర్పడింది. కుంగిన వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి 2014లో 15 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. కానీ డిజైన్ల తయారీలో ఆలస్యం, టెండర్ ఖరారులో జాప్యం వంటి వాటితో నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. అయితే ప్రజలు ఇబ్బంది పడకుండా వుండడానికి తాత్కాలిక నిర్మించడం.... ఏటా వర్షా కాలంలో నదికి వరదలు రావడం... కాజ్‌వే కొట్టుకుపోవడం... జనం రాకపోకలకు ఇబ్బంది పడడం ఆనవాయితీగా మారింది. కేవలం తాత్కాలిక కాజ్‌వేల కోసమే కోటి 25 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఇదంతా వృథా వ్యయమే! ఎట్టకేలకు గవరవరం శాశ్వత వంతెన నిర్మాణ పనులు మొదలుపెట్టారు. కుంగిపోయిన పాత వంతెన పిల్లర్లను తొలగిస్తున్నారు. శారదా నదిపై వంతెన నిర్మాణాన్ని గడువులోగా వంతెన పూర్తి అయ్యేలా కృషి చేస్తామని ఆర్అండ్‌బీ జేఈ బి.నరసింహమూర్తి తెలిపారు.


ప్రత్యామ్నాయ రాకపోకలకు సిద్ధం చేసిన డైవర్షన్ రోడ్డు

అందుబాటులోకి కాజ్‌వే

పాత వంతెనకు దిగువన శారదా నదిలో తాత్కాలిక డైవర్షన్ రోడ్డు పనులు పూర్తిచేసి, వాహనాల రాకపోకలకు అనుమతించారు. కొత్తవంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు ద్విచక్ర వాహనాలతో సహా అన్ని రకాల వాహనాలు ఈ డైవర్షన్ రోడ్డు మీదుగానే వెళ్లాల్సి వుంటుంది. అయితే గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, డైవర్షన్ కాజ్‌వే వరదలకు కొట్టుకుపోకుండా చూడాలని, లేకపోతే రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతాయని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.


కుంగిన వంతెనను తొలగిస్తున్న దృశ్యం

బెల్లం అమ్మకాలు ఆన్‌లైన్


సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు

- వ్యాపారులు సహకరించాలి
- మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు
- తక్కువ బరువుగల బెల్లం దిమ్మల తయారీపై రైతులకు అవగాహన
- ఆహార భద్రత అధికారులతో సమస్య లేకుండా చూస్తామని జేడీ హామీ

అనకాపల్లిటౌన్:
ఎన్టీఆర్ మార్కెట్‌యార్డులో ఆన్‌లైన్ ద్వారా బెల్లం అమ్మకాలు నిర్వహించేందుకు వ్యాపారులు సహకరించాలని మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు కోరారు. గురువారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో వర్తకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా చాలా మార్కెట్‌ల్లో ఈ-నామ్ (ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్) అమ్మకాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. దేశంలోనే రెండో అతి పెద్ద బెల్లం మార్కెట్ అయిన అనకాపల్లిలో కూడా ఈ విధంగా అమ్మకాలు జరిపేందుకు సహకరించాలన్నారు. వర్తకులు తమ పూర్తి డేటాను మార్కెట్ కమిటీకి ఇస్తే, ఆన్‌లైన్ మార్కెటింగ్ నిర్వహించేందుకు లాగిన్ ఐడీ ఇస్తామని చెప్పారు. వర్తకులు దీనిపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో సులభతరంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించుకోవచ్చని చెప్పారు.

వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, జిల్లా రైతులు బెల్లం దిమ్మలను 15 నుంచి 18 కిలోలు ఉండేలా తయారు చేస్తున్నారని, ఇతర రాష్ట్రాల వ్యాపారులు ఇవి ఎక్కువ బరువు వున్నాయంటూ కొనుగోలుకు ఆసక్తి చూపడంలేదని అన్నారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లో ఐదు నుంచి పది కిలోల బరువుగల బెల్లం దిమ్మలను తయారు చేస్తున్నారని, దిగుమతి చేసుకునే రాష్ట్రాల వ్యాపారులు వాటికే ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. జిల్లా రైతులు కిలో, ఐదు కిలోలు, పది కిలోల బరువుగల బెల్లం దిమ్మలు తయారుచేసే విధంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. బెల్లం తయారు చేసేది రైతులుకాగా, ఆహార భద్రత అధికారులు మార్కెట్ యార్డుకు వచ్చి బెల్లం నమూనాల పేరుతో వ్యాపారులను వేధిస్తున్నారని లక్ష్మీనారాయరాణ పేర్కొన్నారు.

వర్తకులు శరగడం వాసు, మళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ, మహారాష్ట్రలో బెల్లం ఆన్‌లైన్ అమ్మకాలు జరగడం లేదని, అనకాపల్లిలో అమలు చేయాలని ఎందుకు చెబుతున్నారో తెలియడం లేదన్నారు. ఆన్‌లైన్ విధానం, అధిక బరువు దిమ్మలతో వ్యాపారం మార్కెట్ యార్డు ఉనికి ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉందన్నారు. జాయింట్ డైరెక్టర్ కల్పించుకుంటూ.... తక్కువ బరువుతో బెల్లం దిమ్మలు తయారుచేసేలా రైతులకు అవగాహన కల్పిస్తామని, ఆహార భద్రత అధికారుల నుంచి ఎటువంటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. ఈ-నామ్ శిక్షకుడు మొహిద్దీన్ ఆన్‌లైన్ విధానం గురించి వర్తకులకు వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళీధర్ మాట్లాడుతూ, ఇటు రైతులకు అటు వర్తకులకు నష్టం కలగకుండా ఉండేలా లావాదేవీలు జరిగేలా చూస్తామన్నారు. తక్కువ బరువుగల బెల్లం దిమ్మల తయారీ కోసం రైతుల వద్దకు వెళ్లి వివరిస్తామన్నారు. చంద్రన్న కానుకకు అనకాపల్లి బెల్లం వినియోగించే విధంగా చొరవ తీసుకోవాలని జేడీని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, కమిటీ కార్యదర్శి బి.రవికుమార్, పలువురు వర్తకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న వర్తకులు

సంక్షేమ బోర్డు పరిధిలోకి... ఉపాధి కూలీలు!

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిధిలోకి గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలను తీసుకురావడంపట్ల భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమ శ్రమ ప్రతిఫలంగా వచ్చిన నిధులను ఉపాధి కూలీలకు ధారాదత్తం చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడంలేదని, కేవలం కష్టార్జితం నుంచి కొంతమొత్తాన్ని దీనిలో జమ చేసుకుని, ప్రతిఫలాన్ని పొందుతున్నామని పేర్కొన్నారు. పైగా సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లించడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తుండడం విచారకరమంటున్నారు. నారా లోకేష్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ మార్పు జరిగిందని వారు చెబుతున్నారు.




భవన నిర్మాణ కార్మికుల అభ్యంతరం

- ఒక శాతం సెస్సు ఇవ్వకుండా ప్రయోజనం ఎలా పొందుతారు?
- ఉపాధి కూలీ సగటు పనిదినాలు 27
- ఏటా 90 రోజులు పనిచేస్తేనే సంక్షేమ బోర్డు కార్మికునిగా గుర్తింపు
- తమ కష్టాన్ని ఇతరులకు ఎలా దోచిపెడతారని ఆవేదన

అనకాపల్లి:
పట్టణాల్లోని నిర్మాణ రంగం(భవన నిర్మాణంతో కలుపుకొని)లో ఉన్న కార్మికుల మూలాలు గ్రామాల్లోనే వున్నాయి. ఇప్పటికీ ఎంతో మంది నిర్మాణ కార్మికులు వ్యవసాయ సీజన్‌లో పొలం పనులకు వెళుతుంటారు. మండల కేంద్రాలు, పట్టణాలలో నిర్మాణ పనులకు వచ్చే కార్మికుల్లో సగం మంది వ్యవసాయ కార్మికులే. అయితే నిర్మాణ పనులు అధికంగా జరిగేది పట్టణాల్లో. ఉపాధి హామీ పథకం పనులు మాత్రం గ్రామాల్లోనే జరుగుతాయి. అందువల్ల నిర్మాణ కార్మికుల కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులను ఉపాధి హామీ పథకంలోని గ్రామీణ కార్మికులకు(కూలీలకు) పంపిణీ చేయవచ్చా? అన్నది భవన నిర్మాణ కార్మిక సంఘాలు వారు వ్యక్తం చేస్తున్న సందేహం.

అసంఘటిత రంగంలో వున్న భవన నిర్మాణ కార్మికల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 1996లో ఒక చట్టం ద్వారా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది. రూ.10 లక్షల విలువకు మించి ఏ నిర్మాణ పని(ప్రాజెక్టు) చేపట్టినా, దాని మొత్తం వ్యయ అంచనాపై ఒక శాతాన్ని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుకు సెస్సుగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ సొమ్మును సంక్షేమ బోర్డులో సభ్యులైన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వెచ్చించాలి. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలి. అయితే కేరళ, తమిళనాడు మినహా ఏ రాష్ట్రం కూడా బోర్డుల ఏర్పాటుకు, యజమానులు, కాంట్రాక్టర్ల నుంచి సెస్సు వసూళ్లకు ఎలాంటి ఆసక్తి చూపలేదు. దీంతో 2006లో స్వతంత్ర కార్మిక సంఘాలు సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యాన్ని దాఖలు చేశాయి. దీంతో స్పందించిన జస్టిస్ బాలకృష్ణ... రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు వెంటనే బోర్డులు ఏర్పాటు చేయాలని, సెస్సు వసూలు చేపట్టాలని ఆదేశించారు. అయినా పట్టించుకోకపోవడంతో కోర్టు ధిక్కార వాజ్యం దాఖలయ్యింది. ఫలితంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయకతప్పలేదు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2007 ఏప్రిల్‌లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడింది. 1996 పార్లమెంట్ చట్టం ప్రకారం ఈ బోర్డులో చేరాలంటే ఏడాదిలో 90 రోజులకు తక్కువ కాకుండా నిర్మాణ కార్మికునిగా పనిచేసి ఉండాలి. సభ్యత్వ రుసుంగా నెలకు ఒక రూపాయి చొప్పున ఏడాదికి 12 రూపాయలు, రిజిస్ట్రేషన్ రుసుంగా రూ.50 చెల్లించాలి. సభ్యత్వ రుసుమును సకాలంలో చెల్లించకపోతే బోర్డు సభ్యత్వం రద్దు అవుతుంది. 2016 జనవరి నాటికి ఏపీలో 15 లక్షల మంది కార్మికులు బోర్డులో సభ్యులుగా ఉన్నారు. రూ.1117.25 కోట్ల సెస్సు నిధులు ఉన్నాయి. వివిధ సంక్షేమ పథకాలకు ఇంతవరకు ఖర్చు చేసింది 16 నుంచి 17శాతం మాత్రమే. మిగిలిన నిధులు బ్యాంకుల్లో డిపాజిట్‌ల రూపంలో మూలుగుతున్నాయి.



అంతా కార్మికుల కష్టార్జితమే

నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క రూపాయి కూడా ఇవ్వడంలేదని, సెస్సు వసూలు నిధులు తమ కష్టార్జితమని కార్మికులు చెబుతున్నారు. నిర్మాణ రంగం యజమానుల నుంచి సెస్సును పూర్తిస్థాయిలో వసూలు చేయడంలోగానీ, లేదా వచ్చిన నిధులను కార్మికుల సంక్షేమానికి వెచ్చించడానికే గానీ ఆసక్తి చూపని ప్రభుత్వాలు.... బోర్డు నిధులను దారి మళ్లించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మికులకు సంబంధించిన ప్రభుత్వ పథకాల ప్రచారానికి సంక్షేమ బోర్డు నిధులు ఎలా ఖర్చు చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు.

బోర్డు పరిధిలోకి ఉపాధి కూలీలు

భవన/నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం యజమానులు చెల్లించిన సెస్సును, గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు ఖర్చు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, నిర్మాణ రంగానికి సంబంధించినవి కావని, అటువంటప్పుడు వారిని బోర్డు పరిధిలోకి ఎలా తీసుకువస్తారన్నది సందేహం. పైగా ఉపాధి హామీ పథకం నుంచి ఒక శాతం సొమ్మును సెస్సు రూపంలో కార్మికుల సంక్షేమ బోర్డుకు జమ చేస్తారా? అని ప్రశ్నిస్తున్నారు. ఉపాధి హామీ పథకం నిధుల్లో 60 శాతం శ్రామికులకు, 40 శాతం సామగ్రికి ఖర్చు చేయాలనే నిబంధన వుంది. సామగ్రి వ్యయంలో ఐదు శాతం సీనరేజ్ పన్నును రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి నుంచో ఉపాధి పథకం పనుల వసూలు చేసుకుంటున్నది. కానీ ఎన్నడూ ఒక శాతం సెస్సును బోర్డుకు చెల్లించలేదు. ఈ విషయమై రాష్ట్ర హైకోర్టులో దాఖలైన వ్యాజ్యంలో గ్రామీణాభివృద్ధి, కార్మిక శాఖలు ఇంతవరకు కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేయలేదు.

సగటు పనిదినాలు సగమే!

రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద ప్రతి కుటుంబానికి సగటున 100 రోజులపాటు పనికల్పిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. గత రెండు సంవత్సరాల్లో ఒక కుటుంబం సగటు పని దినాలు 54 రోజులు. ఒక కుటుంబంలో ఇద్దరు పని చేశారనుకుంటే సగటు పనిదినాలు 27 మాత్రమే. కానీ నిర్మాణ రంగంలో కనీసం 90 రోజులు పనిచేసిన వారు మాత్రమే నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిధిలోకి వస్తారు. మరి ఉపాధి హామీ పథకం కూలీలను ఈ బోర్డులో ఎలా చేరుస్తారు? అన్నది భవన నిర్మాణ కార్మిక సంఘాల ప్రశ్న.

ఏయూలో సీమెన్స్ ఎక్స్‌లెన్స్ సెంటర్

రూ.350 కోట్ల విలువైన పరికరాలతో ల్యాబ్

విద్యార్థులకు నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)
ప్రఖ్యాత జర్మనీ కంపెనీ 'సీమెన్స్' వృత్తి నైపుణ్యత లేబోరేటరీని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నెలకొల్పనుంది. రూ.350 కోట్ల విలువైన పరికరాలు ల్యాబ్‌లో అందుబాటులో ఉంచనున్నారు. ఏయూ చరిత్రలో ఇంత ఖరీదైన ల్యాబ్ ఏర్పాటు ఇదే తొలిసారి. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో సుమారు 16వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ల్యాబ్‌కు భవనం కేటాయించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి ఎదురుగా వున్న భవనాన్ని ల్యాబ్‌కు అనువుగా రూపొందిస్తున్నారు. పరిశ్రమలు, ఎనర్జీ, హెల్త్‌కేర్, మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాల్లో అతి పెద్ద కంపెనీగా పేరున్న సీమెన్స్ కంపెనీ.. దేశంలో ఎంపిక చేసిన వర్సిటీలలో ఇటువంటి ఎక్స్‌లెన్స్ సెంటర్లను ఏర్పాటుచేస్తోంది.

బోధన..శిక్షణ

ఏటా లక్షలాదిమంది ఇంజనీరింగ్ విద్యార్థులు డిగ్రీలతో బయటకు వస్తుండగా వారిలో కంపెనీలకు అవసరమైనవారి సంఖ్య వేలల్లో వుంటుంది. అయితే ప్రధానంగా కంపెనీల్లో నిపుణుల కొరతపై అనేక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అందుకే ప్లేస్‌మెంట్స్‌లో విద్యార్థులను ఎంపిక చేసిన తర్వాత కంపెనీలకు అనుగుణంగా శిక్షణ ఇస్తున్నారు. అటువంటి శిక్షణ కళాశాలలో చదువుతున్నప్పుడే అందిస్తే ఫలితాలు వస్తాయని సీమెన్స్ కంపెనీ ఆలోచన చేసింది. అందులో భాగంగా ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. ఈ ల్యాబ్‌లో మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్‌సైన్స్ విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ప్రధాన లేబోరేటరీకి అనుబంధంగా ఆయా విభాగాలలో ప్రస్తుతం వున్న లేబోరేటరీలలో కొన్ని పరికరాలు అందుబాటులోకి వుంచుతారు. ప్రధాన ల్యాబ్‌తోపాటు మొత్తం 14 ల్యాబ్స్‌లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. శిక్షణ తీసుకునే వారిలో సగం మంది ఏయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కాగా మిగిలిన వారిని నగర పరిసర కళాశాలల నుంచి ఎంపికచేస్తారు. కోట్ల విలువైన మిషనరీ అందజేస్తున్న సీమెన్స్ కంపెనీ.. శిక్షణ కోసం నిపుణులను కూడా పంపనున్నది. రెండేళ్లపాటు సీమెన్స్ కంపెనీ నిపుణులు ఏయూలో వుంటారు. తొలుత ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆయా విభాగాల ఆచార్యులకు శిక్షణ ఇస్తారు. మరో వైపు విద్యార్థులకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇచ్చేలా షెడ్యూల్ రూపొందించనున్నారు. విద్యార్థులకు ఉచితంగానే శిక్షణ ఇవ్వనున్నారు. ఈ ల్యాబ్‌ను వచ్చేనెలలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని కో ఆర్డినేటర్ ఆచార్య మల్లికార్జునరావు తెలిపారు. మిషనరీ దాదాపుగా వచ్చేసిందని, ల్యాబ్ ఏర్పాటుకు అవసరమైన పనులకు వర్సిటీ ఆమోదం తెలిపిందన్నారు.

ల్యాబ్ ఏర్పాటు చేయనున్న భవనం




ల్యాబ్‌లో యంత్రాలు

విద్యార్థులకు ఎంతో ఉపయోగం

ఇంజనీరింగ్ చదివే విద్యార్థి బయటకు వెళ్లేసరికి తనకు సంబంధించిన విభాగంలో నైపుణ్యత కలిగి వుండాలి. ప్రస్తుతం విద్యార్థులలో నైపుణ్యత లోపించడంతో లక్షలలో వచ్చే వారిలో వేలల్లో ఉపాధి లభిస్తోంది. తీరా కంపెనీలు ఎంపికచేసిన తరువాత అక్కడ శిక్షణ ఇవ్వాల్సి వస్తోంది. ఇటువంటి పరిస్థితులను గుర్తించిన సీమెన్స్.. కళాశాల స్థాయిలోనే విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. శిక్షణ కోసం కళాశాలలోనే ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు కంపెనీలకు ఎంపికైతే వృత్తిలో రాణించడానికి దోహదపడుతుంది. రెండేళ్లపాటు సీమెన్స్ నిపుణులు ఇక్కడే వుంటూ శిక్షణ ఇవ్వడం వల్ల ఆచార్యులు, విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది.

- ఆచార్య పీఎస్ అవధాని,
ప్రిన్సిపాల్,
ఏయూ ఇంజనీరింగ్ కళాశాల

రేషన్ డిపోలు, జీసీసీ గోదాములపై విజిలెన్స్ దాడులు

కృష్ణాదేవిపేట:
గొలుగొండ మండలం ఏఎల్‌పురం, పాతకృష్ణాదేవిపేట గ్రామాల్లో రేషన్ డిపోలు, జీసీసీ గోదాములపై విశాఖపట్నం విజిలెన్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. ముందుగా ఏఎల్‌పురం 31 నాగమణి డిపోలో 554 కిలోల బియ్యం తక్కువ వచ్చినట్టు గుర్తించారు. అనంతరం పాతకేడీపేట గజ్జెలపు నాగమణి పేరుతో ఉన్న 33 డిపోను తనిఖీలు నిర్వహించగా సుమారు మూడు వేల (60 బస్తాలు) కిలోల బియ్యం స్వాహా జరిగినట్టు గుర్తించారు. ఏఎల్‌పురం జీసీసీ గోదాంలో 34 బస్తాలు (సుమారు 1,700 కిలోల బియ్యం) పక్కదారి పట్టినట్టు గుర్తించగా, ఆ బియ్యాన్ని పెదమాకవరం, శరభన్నపాలెం, మంప, తదితర ఆశ్రమ పాఠశాలకు (ఆర్‌వో) రికార్డుల్లో లేకుండా రాతపూర్వకంగా ఇచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు. దీనిపై ఆయా ఆశ్రమ పాఠశాలల వార్డెన్లు, ఉపాధ్యాయులను బియ్యం తీసుకున్నారా?లేదా? అని ఆరా తీశారు. అలాగే పలకజీడి ఆశ్రమ పాఠశాలకు 253 కందిపప్పు ఇవ్వవల్సివుండగా ఆర్‌వో బుక్కులో ఇచ్చినట్టు నమోదు చేసినప్పటికీ మరో 100 కిలో కందిపప్పు అధికంగా ఉందన్నారు. ఈ నివేదికను సంబంధిత అధికారులకు ఇవ్వడం జరుగుతుందని విజిలెన్స్ డీఎస్పీ సీఎం నాయుడు తెలిపారు. అయితే ఏఎల్‌పురంలో 30, 32 డిపోల డీలర్లు కె.శాంతికుమారి, కె.బాబ్జిలు అందుబాటులో లేకపోవడంతో ఈ డిపోలను విజిలెన్స్ అధికారులు సీజ్ చేసి రెవెన్యూ, సివిల్ సప్లయి అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం విజిలెన్స్ డీఎస్పీ సీఎం నాయుడు మాట్లాడుతూ ఏఎల్‌పురంలో రేషన్ డిపోల్లో బియ్యం పక్కదారి పడుతున్నట్టు ఫిర్యాదు అందిం దన్నారు. అందువల్ల దాడులు చేస్తున్నామన్నారు. అలాగే ఏఎల్‌పురం 30, 32 రెండు డిపోల్లో సరుకుల నిల్వల్లో తేడా ఉన్నట్టు ఫిర్యాదుపై తనిఖీకి వచ్చినప్పటికీ డీలర్లు అందుబాటులో లేకపోవడంతో వాటిని సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించినట్టు తెలిపారు. సీజ్‌చేసిన డిపో డీలర్లు సమాచారం ఇస్తే తనిఖీలు చేసి వాటి నిజనిర్ధాణ చేస్తామన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐలు ఆర్.మల్లికార్జునరావు, ఎన్.శ్రీనివాసర్రావు, ఎండీ.ప్రసాద్, ఎస్ఐ రమేష్, గొలుగొండ సివిల్‌సప్లయ్ డీటీ రామలింగస్వామి, గొలుగొండ డీటీ ప్రసాద్, వీఆర్‌వో పడాల్ ఉన్నారు.


ఏఎల్‌పురం 32 రేషన్ డిపోను సీజ్ చేస్తున్న విజిలెన్స్ సీఐలు, రెవెన్యూ అధికారులు

సిబ్బంది నిర్లక్ష్యం వల్లే నూకరత్నం మృతి

చీడికాడ, ఆగస్టు 3:
కోనాం గురుకుల జూనియర్ కళాశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ నూకరత్నం మృతి చెందిందని ఆమె అమ్మమ్మ కాసులమ్మ, మేనమామ ఎల్.నూకరాజు ఆరోపించారు. వారు గురువారం స్థానిక విలేకరులకు ఫోన్ చేసి మాట్లాడారు. నూకరత్నానికి ఆరోగ్యం బాగోలేదని గత నెల 26వ తేదీ సాయంత్రం కళాశాల నుంచి తమకు ఫోన్ చేసి చెప్పారని, నూకరత్నం తల్లిదండ్రులు కూలిపనులు నిమిత్తం వలస వెళ్లడంతో మరోసటి రోజు మధ్యాహ్నం కోనాం పాఠశాలకు వెళ్లానని కాసులమ్మ చెప్పారు. తన మనవరాలు అప్పటికే తీవ్ర జ్వరంతో బాధపడుతున్నదని, అప్పటికి వారం రోజుల ముందు నుంచి మలేరియా, పచ్చకామెర్లతో బాధపడుతున్నట్టు తెలిసిందని, కానీ ఆస్పత్రికి తీసుకెళ్లకుండా పాఠశాలలో వున్న మాత్రలు ఇచ్చి సిబ్బంది చేతులు దులుపుకున్నారని ఆమె చెప్పారు. వెంటనే మనవరాలిని తీసుకుని బయలుదేరి సాయంత్రానికి కోటనందూరు చేరుకున్నామన్నారు. అక్కడ ఒక ప్రైవేటు వైద్యునికి చూపించగా, విశాఖ కేజీహెచ్‌కిగానీ, కాకినాడ ఆస్పత్రికిగానీ తీసుకువెళ్లాలని చెప్పారన్నారు. కానీ నూకరత్నం తల్లిదండ్రులు ఇక్కడ లేకపోవడం, తాను వృద్ధురాలిని కావడంతో వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లలేక ఇంటికి తీసుకెళ్లానన్నారు. తరువాత 31వ తేదీన కాకినాడ ఆస్పత్రికి తీసుకెళ్లామని, అక్కడ వైద్య పరీక్షలు చేయగా, పచ్చకామెర్లు, టైఫాయిడ్, మలేరియా ముదిరిపోయాయని, బతకడం కష్టమని వైద్యులు చెప్పారన్నారు. దీంతో పరిస్థితి విషమించి ఒకటో తేదీన కాకినాడలోనే నూకరత్నం మృతిచెందిందని ఆమె విలపిస్తూ చెప్పారు. కోనాం గురుకుల పాఠశాల సిబ్బంది నిర్వక్ష్యం వల్లే నూకరత్నం మృతి చెందిందని ఆమె ఆరోపించారు. కాగా నూకరత్నం అమ్మమ్మ, మేనమామ ఆరోపణలపై గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మిదేవిని వివరణ కోరగా, నూకరత్నం మృతిచెందినట్టు ఆమె తల్లిదండ్రుల నుంచి ఇంతవరకు సమాచారం రాలేదని, మాలమహానాడు నాయకులు, వార్తాపత్రికల ద్వారానే తెలిసిందన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ అరుణ్‌కుమార్ ఝూ

నూకరత్నం మృతిపై విచారణ

కోనాం గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థిని వి.నూకరత్నం మృతిపై విచారణ జరిపి, డీఎంహెచ్‌వోకు నివేదిక ఇస్తానని చీడికాడ వైద్యాధికారి అరుణ్‌కుమార్ ఝూ తెలిపారు. ఆయన గురువారం గురుకుల పాఠశాలలో సీహెచ్‌వో ప్రసాద్‌తో కలిసి విచారణ జరిపారు. విద్యార్థినికి జ్వరం ఎప్పుడు వచ్చింది? ఏ మందులు ఇచ్చారు? అని హెల్త్ టీచర్‌తోపాటు ప్రిన్సిపాల్ లక్ష్మిదేవిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. అనంతరం నూకరత్నం కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మాట్లాడారు. వారి చెప్పిన వివరాలను కూడా నమోదు చేసుకున్నారు. బాలికకు అందించిన వైద్యానికి సంబంధించి రిపోర్టుల గురించి ఆరా తీశారు.

ఎల్ఐసీలో చోరీ రాంజీనగర్ ముఠా పనే

నిందితులను అదుపులోకి తీసుకునేందుకు తమిళనాడుకు ప్రత్యేక బృందం

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి):
నగరంలోని ఎల్ఐసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన చోరీ కేసు దర్యాప్తులో పోలీసులు పురోగతి సాధించారు. తమిళనాడులోని రాంజీనగర్ కు చెందిన ఏడుగురు సభ్యుల ముఠా నేరానికి పాల్పడినట్టు గుర్తించారు. దీంతో నిందితులను అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక బృందం అక్కడికి బయలుదేరి వెళ్లింది. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఎల్ఐసీ ప్రధాన కార్యాలయంలోని సిటీ బ్రాంచిలోకి బుధవారం మధ్యాహ్నం కొందరు వ్యక్తులు ప్రవేశించి క్యాష్‌కౌంటర్‌లోని ఉద్యోగిని దృష్టి మరల్చి కౌంటర్‌లోని రూ.1.7 లక్షలు అపహరించుకుని పోయిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఎల్ఐసీ కార్యాలయంలోని సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా.. ఏడుగురు చోరీకి పాల్పడినట్టు గుర్తించారు. వారంతా హిందీ మాట్లాడుతున్నారని, తమ దృష్టి మరల్చి చోరీకి పాల్పడ్డారని బాధిత ఉద్యోగిని చెప్పడంతో కేప్‌మోరీస్ గ్యాంగ్ పనిగా పోలీసులు అనుమానించారు. దీంతో ఆయా గ్యాంగ్‌లు ఎక్కడెక్కడ వున్నాయనే దానిపై ఆరా తీశారు. అందులో భాగంగా బిహార్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని పోలీసులకు సీసీ ఫుటేజీ ఆధారంగా రూపొందించిన ఫొటోలను పంపించారు. పోలీసులు పంపించిన ఫొటోలను పరిశీలించిన తమిళనాడులోని రాంజీనగర్ పోలీసులు వారిలో నలుగురిని గుర్తించారు. వారికి సంబంధించిన వివరాలను నగర పోలీసులకు అందించడంతో నగర పోలీసులు గురువారం ఉదయం ఒక ప్రత్యేక బృందాన్ని అక్కడికి పంపించారు. నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని సీసీఎస్ ఏసీపీ గోవిందరావు తెలిపారు.

రైల్వే పోలీసు పేరుతో ఉంది..

విశాఖ రైల్వేస్టేషన్‌లో భద్రతా చర్యలు పటిష్టం చేయడంలో భాగంగా రైల్వే పోలీసులు బుధవారం అర్ధరాత్రి తనిఖీలు కొనసాగించారు. ప్లాట్‌ఫాంలపై గస్తీ తిరుగుతూ రైళ్ల కోసం నిరీక్షించే ప్రయాణికుల లగేజీలను సోదాలు చేయడంతో పాటు పలు వివరాలు ఆరా తీశారు. రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశించే వారితో పాటు ప్లాట్‌ఫాంలపై తిరుగాడే వ్యక్తులను నిశితంగా పరిశీలించి అనుమానాస్పదంగా కనిపించిన వారిని విచారించారు. టికెట్ లేకుండా ప్లాట్‌ఫాం, పాదచారుల వంతెన మీద విశ్రాంతి తీసుకునే వ్యక్తులను స్టేషన్ బయటకు తరలించారు. పార్శిల్ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి దిగుమతి, ఎగుమతి వస్తులను తనిఖీలు చేపట్టారు. అలాగే సామాన్లు భద్రపరిచే గది వద్ద నిఘా ఉంచారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి మూడు గంటల వరకు సుమారుగా రైళ్ల రాకపోకలు జరిగే అవకాశాలు లేకపోవడంతో ఆ సమయంలో స్టేషన్‌లో కేవలం టికెట్ పొందిన ప్రయాణికులు మినహా మిగిలినవారిని బయటకు తరలించే చర్యలు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

అనకాపల్లిటౌన్:
అనకాపల్లి-సబ్బవరం రోడ్డులోని కోడూరు జంక్షన్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. కోడూరు పంచాయతీ గొల్లపేటకు చెందిన గొలగాని రామకృష్ణ (23) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పని మీద ఉదయం ద్విచక్రవాహనంపై సబ్బవరం వెళ్లి తిరిగి వస్తుండగా వెనుక నుంచి లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని రూరల్ ఎస్ఐ ఏ.ఆదినారాయణరెడ్డి తెలిపారు. మృతుడి భార్య నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

మృతురాలు విజయరామరాజుపేట వాసి

అనకాపల్లిటౌన్:
స్థానిక లక్ష్మీదేవిపేట రైల్వే గేటు వద్ద బుధవారం ఉదయం రైలు ఢీకొని మృతి చెందిన మహిళ విజయరామరాజుపేట రామాలయం వీధికి చెందిన కాకర వరలక్ష్మిగా గుర్తించినట్టు దువ్వాడ జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ శ్యామ్ తెలిపారు. ఈమె అవివాహితరాలని, కూలీపని చేసుకుంటూ జీవనం సాగిస్తుందన్నారు. ఈమెకు వినికిడి లోపం కూడా ఉందని వరలక్ష్మి అన్నయ్య అప్పారావు తెలిపారన్నారు.ఈమేరకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించామని తెలిపారు.

70 కిలోల గంజాయి స్వాధీనం

పోలీసుల అదుపులో ఆటో.. పరారీలో నిందితులు



గంజాయి మూటలతో ఉన్న ఆటో

నర్సీపట్నం టౌన్:
పట్టణంలోని పెదబొడ్డేపల్లి జంక్షన్ వద్ద 70 కిలోల గంజాయితో వెళ్తున్న ఆటోను పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి పట్టణ సీఐ ఎస్.సింహాద్రినాయుడు అందించిన వివరాలిలా ఉన్నాయి. గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో పెదబొడ్డేపల్లివైపు వేగంగా వెళ్తున్న ఆటో ఆకస్మాత్తుగా ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ను ఢీకొంది. దీంతో మోటార్‌సైకిల్ నడుపుతున్న వ్యక్తి కింద పడిపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. ఇంతలో అక్కడ సమీపంలో ఉన్న పోలీసులు పరిస్థిని అదుపు చేస్తుండడంతో డ్రైవర్‌తోపాటు గంజాయి స్మగ్లర్లు పరారయ్యారు. తీరా ఆటోను సోదా చేయగా 70 కిలోల గంజాయి మూటలు కనిపించాయి. పట్టణ ఎస్ఐ జీఎన్.అప్పన్న గంజాయి మూటలతో ఉన్న ఆటోను స్టేషన్‌కు తరలించారు. గాయాలపాలైన ద్విచక్రవాహనదారుడిని ఆస్పత్రికి తరలించారు. నిందితులు పరారీలో ఉన్నారని, త్వరలోనే అరెస్టుచేస్తామని సీఐ సింహాద్రినాయుడు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1.4 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.

వస్త్ర దుకాణంలో దొంగతనం


బట్టల దుకాణాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

చోడవరం: పట్టణంలోని పశువుల ఆస్పత్రికి సమీపంలో ఉన్న పద్మ రెడీమేడ్ వస్త్ర దుకాణంలో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. షాపుపై ఉన్న రేకులు తొలగించి 12 మహిళల రెడీమేడ్ దుస్తులు దొంగిలించుకుపోయారు. గురువారం ఉదయం దుకాణం తెరిచేందుకు వచ్చిన యజమాని, దుకాణంలో దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఆందించారు. పోలీసులు దొంగతనం జరిగిన దుకాణాన్ని పరిశీలించి బాధితుడి నుంచి వివరాలు సేకరించారు. పట్టణంలోని బాలాజీనగర్, షుగర్ ఫ్యాక్టరీ కాలనీల్లో దొంగల అలజడి ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్న సమయంలోనే, ప్రధాన రహదారి పక్కన ఉన్న దుకాణంలో చోరీ జరగడం చర్చనీయాంశం అయ్యింది.

వేధింపుల భర్తపై కేసు నమోదు

చోడవరం: భార్యను వేధిస్తున్న భర్తపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మల్లేశ్వరరావు గురువారం తెలిపారు. మండలంలోని వెంకన్నపాలెం గ్రామానికి చెందిన మరిశా అప్పయ్యమ్మకు, అదే గ్రామానికి చెందిన అప్పారావుతో 13 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ముగ్గురు పిలలు. ఇటీవల కొంతకాలంగా భర్త అప్పారావు తరచూ తాగి వచ్చి అప్పయ్యమ్మను వేధింపులకు గురిచేస్తుండడంతోపాటు, అదనపు కట్నం కోసం డిమాండ్ చేస్తుండడంతో ఆమె స్థానిక పెద్దలను ఆశ్రయించింది. అయినప్పటికీ అప్పారావు వైఖరిలో మార్పు రాకపోవడంతో అప్పయ్యమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో అప్పారావుపై వేధింపుల కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మల్లేశ్వరరావు వివరించారు.

రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తప్పనిసరి

- రోస్టర్‌పాయింట్ అనుసరించి రిజర్వేషన్లు
- మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధి అవసరం
- ప్రతి గిరిజనుడికి సంక్షేమ ఫలాలు అందాలి
- రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రోస్టర్ పాయింట్ అనుసరించి రిజర్వేషన్లు, అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్లను విధిగా అమలు చేయాలని అధికారులను ఏపీ గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు జరుగుతున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్‌పై సమీక్షించారు. ఈ సదర్భంగా కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఆయా పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి గిరిజనుడికీ చేరేలా చూడాలన్నారు. గిరిజనుల సమస్యలపై కమిటీ ఫిర్యాదులు స్వీకరిస్తుందని, వాటిని అధికారులు తక్షణం పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ప్రతి అధికారి బాధ్యతతో పనిచేసి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. ఇప్పటికీ అనేక మారుమూల ప్రాంతాల్లో గిరిజనులు కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వ్యాధులు విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఏజెన్సీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు, సిబ్బంది పోస్టులన్నీ భర్తీ చేయాలన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు రాకుండా దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సబ్‌ప్లాన్ నిధులు ఖర్చుచేయాలి

ఎమ్మెల్యే కేవీఎస్ రాజు మాట్లాడుతూ ఏజెన్సీ 11 మండలాలే కాకుండా మైదాన ప్రాంతంలోని వి.మాడుగుల నియోజకవర్గంలో 20 గిరిజన గ్రామాలున్నాయని, ఆయా గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలన్నారు. దీనికి సమాధానంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఆర్‌డబ్ల్యూఎస్, డ్వామా శాఖల సంబంధించి నిధుల ద్వారా మైదాన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు.

అక్రమ మైనింగ్‌లు ఆపాలి

గిరిజన ప్రాంతంలో అక్రమ మైనింగ్ ద్వారా నల్లరాయి క్వారీలు నడుపుతున్నారని, వాటికి అనుమతి ఎవరిచ్చారో చెప్పాలని అధికారులను ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రశ్నించారు. వి.మాడుగుల మండలంలో గిరిజనులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం లేదని, దీంతో గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేక మంది నకిలీ గిరిజన ధ్రువీకరణ పత్రాలు పొంది ప్రభుత్వ పథకాలను అక్రమ మార్గంలో పొందుతున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ జరపాలని కోరారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలి

శాసనమండలి సభ్యులు విట్టపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యాశాఖకు సంబంధించి గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు సక్రమంగా అందడం లేదన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. బడి మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించి బడిలో చదివించే ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఆంత్రాక్స్‌పై అవగాహన కల్పించాలి

శాసనమండలి సభ్యురాలు టి.రత్నాబాయి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆంత్రాక్స్ వ్యాధిబారిన పడి అనేకమంది గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇటువంటి వ్యాధులు గిరిజన ప్రాంతంలో ఎందుకొస్తున్నాయనేది గుర్తించేందుకు వైద్య కళాశాలల విద్యార్థులతో గిరిజనులకు అవగాహన కల్పించాలని సూచించారు. మాతాశిశు మరణాలు జరగకుండా అధికారులు పక్కా ప్రణాళిక అమలు చేయాలన్నారు.

మలేరియా మందు పిచికారీ చేయాలి

అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీలో మలేరియా జ్వరాలు ఎక్కువగా ఉన్నందున అన్ని గ్రామాల్లో మలేరియా నివారణ మందును పిచికారీ చేయాలన్నారు. దీనికి కలెక్టర్ సమాధానమిస్తూ ఇప్పటికే ఏజెన్సీలో తొలి విడత 2500 గ్రామాల్లో స్ప్రెయింగ్ పూర్తయిందని, అవసరమైతే ఎమ్మెల్యే సూచన మేరకు మిగిలిన వెయ్యి గ్రామాల్లో కూడా స్ప్రేయింగ్ పూర్తిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ కమిటీ సభ్యులు కె.అప్పలనాయుడు, వుడా వీసీ బసంత్‌కుమార్, వి.రాజేశ్వరి, జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆశ్రమాల్లో వసతులపై ఆరా


గ్రంథాలయానికి నగదు అందిస్తున్న దృశ్యం

అనంతగిరి రూరల్ : మన్యంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో వసతుల కల్పనపై శాసన సభాపక్ష ఎస్టీ కమిటీ ఆరా తీసింది. కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు నేతృత్వంలో 11 మంది ఎమ్మెల్యేల బృందం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల-1ని గురువారం సాయంత్రం పరిశీలించింది. పాఠశాలలోని డిజిటల్ తరగతి గదిని నిర్వహిస్తుండడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే తరహాలో అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. హాస్టల్‌ను పరిశీలించి మెనూ సక్రమంగా అమలు చేయాలని కమిటీ సభ్యురాలు గిడ్డిఈశ్వరి సిబ్బందికి సూచించారు. అలాగే హాస్టల్‌కు సరఫరా అవుతున్న బియ్యంలో నాణ్యత కొరవడుతుందని, నాణ్యమైన బియ్యం సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ఆదేశించారు. పాఠశాలలో గ్రంథాలయాన్ని నిర్వహించాలని సూచిస్తూ, విద్యార్థులకు గ్రంథాలయంలో పుస్తకాల కోసం ఇరవై వేల రూపాయిలను అందజేశారు. ఈ పర్యటనలో కమిటీ సభ్యులతో పాటు ఏటీడబ్ల్యూవో సూర్యనారాయణ, హెచ్‌ఎం రమణ పాల్గొన్నారు.

అరకులోయకు చేరుకున్న ఎస్టీ కమిటీ సభ్యులు

అరకు రూరల్ : శాసన సభాపక్ష ఎస్టీ కమిటీ గురువారం సాయంత్రం అరకులోయలోని మయూరి రిసార్ట్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడారు. సింహాచలం దేవస్థానంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు బాగుందని పేర్కొన్నారు. మొదటగా సింహాచలం దేవస్థానంలో ఉద్యోగపరంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లో అమలు జరుగుతున్న తీరును పరిశీలించామన్నారు. అలాగే విశాఖ ప్రభుత్వ అతిథి గృహంలో కూడా గిరిజన ఉద్యోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, అమలు జరుగుతున్న తీరును ప్రశంసించారు. కమిటీ ప్రతినిధి ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మైదాన ప్రాంత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగ్గ ఉపాధ్యాయులంటే మన్య ప్రాంతంలో ఉపాధ్యాయులు లేకపోవడంపై ఆయన విద్యాశాఖ తీరును తప్పుబట్టారు. కమిటీ సభ్యురాలైన పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ విశాఖ మన్యంలో ప్రభుత్వ, జడ్పీ పాఠశాలలు ఎత్తివేసే ఆలోచన, 6వ తరగతి విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించక పోవడం, విద్యార్థుల మృత్యువాత పడడంపై కలెక్టరేట్‌లో ప్రశ్నించడం జరిగిందని దీనిపై ఐటీడీఏలో శుక్రవారం జరిగే సమీక్షలో మరింత సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నిస్తామన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీ కమిటీ సభ్యులు

డ్రోన్లతో గుట్టు రట్టు

ఆక్రమణల గుర్తింపునకు సిట్ యత్నం

8 మండలాల్లో వినియోగం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను గుర్తించేందుకు 'ప్రత్యేక దర్యాప్తు బృందం' ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటోంది. డ్రోన్లను రంగంలో దించింది. ఇప్పటివరకు అందిన ఫిర్యాదుల్లో ప్రభుత్వ భూములకు సంబంధించిన అంశాలపై సిట్ లోతుగా దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఒక వైపు రికార్డుల ట్యాంపరింగ్ ఎలా జరిగింది?, బాధ్యులు ఎవరు?, చేయించింది ఎవరు? అనే విషయాలపై విచారణ చేస్తూనే మరో వైపు ఆ భూముల్లో ప్రస్తుత పరిస్థితి ఏమిటి అనే దానిపై వివరాలు సేకరిస్తోంది. ఆక్రమిత భూములు వందల ఎకరాల్లో వున్నాయని ఫిర్యాదుల్లో పేర్కొనడంతో వాటిని అన్నింటిని అక్కడికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించడం సాధ్యం కాకపోవచ్చుననే ఉద్దేశంతో ఆయా ప్రాంతాల్లో డ్రోన్లను ఉపయోగించి ఏరియల్ ఫొటోలు, వీడియో తీయిస్తున్నారు. వీటిని ఆయా కేసులకు అక్కడి వాస్తవ పరిస్థితిని అద్దం పట్టేలా సాక్ష్యాలుగా పేర్కొంటారు. కబ్జాదారులు ఆయా భూముల్లో నిర్మాణాలు చేపట్టినా, వేరే విధమైన కార్యకలాపాలు చేపట్టినా డ్రోన్లతో వాటిని గుర్తిస్తున్నారు. ఈ విధంగా విశాఖ గ్రామీణ మండలం, భీమిలి, ఆనందపురం, పెందుర్తి, గాజువాక సబ్బవరం, పరవాడ, విశాఖ అర్బన్ మండలాల్లో డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. ఈ ఎనిమిది మండలాల్లో ఎనిమిది సిట్ బృందాలు పర్యటిస్తూ ప్రభుత్వ భూముల్లో ఆక్రమణల వివరాలు సేకరిస్తున్నాయి.

సహకరించని రెవెన్యూ వర్గాలు

ఆక్రమణలు గుర్తించేందుకు సిట్ బృందాలు క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు రికార్డులతో సహ వచ్చి, అక్కడి పరిస్థితులను వివరించాల్సిన బాధ్యత కలిగిన రెవెన్యూ సిబ్బంది సిట్ అధికారులకు సహకరించడం లేదు. రికార్డులు మరిచిపోయామని, అందుబాటులో లేవని సమాధానాలు చెబుతున్నారు. ఆక్రమణలు ఎన్నాళ్ల నుంచి వున్నాయో కూడా తాము చెప్పలేమని బుకాయిస్తున్నారు. దీంతో సిట్‌కు సరైన సమాచారం అందడం లేదు.

లీక్ అవుతున్న సమాచారం

సిట్‌కు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై 2,500కు పైగా ఫిర్యాదులు అందాయి. వాటికి సంబంధించిన రికార్డులు, ఇతర సమాచారం కావాలని ఆర్‌డీఓల ద్వారా సంబంధిత మండలాల తహసీల్దార్లకు ఫిర్యాదు కాపీలను పంపుతున్నారు. తహసీల్దార్ల నుంచి ఆ సమాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి వెళ్లిపోతోంది. దాంతో వారు ఫిర్యాదు చేసిన వారి దగ్గరకు వెళ్లి గొడవ పడుతున్నారు. కొన్ని కేసులు ఈ విధంగా క్లిష్టమవుతున్నాయి. స్వయంగా ఒక ప్రజాప్రతినిధికే ఈ సమస్య ఎదురైంది. సదరు నేత తన నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సిట్‌కు ఫిర్యాదు చేశారు. ఆ విషయం రెవెన్యూ సిబ్బంది ద్వారా సదరు ఆక్రమణదారుడికి వాట్సాప్‌లో చేరింది. వెంటనే ఆయన నేరుగా ప్రజా ప్రతినిధి దగ్గరకు వెళ్లి, 'నేనేమి అన్యాయం చేశాను. నాపై ఫిర్యాదు చేశారు?' అంటూ నిలదీసినంత పనిచేశాడు. దాంతో ప్రజా ప్రతినిధి మాటల కోసం తడుముకోవలసి వచ్చింది. తనకేమీ తెలియదని, ఫిర్యాదు చేయలేదని చెప్పగా, నా దగ్గర సాక్ష్యం వుంది అంటూ ఆక్రమణదారుడు తనకు ఫోన్‌లో వచ్చిన సమాచారాన్ని చూపడంతో నాయకుడు విస్తుపోవలసి వచ్చింది.

రద్దు చేసుకుంటే వీపు విమానం మోతే!

రూ.5,912కి వచ్చింది రూ.208 మాత్రమే

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విమానయాన సంస్థలు ప్రయాణికుల జేబుకు చిల్లులు పెడుతున్నాయి. అత్యవసరంగా ప్రయాణం చేయాల్సి వస్తే వాస్తవ ధర కంటే రెండు నుంచి మూడు రెట్లు పెట్టి టిక్కెట్లను కొనాల్సి వస్తోంది. సాధారణ రోజుల్లో విశాఖ నుంచి హైదరాబాద్‌కు రూ.4,600 టిక్కెట్ ధర వుంటే మరుసటి రోజు ప్రయాణానికి టిక్కెట్ కోరితే ప్రతి సంస్థ కూడా రూ.10 వేలకు తక్కువ లేకుండా వసూలు చేస్తున్నాయి. అయితే అదే సంస్థలు ముందుగా బుక్ చేసుకున్న టిక్కెట్లను రెండు రోజుల ముందుగానే రద్దు చేసుకున్నా పూర్తి మొత్తం వెనక్కి ఇవ్వడం లేదు. పోనీ కొన్ని ధరలో సగమైనా ఇస్తున్నారా? అంటే అదీ లేదు. అసలు రద్దు చేసుకోవడమే దండగ అన్నట్టుగా చిల్లర డబ్బులు చేతికి ఇస్తున్నాయి. అవి విమానాశ్రయం నుంచి ఇంటికి ఆటోలో రావడానికి మాత్రమే సరిపోతాయి. అంత ఘోరంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల విశాఖపట్నానికి చెందిన ఓ ప్రముఖ వ్యాపారి హైదరాబాద్ నుంచి విశాఖపట్నం రావడానికి ఇండిగో సంస్థలో ఆగస్టు 4వ తేదీ ప్రయాణానికి జూలై 28నే టిక్కెట్ బుక్ చేసుకున్నారు. రూ.5,912 టిక్కెట్‌కు తీసుకున్నారు. ఆ రోజు ప్రయాణం చేయడానికి వీల్లేకపోవడంతో సదరు వ్యాపారి ఆగస్టు 2వ తేదీనాడే(48 గంటల ముందు) సంస్థకు ఫోన్ చేసి తన టిక్కెట్ రద్దు చేయాలని, డబ్బులు వాపసు ఇవ్వాలని కోరారు. దాంతో ఇండిగో సంస్థ ఎయిర్‌లైన్ పెనాల్టీ రూ.5,204, ఎంఎంటీ సర్వీసు ఫీజు రూ.300, కన్వీనియన్స్ ఫీజు రూ.200 పోను ఇంకా రూ.208 వెనక్కి వస్తాయంటూ సదరు వ్యాపారికి సమాచారం పంపింది.

అది చూసి ఆయన అవాక్కయ్యారు. ప్రయాణం చేయాల్సిన రోజున రద్దు చేసుకుంటే ఇలా తక్కువ ఇచ్చినా పరవాలేదు గానీ రెండు రోజుల ముందుగానే రద్దు చేసుకున్నా... ఇంత భారీగా వడ్డన ఏమిటంటూ ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ ఈ టిక్కెట్ల రద్దుకు వసూలు చేసే ఫీజులపై దృష్టి సారించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని ఆ కేంద్ర మంత్రి అశోక గజపతిరాజు దృష్టికి తీసుకెళతామని ఏపీ విమాన ప్రయాణికుల సంఘం ఉపాధ్యక్షులు ఒరుగంటి నరేశ్‌కుమార్ తెలిపారు.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers, c) Rickshaw Pullers d) Auto Drivers etc. e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?
a) NABARD b) NHB c) LIC d) HDFC e) ICICI

7. If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?
a) Farmers b) Tailors c) Traitors d) Tutors e) Cheaters

8. The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.
a) Third Bi-monthly b) Fourth bi-monthly c) Fifth bi-monthly d) Sixth bi-monthly e) None of these

9. 'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. 'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

11. When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. What are the objectives of the Primary Dealers (PD) system?
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. Banks normally issue shares in which method?
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. "A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. What is "Floating rate loan"?
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. What is "Term loan"?
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. Interest shall be charged on all advances at which period?
a) Monthly rests b) Half yearly c) Yearly d) For 5 years e) None of these

20. From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015 c) 2014 d) 2013 e) None of these

21. The MCLR shall comprise, which of the following?
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. What is "Bulk Deposit"?
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. What is "Composite Cash Credit?
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. What is "Current Account"?
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. What is "Daily product"?
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. What is "Demand deposit"?
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. What is "Notice deposit"?
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. What is "Scheduled commercial Bank"?
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) d	14) b	19) a	24) a
1) a	5) e	10) d	15) e	20) a	25) b
2) e	6) a	11) b	16) a	21) e	26) b
3) e	7) a	12) e	17) a	22) a	27) b
4) d	8) a	13) b	18) b	23) b	28) a

ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) $NaOH$
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) $Nacl$ జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు
33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం
34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్
35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు
38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం
41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెప్లాన్
44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం
45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు					
		15) సి	24) బి	33) డి	42) సి
1) సి	8) బి	16) ఎ	25) డి	34) డి	43) డి
2) బి	9) ఎ	17) బి	26) డి	35) డి	44) ఎ
3) డి	10) బి	18) సి	27) సి	36) బి	45) బి
4) సి	11) సి	19) డి	28) సి	37) సి	46) ఎ
5) డి	12) డి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
6) బి	13) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
7) బి	14) ఎ	22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్‌ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్‌ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

మా బతుకులు మారవా?

తాగడానికి ఊట నీరే గతి... మిథ్యగా మారిన వైద్యం

నేడు శాసనసభ ఎస్‌టీ కమిటీ పాడేరులో సమీక్ష

పాడేరు:

గిరిజనం గోడు వినేందుకు.. వారి బాధలను స్వయంగా చూసేందుకు శాసనసభ ఎస్టీ కమిటీ శుక్రవారం పాడేరు వస్తుంది. గిరిజనాభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ శాఖల అధికారులతో కమిటీ సమీక్ష నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో మన్యంలో సమస్యలు, గిరిజనుల వెతలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

మన్యంలోని 11 మండలాల్లో 18 తెగలకు చెందిన ఆరున్నర లక్షల మంది గిరిజనులు జీవిస్తున్నారు. వారిలో దాదాపు 80 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి కాలం వెల్లదీస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ల దాటినా గిరిజనులకు వైద్యం, విద్యం, తాగునీరు, రోడ్లు వంటి మౌళిక సదుపాయాలు సంపూర్ణంగా అందని దుస్థితి ఉంది. అలాగే ప్రతి ఏటా పదుల సంఖ్యలో గిరిజనులు రోగాల బారిన పడి మృత్యువు పాలవుతున్నారు. పాడేరు, అరకులోయలో ఏరియా ఆస్పత్రులు, చింతపల్లి, ముంచంగి పుట్టులో సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 11 మండలాల్లో 36 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఉన్నాయి. కాని, ఏ ఆస్పత్రిలోనూ పూర్తి స్థాయి సిబ్బంది లేరు. ఆఖరుకు ఏజెన్సీ వ్యాప్తంగా వైద్యారోగ్య సేవలు పర్యవేక్షించే అదనపు జిల్లా వైద్యాధికారి సైతం ఇన్‌చార్జి అధికారే ఉన్నారంటే ఇక్కడ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

అలాగే మలేరియాతో ప్రతి ఏటా గిరిజనులు ఇబ్బందులు పడుతున్నా, దానిని సంపూర్ణంగా నివారించడంలో విఫలమవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా మలేరియా నివారణకు కృషి చేయాల్సిన జిల్లా మలేరియా అధికారి పోస్టు ఇన్‌చార్జితోనే నెట్టుకు వస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటికి రెండున్నర లక్షల మంది గిరిజనులు జ్వరాల బారినపడ్డారు. అందులో ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో కూడా చెప్పేందుకు అధికారుల వద్ద ఎటువంటి లెక్కలూ లేవు. వైద్యారోగ్య శాఖ గిరిజనుల ప్రాణాలు కాపాడే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

విద్యాభివృద్ధి అదే స్థాయిలో...

మన్యంలో వైద్య సేవల్లానే విద్యాభివృద్ధి ఉందని చెప్పక తప్పదు. గిరిజనులు తమ బిడ్డల్ని ఆశ్రమ పాఠశాలల్లో చేర్పిస్తున్నప్పటికీ, వారికి సరైన బోధనా, నాణ్యమైన భోజనం అందడం లేదు. అందువల్లే పల్లెల్లో ఉన్న వారి కంటే... ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న బాలలే ఎక్కువగా అనారోగ్యంతో మృతి చెందుతున్నారని స్పష్టమవుతుంది. అలాగే మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించక, రక్తహీనత అధికమై వ్యాధి నిరోధక శక్తి క్షీణించి, చిన్నపాటి రోగానికే ప్రాణాలు కోల్పోతున్నారు. గిరిజన సంక్షేమ విద్యా శాఖ నిర్లక్ష్యం ఎంతో మంది తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తుందనే వాదన బలంగా వినిపిస్తున్నది. అలాగే ఏజెన్సీలో విద్యాలయాలను పర్యవేక్షించే ఏజెన్సీ జిల్లా విద్యాశాఖాధికారి(ఏజెన్సీ డీఈవో) పోస్టు సైతం మూళ్లుగా ఇన్‌చార్జిలతోనే నడుస్తున్నది. ఫలితంగా విద్యాలయాల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. విద్యతోనే దేశాభివృద్ధి అని నినదించే నేటి సమాజంలో, గిరిజన బిడ్డలకు ఎటువంటి విద్య అందకపోవడం దారుణం.

రోడ్డు లేని పల్లెలెన్నో....

ప్రపంచమంతా రాకెట్ వేగంతో పయనిస్తున్న ఈ రోజుల్లోనూ



రహ'దారులు' లేక కొండ కోనల్లో తప్పని కాలినడక

ఏజెన్సీ ప్రాంతంలో కనీస రోడ్డు సదుపాయం లేని పల్లెలు వందల్లో ఉన్నాయంటే ఆశ్చర్యం కలగకమానదు. ఏజెన్సీ వ్యాప్తంగా 3,574 పల్లెలు ఉండగా, వాటిలో సగానికి పైగా పల్లెలకు నేటికీ సంపూర్ణ రోడ్డు సదుపాయం లేదు. ఈ రోజుల్లోనూ రోగులను డోలీలతో సమీపం రోడ్డు ఉన్న గ్రామాలకు మోసుకుని రావడం... తమ పల్లెల నుంచి ఇతర ప్రాంతాలకు గుర్రాలపై, కాలినడకన ప్రయాణాలు చేయడం తప్పడం లేదంటే గిరిజనులు ఏ దుస్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు.

అలాగే ఏజెన్సీలో ముంచంగిపుట్టు, జి.మాడుగుల, డుంబ్రిగుడ, పెదబయలు, చింతపల్లి వంటి మండలాల్లోని మారుమూల ప్రాంతాల్లో వర్షాకాలంలో గెడ్డలు, వాగులు పొంగితే రోజులు తరబడి బాహ్య ప్రపంచానికి రాలేని దుస్థితి ఉంది. ఏజెన్సీ వ్యాప్తంగా 244 పంచాయతీలు ఉంటే... నేటికీ వందకు పైగా పంచాయతీ కేంద్రాలకే తారు రోడ్లు లేవంటే అతిశయోక్తి కాదు.'రోడ్లు నాగరికతకు చిహ్నాలు' అనే నినాదం... మన్యం విషయంలో నినాదంగా ఉందనేది నగ్నసత్యం.

రెవెన్యూ డివిజన్ కేంద్రంలోనే రక్షిత నీరు లేదు

ప్రతి పల్లెకు రక్షిత నీరు అందిస్తామే పాలకులు ప్రకటనలు మన్యంలో మచ్చుకైనా కార్యరూపం దాల్చడం లేదు. రెవెన్యూ డివిజన్ కేంద్రం, రాష్ట్రంలో పెద్ద ఐటీడీఏ కేంద్రమైన పాడేరు పట్టణంలోని ప్రజలకే అధికారులు రక్షిత నీటిని అందించలేకపోతున్నారంటే... ఇక పల్లెల్లో పరిస్థితి తమకు ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఏజెన్సీలో కనీసం 30 శాతం పల్లెలకు సైతం నీటిని అందించలేని దుస్థితి కొనసాగుతున్నది. నేటికీ ఊటగెడ్డలు, వాగుల్లో నీరే గిరిజనులు తాగుతున్నారు. కలుషిత నీటి వల్ల రోగాలు వస్తాయని తెలిసినా, వేరే మార్గం లేక ఆ నీటినే తాగుతూ రోగాల బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. గిరిజన పల్లెలకు తాగునీటిని అందిస్తున్నామని గ్రామీణా నీటి సరఫరా విభాగం అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ పల్లెల్లో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటున్నాయి. మన్యం వాసులు గుక్కెడు రక్షిత నీటికి నోచుకోని పరిస్థితులు నేటికీ కొనసాగడం గమనార్హం. ఇక ఉపాధి హామీ పథకం పనులకు సకాలంలో చెల్లింపులు జరకపోవడం... మండల, పంచాయతీ స్థాయి అధికారుల పోస్టులు భర్తీ కాకపోవడం... రోడ్డు పక్క గ్రామాల మినహా మారుమూల ప్రాంతాల్లో జీవించే వారి పరిస్థితిని చూసే నాథులే లేకపోవడం తదితర కారణాలతో గిరిజనుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగు పడడం లేదు. అడవి బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీ ఎస్‌టీ కమిటీ నిర్వహించే సమీక్షలో ప్రస్తావించి, ఆయా సమస్యల పరిష్కారానికి కమిటీ సభ్యులైన శాసన సభ్యులు కృషి చేస్తారని మన్యం వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామ సందర్శనలతోనే ప్రగతి

జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): అధికారులు వారంలో కనీసం రెండు రోజులు గ్రామాల్లో సందర్శిస్తేనే అభివృద్ధి సాధ్యమని జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని అన్నారు. మండలాభివృద్ధి అధికారులతో గురువారం సాయంత్రం జడ్పీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అధికారులు గ్రామాల్లో పర్యటిస్తేనే ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుందన్నారు. మండలాల్లో అభివృద్ధి కార్యాలయాలకు అనుబంధంగా ఉన్న ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఎంపీడీవోలదేనన్నారు. ఆస్తుల పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆస్తుల పరిరక్షణకు మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ఆయా కమిటీల సూచనల మేరకు ఆస్తులకు



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ భవాని

రక్షణ కల్పించాలని కోరారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేసి అన్ని గ్రామాలను ఓడీఎఫ్‌గా మార్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జయప్రకాశ్‌నారాయణ, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.20
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.50
వంకాయలు(తెల్లవి)	రూ.30
వంకాయలు(నల్లవి)	రూ.30
బీరకాయలు	రూ.30
బెండకాయలు	రూ.30
దొండకాయలు	రూ.30
క్యారెట్	రూ.30
క్యాబేజీ	రూ.20
బీన్స్	రూ.60
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.10
కొబ్బరికాయ(పెద్దది)	రూ.15
బీట్‌రూట్	రూ.30
మిర్చి	రూ.50
చిక్కుడు	రూ.--
గోరుచిక్కుడు	రూ.30
బరబాటీ	రూ.30
అల్లం	రూ.50
చేమదుంపలు	రూ.30
దోసకాయ	రూ.20
కాకరకాయలు	రూ.30
ఆనపకాయ(చిన్నది)	రూ.08
ఆనపకాయ(పెద్దది)	రూ.12
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పుదినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.65
మినపపప్పు	రూ.75
శనగ పప్పు	రూ.75
పంచదార	రూ.44
ఇడ్లీనూక	రూ.28
గోధుమ రవ్వ	రూ.34
చింతపండు	రూ.100
మైదా	రూ.28

నూనెధరలు (లీటర్)

పామోలిన్	రూ.62
సన్‌ఫ్లవర్	రూ.82
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

విశాఖపట్నం	318
విజయనగరం	322
శ్రీకాకుళం	322

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	70.00	70.00
విత్ స్కిన్	98.00	110.00
స్కిన్ లెస్	116.00	120.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	4315	4730
రెండో రకం	3205	4045
మూడో రకం	2960	3165

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

టంగ్ ట్విస్టర్స్

1. There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి





హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

గోల్ఫ్ సాధించాడు

పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసి వేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్



నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడురా?

రవి : నేనే కొట్టానమ్మా!

తల్లి : ఎందుకు రా వెధవా!

రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!

తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!

రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!

తల్లి : !!!!!!!!!!!!!!!!






మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

ఆంధ్రజ్యోతి
16
విశాఖపట్నం
శుక్రవారం 4 ఆగస్టు 2017

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500 : అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
శ్రీనివాసమ్: అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం : ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 21 వరకు ఉన్నాయి.
రూ.50 దర్శనం : ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : ఖాళీలు లేవు.

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965

ఆర్టీసీ సమాచారం

APSRTC

అనకాపల్లి ఎంక్వైరీ	77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ	94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం)	73829 14859

❖ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మార్కెట్లు కిటకిట
❖ బంగారం, వస్త్ర దుకాణాలు కళకళ ❖ జోరుగా పండ్లు, పూల వ్యాపారం
❖ ధరలు పెంచిమరీ విక్రయాలు

శ్రావణం సందడి





కిటకిటలాడిన ఎలమంచిలి మార్కెట్ జంక్షన్

చోడవరంలో ఎటు చూసినా జనమే

చోడవరం : పట్టణంలో మార్కెట్లు గురువారం కళకళలాడాయి. శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావడంతో పండ్లు, పూల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో మహిళలు రావడంతో కిటకిటలాడాయి. పాత బస్టాండ్, ఆర్టీసీ కాంప్లెక్స్, కొత్తూరు జంక్షన్, దేవరాపల్లి రూట్లలో పండ్లు, పూల దుకాణాలు ఏర్పాటయ్యాయి. ప్రధానంగా ఈ పూజకు అవసరమైన కలువ, చామంతులకు గిరాకీ బాగా పెరిగింది.



ఎలమంచిలిలో రోడ్లకు ఇరవైపులా దుకాణాలు

ఎలమంచిలి : శ్రావణ శుక్రవారం సందర్భంగా గురువారం ఎలమంచిలిలోని మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో రద్దీగా మారాయి. ప్రధానంగా ఆస్పత్రి రోడ్డు జంక్షన్, భవనం వీధి జంక్షన్, సైతారుపేట రోడ్డు, ధర్మవరంలోని వారపు సంత తదితర జంక్షన్‌లన్నీ కళకళలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ మార్కెట్లలో వ్యాపారాలు జోరుగా సాగాయి. బంగారం దుకాణాలు, పూలు, పండ్లు, వస్త్రదుకాణాలు బాగా రద్దీగా కనిపించాయి. ధర్మవరంలోని వారపు సంత పేద మధ్య తరగతి ప్రజలకు కొంత వరకూ అందుబాటులో ఉండడంతో చాలామంది అటుగా వెళ్లారు. రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు జరగడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎదురైంది.



నర్సీపట్నంలో భారీగా వ్యాపారాలు

నర్సీపట్నం రూరల్ : వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పట్టణంలోని పలు దుకాణాలు కిటకిటలాడాయి. నర్సీపట్నంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో వచ్చి పూజకు అవసరమైన సామగ్రిని కొనుగోలు చేశారు. ముఖ్యంగా శ్రీకన్య జంక్షన్ నుంచి అబీద్ సెంటర్, పాత బస్టాండ్‌లలో గల జ్యూయలరీ షాపుల్లో రద్దీ వాతావరణం కనిపించింది. చాలా మంది మహిళలు బంగారం కాసులు కొనుగోలుకు రావడంతో నిన్న మొన్నటివరకు ఉన్న ధర గురువారం వంద నుంచి రెండు వందల వరకు పెరిగింది. అలాగే వివిధ రకాల పువ్వులు, పూజా సామాగ్రి ధరలను కూడా వ్యాపారులు పెంచి విక్రయించారు. అయినప్పటికీ తప్పని సరి స్థితిలో కొనుగోలు చేశారు.

అనకాపల్లికి తరలి వచ్చిన పల్లెవాసులు

అనకాపల్లి టౌన్ : అనకాపల్లి పట్టణంలోని మార్కెట్లు గురువారం కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించేందుకు అంతా సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన సామగ్రి కొనుగోలుకు పెద్ద సంఖ్యలో ఉదయం తొమ్మిది గంటల నుంచే రావడం ప్రారంభించారు. గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ పుణ్యమాని నిన్నటి వరకు వెలవెలబోయిన బంగారం, వస్త్ర దుకాణాలు ఒక్కసారిగా సందడిగా మారాయి. వ్రతానికి అవసరమయ్యే బంగారం కాసు, చీర, జాకెట్, పండ్లు, కొబ్బరికాయలు, గాజులు, అరటిపండ్లు తదితర సామగ్రి కొనుగోలుతో ఎటుచూసినా పండగ వాతావరణమే కనిపించింది. ధరలు పెరిగినా కొనుగోళ్లు తగ్గలేదు. యాపిల్స్ రెండు రోజుల క్రితం వరకు ఒక్కొక్కటి రూ.10కి విక్రయించగా రూ.20చొప్పున అమ్మకాలు జరిపారు. బత్తాయి సాధారణ రోజుల్లో ఐదు ఉండగా పది రూపాయలు, ద్రాక్షపండ్లు పావుకేజీ రూ.25, దానిమ్మ ఒక్కొక్కటి రూ.20, కొబ్బరికాయ చిన్నది పదిహేను, పెద్దది ఇరవై రూపాయలకు విక్రయించారు. అలాగే అరటి పండ్లు డజను రూ.70 నుంచి 80 పలకడం విశేషం. ఇక చామంతిపూల విషయానికొస్తే చెప్పనవసరం లేదు. డజను పువ్వులు రూ.30 వరకు అమ్మకాలు జరిపారు.



సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలి

ఏపీఎస్‌టీఎఫ్‌డీసీ ఎండీ విజయకుమార్ జీశ్రీకర్

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటిని సక్రమంగా అమలు చేయాలని అధికారులను ఏపీ షెడ్యూల్ కులాల సహకార ఆర్థిక సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విజయకుమార్ జీశ్రీకర్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవోలు, బ్యాంకర్లు, జిల్లా అధికారులతో పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ నిరుపేదల ఉపాధి కల్పనకు సీఎం విశేష కృషి చేస్తున్నారన్నారు. బ్యాంకర్లు రుణాల మంజూరుకు చొరవ చూపాలన్నారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు రుణాలు అందించాలని కోరారు. కొత్త లబ్ధిదారుల ఎంపిక ఆగస్టు 15 నాటికి పూర్తిచేయాలన్నారు. సమావేశంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్, డ్వామా పీడీ కళ్యాణచక్రవర్తి,, తదితరులు హాజరయ్యారు.

సత్యనారాయణపురం వద్ద నాలుగు సబ్‌వేలు

- రహదారి సమస్య పరిష్కారానికి ఎట్టకేలకు రంగం సిద్ధం
- ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు సూచన మేరకు కదలిక
- రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించిన వివిధ శాఖల అధికారులు
- ఆధునిక పద్ధతిలో సబ్‌వేలు నిర్మిస్తామని రైల్వే అధికారి వెల్లడి



మాట్లాడుతున్న రైల్వే ఏడీఎం సూర్యనారాయణ

కొత్తూరు : అనకాపల్లి పట్టణానికి ఆనుకుని ఉన్న సత్యనారాయణపురం రైల్వే అండర్ బ్రిడ్జిని రైల్వే, జీవీఎంసీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ అధికారులు గురువారం పరిశీలించారు. అత్యవసర సమయంలో సత్యనారాయపురం పంచాయతీకి చేరుకునేందుకు రహదారి కూడా లేదని ఇటీవల గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన విజయవాడ డీఆర్ఎంతో చర్చించి సత్యనారాయణపురం రహదారి సమస్య పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. దీంతో ఇక్కడి అధునాతన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి పరిశీలన జరిపేందుకు ఈ ఐదు శాఖల అధికారులు విచ్చేశారు. ఈ సందర్భంగా రైల్వే శాఖ ఏడీఈ సూర్యనారాయణ మాట్లాడుతూ దొంగగెడ్డ వర్షపు నీటి ప్రవాహం పోవడానికి, గ్రామస్థులు రాకపోకలు సాగించేందుకు వీలుగా నాలుగు సబ్‌వేలు ఏర్పాటు చేసి వంతెనను అభివృద్ధి చేస్తామన్నారు. వంతెనకు ఇరువైపులా సీసీ రోడ్లు నిర్మించి రైల్వే అండర్ బ్రిడ్జిని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని వివరించారు. ఆర్డీవో సూర్యకళ మాట్లాడుతూ సత్యనారాయణపురం రహదారి సమస్యపై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. పంచాయతీ రాజ్ డీఈ కుసుమభాస్కర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఈ గ్రామానికి చేరుకోవాలంటే సరైన రహదారి మార్గం లేకపోయిందన్నారు. తహసీల్దార్ బి.సత్యనారాయణ, ఎంపీ సోదరుడు ముత్తంశెట్టి మహేష్, ఆర్ఐ నవీన్ కుమార్, జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సత్యనారాయణ, డీఆర్‌యూసీసీ సభ్యుడు గుత్తా ప్రభాకర చౌదరి, గ్రామ సర్పంచ్ కోరాడ నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

కశింకోట, ఏఎస్ పేటల్లో రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు

కశింకోట : కశింకోట, ఏఎస్‌పేట గ్రామాల్లోని రైల్వే గేటు వద్ద రహదారి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గురువారం రైల్వే, పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. రైల్వే ఏడీఈ సూర్యనారాయణ మాట్లాడుతూ ఎంపీ ముత్తంశెట్టి ఆదేశాల మేరకు కశింకోట సమీపంలో ఉన్న సంపతిపురం రైల్వేగేటు, ఏఎస్‌పేట రహదారిలో ఉన్న రైల్వేగేటు ప్రాంతాల్లో రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించినట్టు చెప్పారు. ఆర్డీవో సూర్యకళ, పంచాయతీరాజ్ డీఈ కుసుమభాస్కర్, ఇన్‌చార్జి తహసీల్దార్ కేవీఎస్ఎస్ ప్రసాద్, ఎంపీ సోదరుడు ముత్తంశెట్టి మహేష్, విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణరావు, జిల్లా తెలుగుయువత కార్యదర్శి మలసాల కుమార్‌రాజా, తిరుచోళ్ల రామకృష్ణ, బుదిరెడ్డి చిన్న, ఆడారి నరసింగరావు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత గాలింపు చర్యలు

సీలేరు: మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు విస్తృత గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ వాహన తనిఖీలను నిర్వహిస్తున్నారు. అనుమానితులను అదుపులో తీసుకుని ప్రశ్నించి విడిచి పెడుతన్నారు. ఈ తరుణంలో మారుమూల గ్రామాల్లో మావోలు వారోత్సవాలు నిర్వహించడంతో ఏ క్షణంలో ఎటువంటి సంఘటనలు తలెత్తుతాయోనని వారం రోజుల పాటు గిరిజనులు భయాందోళన చెందారు. వారోత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

● ఎస్టీ కమిటీని కలిసిన ఎమ్మెల్యే ఈశ్వరి



అసెంబ్లీ లెజిస్లేటివ్ ఎస్టీ కమిటీ గురువారం నుంచి విశాఖ జిల్లాలో పర్యటిస్తున్నది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాస రావును విశాఖ నగరంలో పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కలిశారు. మన్యంలోని సమస్యలపై ఆయనకు వినతిపత్రం సమర్పించారు.

-ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

● అబ్బో..! ఎంత పే...ద్ద కొబ్బరికాయలో..



పాడేరు పట్టణంలోని పెద్ద కొబ్బరికాయలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పాత బస్టాండ్‌కు సమీపంలో శ్రీనివాసరావు అనే కొబ్బరి కాయల వర్తకుడు వద్ద సాధారణ పరిమాణం కంటే... పెద్దగా ఉన్న మూడు కొబ్బరికాయలు ఆకట్టుకునేలా ఉన్నాయి. దీంతో వాటిని చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. ఈ కొబ్బరికాయలను విక్రయించకుండా ప్రదర్శనగా ఉంచుతానని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

-పాడేరు

వరి సాగులో విత్తనాల ఎంపికే కీలకం

కీటక విభాగం సహ పరిశోధకులు బాబూజినాయుడు

చింతపల్లి: వరి సాగులో విత్తనాల ఎంపికే కీలకమని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం కీటక విభాగం సహ పరిశోధకులు బాబూజినాయుడు తెలిపారు. పరిశోధన స్థానం దత్తత గ్రామం గూడెంకొత్తవీధి మండలం అసరాడలో రైతులకు వరి సాగునాట్లపై గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంత రైతులు ఇప్పటి వరకూ నాట్లు వేస్తున్న వరి రకాల్లో ఆశించిన అధిక దిగుబడులు పొందలేకపోతున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించడం జరిగిందన్నారు. ఈ మేరకు పరిశోధనలు నిర్వహించి గిరిజన ప్రాంతానికి అనుకూలమైన మేలుజాతి రకాలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రైతులు వరి నాట్లను శ్రీ పద్ధతిలో వేసుకోవాలని సూచించారు. అలాగే లేతనారును నాటుకోవాలన్నారు. ఆఖరిగా నాట్లు వేసుకునే రైతులు డ్రమ్‌సీడర్‌ను ఉపయోగించాలన్నారు. గిరిజన ప్రాంతానికి ఉద్యాన పంటల సాగు అత్యంత అనుకూలమని, వరితో పాటు లాభదాయకమైన ఉద్యాన పంటలను కూడా సాగు చేసుకోవాలని ఆయన సూచించారు. అసరాడ గ్రామ గిరిజనులకు అన్ని రకాల పంటలపై సాగు పద్ధతులు, మెలకువులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు వచ్చి వివరిస్తున్నారని చెప్పారు. అసరాగ గ్రామ గిరిజనుల వ్యవసాయ అభివృద్ధిని సాధించాలని, దీనికి పరిశోధన స్థానం నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. పొరుగు గ్రామాల రైతులు అసరాడ రైతులను ఆదర్శంగా తీసుకునే విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ పరిశోధకులు విజయలక్ష్మి పాల్గొన్నారు.



రైతులకు వరి సాగులో సలహాలు, సూచనలు అందిస్తున్న బాబూజినాయుడు

బస్టాండ్‌లో చిక్కుకున్న అంబులెన్స్

చింతపల్లి: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ట్రాఫిక్‌లో అంబులెన్స్ చిక్కుకుపోయింది. పెంటపాడు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించేందుకు స్థానిక సీహెచ్‌సీ నుంచి అంబులెన్స్ బయలుదేరింది. అదే సమయంలో పాత బస్టాండ్‌లో వాహనాలు అడ్డదిడ్డంగా నిలిపి వేయడంతో ట్రాఫిక్ జామ్ అయింది. అంబులెన్స్ సైరన్ మోగిస్తున్నప్పటికీ ప్రైవేటు వాహనాలు తప్పుకోలేదు. దీంతో సుమారు 20 నిమిషాల పాటు అంబులెన్స్ కదల్లేని పరిస్థితి ఏర్పడింది. పాత బస్టాండ్‌లో రహదారికి ఇరువైపులా ప్రైవేటు ఆటోలు, జీపులు అడ్డదిడ్డంగా నిలిపి వేస్తున్నారు. దీనికితోడు ద్విచక్ర వాహనదారులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలేదు. ఇదిలా వుండగా చింతపల్లిలో ట్రాఫిక్ నియంత్రించేందుకు ప్రత్యేక పోలీసు వ్యవస్థ అందుబాటులో లేదు. స్థానిక సివిల్ పోలీసులే ఈ ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



చింపల్లి పాత బస్టాండ్ ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్

మన్యంలో ముసురు వాతావరణం

రోజంతా చిరు జల్లులు.. జన జీవనానికి అంతరాయం



పాడేరులో వాన చినుకులకు గొడుగులు వేసుకున్న దృశ్యం

పాడేరు: బంగాళాఖాతంలో నైరుతీ ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఏజెన్సీ ప్రాంతంలో గురువారం తుఫాన్ వాతావరణం ఏర్పడింది. దీంతో గురువారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఏజెన్సీ వ్యాప్తంగా మబ్బులు కమ్ముకున్నాయి. సాయంత్రం మాత్రం చినుకులు పడడంతో జన జీవనానికి అంతరాయం కలుగుతుంది. ముసురుగా చినుకులు కురుస్తుండటంతో బయట సంచారానికి వీలుకాని పరిస్థితి ఏర్పడింది. వాన చినుకులు పడటంతో గొడుగులు వేసుకుని జనం సంచరిస్తున్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చిన ప్రజలు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏజెన్సీలో పాడేరుతో పాటు అన్ని మండలాల్లోనూ ఉపరితల ఆవర్తనం ప్రభావంతో చిరు జల్లులు పడుతున్నాయి. ప్రస్తుతం వరి నాట్లు పూర్తయిన నేపథ్యంలో కనీసం ఒక మోస్తరుగా వర్షం కురిస్తే బాగుంటుందని గిరిజన రైతులు ఆకాంక్షిస్తున్నారు.

పెదలోచలిలో పోస్టాఫీసు ప్రారంభం

జి.మాడుగుల: పోస్టాఫీసు సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ మేనేజర్ శ్రీనివాస రావు కోరారు. మండలంలోని పెదలోచలి గ్రామంలో గురువారం నూతనంగా పోస్టాఫీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ, మారుమూల పంచాయతీల్లో కూడా పోస్టాఫీసు సేవలను విస్తృతం చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా అన్ని గ్రామాల్లోనూ పోస్టాఫీసు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సేవలు అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 17 పంచాయతీల పోస్టు మాస్టర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పోస్టాఫీసు ప్రారంభిస్తున్న దృశ్యం

ఆటో ఢీ కొని ఒకరికి గాయాలు

అరకు రూరల్: ఆటో ఢీ కొన్న ఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ఉన్న ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు. గురువారం బొండాం పంచాయతీ రంపుడువలసకు చెందిన ఆటో అరకులోయకు వస్తుండగా రవ్వలగుడ సమీపంలో రోడ్డుపై ఉన్న ఓ కుక్కను తప్పించబోయి... రోడ్డు పక్కనే ఉన్న లిట్టిగుడ గ్రామానికి చెందిన కొర్రా క్రిష్ణ మూర్తి(50) అనే వ్యక్తిపై దూసుకుపోయింది. దీంతో అతడి కాళ్లు విరిగిపోవడమే కాకుండా తీవ్ర రక్తస్రావం అయ్యింది. ఆటోలో ఉన్న ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వీరందర్నీ 108లో ఏరియా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక వైద్య సేవలు అందజేశారు.

సంతబయలులో వ్యాన్ బోల్తా



జి.మాడుగుల: అతి వేగంగా వెళ్తూ అదుపు తప్పడంతో సంతబయలు వద్ద వ్యాన్ బోల్తా కొట్టింది. అయితే ఎవ్వరికీ ఎటువంటి గాయాలు కాలేదు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వంతాల పంచాయతీ పినలోచలి రోడ్డు పనుల కోసం గ్రావెల్ లోడుతో వెళ్లింది. తిరుగు ప్రయాణంలో జి.మాడుగుల సమీపంలోని సంతబయలు వద్ద వచ్చేసరికి వాహనం అదుపు తప్పి బోల్తా కొట్టింది. అయితే వ్యాన్‌లో డ్రైవర్, క్లీనర్‌లే ఉండడం, వారికి గాయాలు కాకుండా బయట పడడంతో ఊపిరి తీసుకున్నారు.

చెట్టును ఢీకొట్టిన బొలోరో

డ్రైవర్‌కు గాయాలు

గూడెంకొత్తవీధి: మండలంలోని రింతాడ మలుపు వద్ద ఆర్‌వీ నగర్ శాంతి సాధన పాఠశాలకు చెందిన బొలోరో వాహనం అదుపుతప్పి భారీ వృక్షానికి ఢీకొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ స్వల్పంగా గాయపడగా వాహనం ముందుభాగం నుజ్జయిపోయింది. వివరాల్లోకి వెలితే ఆర్‌వీ నగర్ శాంతి సాధన పాఠశాల ఫాదర్ వాహనంతో డ్రైవర్ శ్రీనివాస్ ఒక్కడే గురువారం మధ్యాహ్నం చింతపల్లి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో రింతాడ మలుపు వద్ద వాహనం అదుపు తప్పి రోడ్డుకు పక్కనున్న భారీ వృక్షానికి ఢీకొంది. దీంతో గాయపడ్డ డ్రైవర్‌ను సీహెచ్‌సీకి తరలించారు. డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని వైద్యులు తెలిపారు.

చిన్నారులకు టీకా వేయించాలి

గూడెంకొత్తవీధి: రుబెల్లా-మీజిల్స్ టీకాను చిన్నారులందరికీ వేయించాలని పెదవలస హెచ్‌వో శ్రీనివాస్ సూచించారు. గురువారం అసరాడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు టీకాలు వేశారు. ఈ సందర్భంగా హెచ్‌వో మాట్లాడుతూ, ఈ టీకా వేసుకోవడం వల్ల తట్టు, రుబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చునన్నారు. విద్యార్థులందరూ ఈ టీకా వేయించుకోవాలన్నారు. నెలాఖరు వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు.

మాడుగుల ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-224233
ఎంపీడీఓ	9000 01928
తహసీల్దార్	88977 01286

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	దర్శకుడు
శ్రీసాయిలక్ష్మి	గౌతమ్‌నంద
సాయిలక్ష్మి(ఏసీ)	ఫిదా
పూర్ణ	నక్షత్రం

నూకరత్నం మృతిపై సమగ్ర విచారణ : సీపీఎం డిమాండ్

చీడికాడ: కోనాం గురుకులం ఇంటర్ విద్యార్థిని నూకరత్నం మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.వెంకన్న, మండల నాయకులు రొంగలి దేముడునాయుడు, కేవీపీఎస్ జిల్లా నాయకుడు కె.అప్పారావు గురువారం కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్, హెల్త్ టీచర్‌తో మాట్లాడారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థినులను పరామర్శించారు. కళాశాల ఆవరణను పరిశీలించారు. బాత్‌రూమ్‌లు సక్రమంగా లేకపోవడం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం గమనించారు. ఈ కారణాల వల్లే విద్యార్థినులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. నూకరత్నం మలేరియా, పచ్చకామెర్లతో మృతి చెందినా అధికారులు ఇప్పటికీ పట్టించుకోకపోవడం శోచనీయమని, ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి నూకరత్నం మృతి చెందినట్లు తనకు తెలియదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. విద్యార్థిని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

అలాగే గత నాలుగేళ్లలో కోనాం గురుకులంలో పర్మినెంట్ ఉద్యోగులు చేసిన తప్పులకు చిరు ఉద్యోగులు బలి అవుతున్నారని వెంకన్న తెలిపారు. 2014లో ఏసీబీ దాడులు నిర్వహిస్తే అప్పటి కేర్‌టేకర్‌గా ఉన్న రామలక్ష్మిని ఉద్యోగం నుంయి తొలగించగా, 2015లో కూరగాయల టెండర్‌లో రేట్లు మార్పిడిలో పాఠశాలలో పనిచేస్తున్న రికార్డు అసిస్టెంట్‌నిను తొలగించారన్నారు. 2016లో గురుకుల పాఠశాల నుంచి నాలుగు బస్తాల బియ్యం తరలింపు కేసులో అప్పటి కేర్‌టేకర్ శ్రీలక్ష్మి, పాఠశాల నైట్ వాచ్‌మెన్, విద్యుత్ ఆపరేటర్‌లను ప్రభుత్వం తొలగించిందన్నారు. పెద్ద ఉద్యోగులు చెప్పిన పనులు చేయకపోతే ఇబ్బందులు ఎదురవుతాయన్న ఉద్దేశంతో ఇష్టం లేకపోయినా బాధ్యతలు తీసుకున్నారన్నారు. ఈ మూడింటికి కారకులైన పెద్ద ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



కోనాం గురుకులం ప్రిన్సిపాల్ లక్ష్మీదేవితో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు వెంకన్న

2018 డిసెంబర్ నాటికి బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా విశాఖ

పర్యావరణ నిపుణుడు డాక్టర్ సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

చీడికాడ: 2018 డిసెంబర్‌కల్లా బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా విశాఖను మార్చేందుకు అందరూ ప్రయత్నించాలని పర్యావరణ నిపుణులు డాక్టర్ పి.సత్యనారాయణ కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో స్వచ్ఛదూత్‌లు సాక్షరభారత్ కోఆర్డినేటర్లు, పంచాయతీ కార్యదర్శులతో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఐఎస్‌ఎల్ నిర్మాణాలపై ఈ నెల 8 లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో ఎవరెవరు మరుగుదొడ్లు నిర్మించారు, లేని వారు ఎప్పటిలోగా నిర్మిస్తారో సర్వే నివేదికలో పొందుపర్చాలన్నారు. బహిరంగ మలవిసర్జన వల్ల వచ్చే నష్టాలు, వ్యాధులు గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈవోపీఆర్‌డీ బి.చైతన్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి.కనకమ్మ పాల్గొన్నారు.

వరలక్ష్మి పూజకు సన్నాహాలు

మాడుగుల: మండల కేంద్రం మాడుగులలో శ్రావణమాసం పూజలు నిర్వహించేందుకు మహిళలు సన్నద్ధమవుతున్నారు. ఆలయాలతోపాటు గృహాల్లో లక్ష్మీదేవి పూజలు నిర్వహించేందుకు పూజాసామగ్రి, పండ్లు, పూలు, బంగారు వస్తువులు కొనుగోలు చేశారు. దీంతో పండ్లు, కూరగాయల దుకాణాల వద్ద రద్దీ నెలకొంది.

కె.కోటపాడులో....

కె.కోటపాడు: శ్రావణమాసం రెండో శుక్రవారాన్ని పురస్కరించుకొని వరలక్ష్మీదేవి పూజ నిర్వహించేందుకు మహిళలు పండ్లు, పూలు, పూజాసామగ్రి కొనుగోలు చేసేందుకు గురువారం అధిక సంఖ్యలో మండల కేంద్రానికి తరలివచ్చారు. దీంతో కె.కోటపాడు మూడురోడ్ల కూడలిలో సందడి నెలకొంది. పూలు, పండ్లు, కిరాణా, వస్త్ర దుకాణాలు రద్దీగా కనిపించాయి. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి మహిళలు అధికంగా తరలి రావడంతో మండల కేంద్రంలో శ్రావణమాసం సందడి నెలకొంది. కాగా పూలు, పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి. బంతి, చేమంతి పూలను రెట్టింపు ధరలకు విక్రయించారు. అలాగే కొబ్బరికాయలు, అరటిపండ్ల ధరలను కూడా విపరీతంగా పెంచి అమ్మారు.

మద్యం సేవించి ఆటోలు నడిపితే కేసులు

చీడికాడ: మద్యం సేవించి ఆటోలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ ఎం.శిరీష్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని కోనాంలో గురువారం ఆటో కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని, మద్యం సేవించి నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. ప్రతి ఒక్కరి దగ్గరా రికార్డులు, లైసెన్స్‌లు తప్పనిసరిగా ఉండాలని, మైనర్లకు ఆటోలను ఇవ్వరాదని సూచించారు. ఆయన వెంట ఏఎస్‌ఐ జి.నాగేశ్వరరావు తదితరులున్నారు.

వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేత తగదు : సీపీఎం

చీడికాడ: వంటగ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై గురువారం కోనాంలో సీపీఎం ఆధ్వర్యంలో పలువురు గిరిజనులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు డి.వెంకన్న మాట్లాడుతూ పేదలకు అందిస్తున్న వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేయడం శోచనీయమన్నారు. ఇప్పటికే పంచదార, కిరోసిన్‌పై సబ్సిడీ ఎత్తివేశారని, ఇలా పేదలకు అందించే పథకాలపై సబ్సిడీ ఎత్తివేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శులు రొంగలి దేముడునాయుడు, కె.అప్పారావు, కోనాం సంఘం నాయకులు చలుగు శ్రీను, చిన్నంనాయుడు, చలుగు తమ్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.



కోనాంలో ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

చంద్రన్న బీమా నగదు పంపిణీ

దేవరాపల్లి: స్థానిక అంబేద్కర్ కాలనీకి చెందిన ఉల్లి సన్నిబాబు (55) బుధవారం మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యులకు కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా కింద రూ.5వేలు నగదును ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు గురువారం అందజేశారు. ప్రభుత్వం నుంచి ప్రమాద బీమా కింద రూ.5లక్షలు మంజూరు కాగా దహన సంస్కరణల కోసం అతని భార్య రాజేశ్వరికి ఎంపీపీ భాస్కరరావు నగదును అందజేశారు. అలాగే ప్రభుత్వం నుంచి అందవలసిన సహాయం కూడా తక్షణమే అందించడానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. సన్నిబాబు కుటుంబాన్ని మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాలిబాబు, అప్పల నర్సమ్మ, శ్రీను, వెంకటలక్ష్మి ఉన్నారు.



ప్రధాన పైప్‌లైన్‌కు మరమ్మతు పనులు

మాడుగుల: మండల కేంద్రం మాడుగులలో వీధి కుళాయిలకు నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్‌లు మరమ్మతులకు గురైంది. గురువారం పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో పైప్‌లైన్ మరమ్మతు పనులు నిర్వహించారు. మాడుగుల శివారు తాచేరు కాలువ వద్ద ఉన్న ఈ ప్రధాన పైప్‌లైన్ మరమ్మతులకు గురికావడంతో గురువారం ఉదయం మాడుగుల కేంద్రంలో కొళాయిల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో పంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు పూర్తి చేశారు.



మరమ్మతు పనులు జరుగుతున్న దృశ్యం

సింగంపల్లి చెరువుకు మదుముల నిర్మాణం

దేవరాపల్లి: నీరు-ప్రగతి కార్యక్రమంలో భాగంగా కాశీపురం పంచాయతీ పరిధిలో సింగంపల్లి చెరువు మదుములు, అలుగుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.9.50లక్షలు మంజూరు చేసింది. దీంతో ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి. కొన్నేళ్లుగా చెరువు, మదుములు శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షాలు వచ్చి చెరువు నిండిపోతే పంటపొలాలు ముంపునకు గురయి పంటలు నాశనమై రైతులు నష్టాలు చవిచూశారు. ఎట్టకేలకు 200 ఎకరాల ఆయకట్టు ఉన్న సింగంపల్లి చెరువు మదుములు నిర్మాణ పనులు చేపట్టడంతో రైతుల కష్టాలు తీరినట్లయింది.



మోడల్ స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్



చీడికాడ: ఒక టీకాతో రెండు ప్రాణాంతక వ్యాధులు దూరం అవుతాయని చీడికాడ ఉపసర్పంచ్ యర్రా అప్పారావు అన్నారు. మండలంలోని మంచాల మోడల్ స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణ్‌కుమార్‌జా మాట్లాడుతూ, ఐదు పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేయించామన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తంతి హీరాలాల్, సీహెచ్‌వో ప్రసాద్, పీహెచ్‌ఎన్ రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ జగన్, హెచ్‌వీలు రామలక్ష్మి, అచ్చియ్యమ్మ, విల్లూరి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం

కె.కోటపాడు: తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పీవీజీ రత్నం అన్నారు. గురువారం మండలంలోని దాలివలస, కింతాడ శివారు గొల్లలపాలెం గ్రామాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

సిట్‌కు 39 ఫిర్యాదులు

దేవరాపల్లి: మండలంలోని వివిధ గ్రామాల నుంచి 39 ఫిర్యాదులు సిట్‌కు అందాయని, సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలని ఆదేశాలు జారీ అయ్యాయని తహసీల్దార్ వైఎస్.నాగరాజు తెలిపారు. ఇప్పటికి ఎనిమిది సమస్యలపై క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసి నివేదిక అందజేశామని ఆయన తెలిపారు. మరో 20 దరఖాస్తులు విచారణలో ఉన్నాయన్నారు.

చోడవరం ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-245033
ఎంపీడీఓ	9959550097
తహసీల్దార్	8500632088

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	వాసుకి
శ్రీసాయిలక్ష్మి	గౌతమ్‌నంద
సాయిలక్ష్మి(ఏసీ)	ఫిదా
పూర్ణ	దండుపాళ్యం-2


ఎమ్మెల్యే రాజుకు జ్ఞాపికను అందజేస్తున్న ఈవో రామచంద్రమోహన్

ఎస్టీ శాసనసభ పక్ష కమిటీ ప్రతినిధులు గురువారం సింహాచలం క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆయనకు ఆలయ ఈవో కె.రామచంద్రమోహన్ స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు.
-చోడవరం


కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్న ఎమ్మెల్యే రాజు

తల్లిపాలు ఆవశ్యకతపై అంగన్‌వాడీల ర్యాలీ



రావికమతం: తల్లిపాలు పిల్లలకు సంజీవని లాంటివని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.రామలక్ష్మి అన్నారు. మండలంలోని మేడివాడ సెక్టార్ పరిధిలో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో పిల్లల్లో రోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. పిల్లలకు డబ్బా, గేదె పాలు ఇవ్వడం ఎంతమాత్రం సరికాదన్నారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ జరిపారు.

కిటకిటలాడిన పండ్లు, పూల దుకాణాలు



రావికమతం: మండల కేంద్రం లో గురువారం శ్రావణ శుక్రవారం శోభ సంతరించుకుంది. వర లక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో పూలు, పండ్ల దుకాణాలు, కిటకిటలాడాయి. మొక్కజొన్న ఒకటి రూ.పది, అరటిపండ్లు డజను రూ.40 నుంచి రూ.50 తామరపువ్వు ఒకటి ఎనిమిది నుంచి పది రూపాయలు వరకూ విక్రయించారు. ఇక బంతి, చామంతి పూలను అధిక ధరలకు అమ్మారు.

బీపీఎం కార్యాలయాలు ప్రారంభం

బుచ్చెయ్యపేట : పి.భీమవరం, కొండెంపూడి గ్రామాల్లో గురువారం బ్రాంచ్ పోస్టాఫీసు కార్యాలయాలను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్టాఫీసెస్ (ఐపీవో) సత్యనారాయణ ప్రారంభించారు. మూడు కిలోమీటర్ల పరిధిలో తపాలా సేవలుండాలన్న నిబంధన మేరకు దిబ్బిడి పోస్టల్ పరిధిలో ఉన్న పి.భీమవరం, కొండెంపూడి గ్రామాలను వేరు చేసి ఆయా గ్రామాల్లో బ్యాంచ్ పోస్టీఫీసులను ప్రారంభించామని సత్యనారాయణ తెలిపారు.

విద్యుత్ సమస్యలపై స్పందించండి : డీఈ

చోడవరం: మండలాల్లో విద్యుత్ సమస్యలపై వెంటనే సంబంధిత మండలాల అధికారులకు ఫోన్‌ద్వారా ఫిర్యాదులు చేయాలని ఈపీడీసీఎల్ నర్సీపట్నం డీఈ వైఎల్ ప్రతాప్‌కుమార్ తెలిపారు. చోడవరం పట్టణం, గాంధీ గ్రామం, అంకుపాలెం, శ్రీరాంపట్నం, గౌరీపట్నం, లక్ష్మీపురం, దామునాపల్లి, మైచర్లపాలెం, ఖండేపల్లి పంచాయతీల ప్రజలు చోడవరం టౌన్ జేఈ 9440812540కు ఫోన్ చేయాలని సూచించారు. మిగిలిన పంచాయతీల ప్రజలు రూరల్ జేఈ 7382299937కి ఫోన్ చేయాలన్నారు. దేవరాపల్లి మండల ప్రజలు దేవరాపల్లి జేఈ నెంబరు 9440812571కు, కె.కోటపాడు ప్రజలు ఆ మండల జేఈ నెంబరు 9440812341కు ఫోన్ చేయాలన్నారు.

కొట్నాపల్లిని గిరిజన పంచాయతీగా ఏర్పాటు చేయాలి

ఎస్టీ శాసనసభ కమిటీకి గిరిజనుల వినతి

రావికమతం: మండలంలోని టి.అర్జాపురం పంచాయతీ శివారు ఐదు గిరిజన గ్రామాలను కలిపి కొట్నాపల్లి పంచాయతీగా ఏర్పాటు చేయాలమి కోరుతూ ఆయా గ్రామాల గిరిజనులు గురువారం విశాఖ వచ్చిన గిరిజన సంక్షేమ శాసనసభ కమిటీని కలిసి వినతిపత్రాన్ని అందించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు ఆధ్వర్యంలో పి.కొట్నాపల్లి, డోలవానిపాలెం, కె.గదబపాలెం, రామన్నదొరపాలెం, కె.కొట్నాపల్లి గ్రామాలకు చెందిన గిరిజనులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాసనసభ కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావును కలిశారు. అర్జాపురం పంచాయతీ కేంద్రానికి ఈ ఐదు గిరిజన గ్రామాలు ఐదు కిలోమీటర్లు దూరంలో ఉన్నాయని, ఏ పనికోసం పంచాయతీ కేంద్రానికి రావాలన్నా నానా ఇబ్బందులుపడుతున్నామని వివరించారు. 2015 నుంచి 2017వరకూ పంచాయతీకి వచ్చిన జనరల్ ఫండ్ నుంచి తమ గిరిజన గ్రామాలలో ఏ అభివృద్ధీ చేయలేదన్నారు. తమ గ్రామాల్లో సీసీ రోడ్డు, కాలువలు నిర్మించలేదన్నారు. ఈ ఐదు గ్రామాలను కొట్నాపల్లి కేంద్రంగా ఒక పంచాయతీని ఏర్పాటు చేయాలని, కోరారు. కమిటీ చైర్మన్‌ను కలిసినవారిలో గిరిజన సంఘం మండల కార్యదర్శి నీలాపు నాగరాజు, నాయకులు కె.కుమారి, నీలాపు సన్యాసిరావు తదితరులున్నారు.


ఎస్టీ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇస్తున్న గిరిజన నాయకులు

మిరపలో తామర పురుగును నివారించాలి

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సత్తిబాబు

రావికమతం: మిరపలో తామర పురుగు బెడద అధికంగా ఉందని, దీన్ని సకాలంలో నివారించకుంటే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కృషివిజ్ఞాన కేంద్రం (కొండెంపూడి) ఉద్యానవన శాస్త్రవేత్త ఎన్.సత్తిబాబు తెలిపారు. మండలంలోని మర్రివలసలో మిరప పంటను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంటను తామరపురుగు ఆశించినట్టు గుర్తించారు. ఈ పురుగు ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చేస్తుందన్నారు. దీని వల్ల ఆకులు పైకి ముడుచుకుని పడవ ఆకారంలో కనిపిస్తాయన్నారు. ఈ పురుగు తీవ్రత ఎక్కువ ఉంటే ఆకులు, పిందెలు రాగి రంగులోకి మారిపోతాయన్నారు. ఈ పురుగు నివారణకు ఎస్పేట్ పొడి మందును ఒక లీటరు నీటిలో 1.5 గ్రాములుగాని, ఫిప్రోనిల్ 2 మిల్లీలీటర్ల మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఏడు రోజుల వ్యవధిలో రెండవ దఫాలు పిచికారీ చేయడం ద్వారా పురుగును నివారించవచ్చన్నారు. ముఖ్యంగా ఇమికాక్లోప్రిడ్ మందుతో విత్తనశుద్ధి చేసుకుంటే మిరపను చీడపీడలు ఆశించవన్నారు.


తామరపురుగు ఆశించడంతో ఆకులు ముడతలు పడిన దృశ్యం

కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుపై గ్రామసభ

హాజరైన అనకాపల్లి ఆర్డీవో సూర్యకళ

బుచ్చెయ్యపేట : కొండెంపూడిలో గురువారం గ్రామ సర్పంచ్ అదట్రావు సత్యనారాయణమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో అనకాపల్లి ఆర్డీవో సూర్యకళ పాల్గొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటులో భాగంగా సేకరించిన 50 ఎకరాలకు చెందిన 50 మంది భూ నిర్వాసితుల జాబితాను తహసీల్దార్ కేవీవీ శివ సభకు చదివి వినిపించారు. తన తండ్రి నమ్మయ్యకి 35 సంవత్సరాల క్రితం 3.7ఎకరాలకి డిఫారమ్ పట్టాలు మంజూరు కాగా 2.8 ఎకరాలను జాబితాలో చేర్చడంపై ఆది సత్యనారాయణ అభ్యంతరం తెలిపారు. సత్యనారాయణ నిబంధలకి విరుద్ధంగా గ్రామానికి చెందిన ఆది నారాయణమూర్తికి 0.90 సెంట్లు భూమిని అమ్మినట్టు రుజువు కావడంతో ఆది సత్యనారాయణ కుటుంబీకుల పేర్లపై 2.8 ఎకరాలను పేర్కొన్నామని తహసీల్దార్ శివ ఆర్డీవోకు తెలిపారు. తాను సత్యనారాయణ నుంచి 0.90 సెంట్లు భూమిని కొనుగోలు చేశానని నారాయణమూర్తి కొనుగోలు పత్రాలను ఆర్డీవోకు చూపించారు. భూ క్రయ విక్రయాలను గ్రామసభలో పలువురు నిర్ధారించడంతో సత్యనారాయణ అభ్యంతరాన్ని ఆర్డీవో తోసిపుచ్చారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యకళ

రక్తదాన శిబిరాన్ని విజయవంతంచేయాలి

బుచ్చెయ్యపేట : అమ్మ హెల్పింగ్ హార్ట్స్ ఈ నెల 15న వడ్డాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని విద్యార్థులు విజయవంతం చేయాలని ఎస్ఐ కృష్ణారావు కోరారు. ఆయన గురువారం వడ్డాది కళాశాలలో అమ్మ హెల్పింగ్ హార్ట్స్ నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంపై విద్యార్థులు తమ గ్రామాల్లో ప్రచారం చేయాలని కోరారు. ఏఎస్ఐ అప్పారావు, సంస్థ ప్రతినిధులు నాళం రమేష్, దొండా నారాయణమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయినికి సత్కారం

చోడవరం : మండలంలోని గంధవరం మండల పరిషత్ పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయిని జీవీ నాగమణిని గురువారం స్థానికులు ఘనంగా సత్కరించారు, ఉపాధ్యాయిని పనితీరును ఈ సందర్భంగా ప్రశంసించారు. ఎంపీటీసీ సభ్యురాలు మొల్లి సత్యవతి, సర్పంచ్ పల్లా వెంకటరలక్ష్మి, మాజీ సర్పంచ్ మొల్లి రాధాకృష్ణ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మొల్లి తాతబాబు, మొల్లి ప్రసాద్, విద్యాకమిటీ చైర్మన్ దేవర అప్పలనాయుడు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

మానసికశాస్త్ర నిపుణుడు వెంకటరావు

చోడవరం: విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని మానసిక శాస్త్ర నిపుణుడు బద్రిమహంతి వెంకటరావు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయసేవాపథకం యూనిట్ ఆధ్వర్యాన ర్యాగింగ్, డ్రగ్స్ వాడకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ర్యాగింగ్ అనేది ఓ మానసిక జాఢ్యమని ఇది క్రమంగా విద్యార్థుల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తుందని హెచ్చరించారు. డాక్టర్ బండారు సత్యనారాయణ, విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. ప్రిన్సిపాల్ బి.జయ, వైస్ ప్రిన్సిపాల్ విజయబాబు, అధ్యాపకులు శ్రీనివాసరావు, అర్జున అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
నర్సీపట్నం
విశాఖపట్నం । శుక్రవారం 4 ఆగస్టు 2017
నర్సీపట్నం । గొలుగొండ । నాతవరం । మాకవరపాలెం

ఎంపీడీవోల ఫోన్ నంబర్లు

నర్సీపట్నం	9849900151
గొలుగొండ	9000013921
నాతవరం	9000013925
మాకవరపాలెం	9000013920

శ్రీకన్య - ఫిదా
కన్య - దర్శకుడు
కన్యమినీ - వశం
సాయిశ్రీకన్య - ఇదేమి! దెయ్యం
రాజుమూవీమ్యాక్స్ - నక్షత్రం
బంగార్రాజు - గౌతమ్‌నందా

తూటిపాలలో స్వచ్ఛభారత్



తూటిపాలలో మొక్కలను తొలగిస్తు్న స్థానికులు

మాకవరపాలెం:
మండలంలోని తూటిపాలలో గురువారం స్వచ్ఛభారత్‌ను స్థానికులు పాటించారు. గ్రామంలోని చెత్త, మొక్కలను తొలగించారు. ఉపాధి సిబ్బంది గ్రామంలో ఉన్న వీధి రోడ్లను పూర్తిగా తుడిచి వేశారు. నెలకు ఒక్కసారి గ్రామాల్లో ఉన్న రోడ్డును శుభ్రం చేస్తే ఎటువంటి రోగాలు ప్రబలవని, అందువల్లే చెత్తను, మొక్కలను తొలగించామని స్థానికులు తెలిపారు.

చురుగ్గా నాయుడుపాలెం రోడ్డు పనులు



ఎక్స్‌కవేటర్‌తో చేస్తున్న రోడ్డు పనులు

నాతవరం:
రూ.కోటి 50లక్షలతో నాయుడుపాలెం రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. రెండు దశాబ్దాల నుంచి నాయుడుపాలెం రోడ్డు అధ్వానంగా ఉండడంతో నాతవరం రావడానికి ప్రయాణికులకు ఇబ్బంది పడేవారు. మన్యపుటర్ల రోడ్డు నుంచి ప్రయాణికులు నాతవరం వచ్చేవారు. ప్రస్తుతం నాయుడుపాలెం రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే కేవలం ఆరు కిలోమీటర్లు ప్రయాణించి నాతవరం చేరుకోవచ్చునని నాయుడుపాలెం వాసులు చెబుతున్నారు.

బదిలీ అయిన టీచర్లకు సత్కారం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

నర్సీపట్నం రూరల్:
పట్టణంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులు సీహెచ్ శంకరరావు, బీవీ రమణలను విద్యాకమిటీ ఛైర్మన్ తుంపాల నూకరత్నం, హెచ్‌ఎం కుమార్, బాబులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం కుమార్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించిన ఉపాధ్యాయులను ప్రతి విద్యార్థిని గుర్తించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రావణ సందడి

వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని నర్సీపట్నంలోని పలు దుకాణాలు గురువారం మహిళలతో కిటకిటలాడాయి. శుక్రవారం జరగనున్న వరలక్ష్మి వ్రతానికి మహిళలు పూజా సామగ్రిని కొనుగోలు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.



శ్రీకన్య జంక్షన్‌లో పువ్వులు, సామగ్రిని కొనుగోలు చేస్తున్న మహిళలు



అబిడ్‌సెంటర్‌లో దుకాణాల వద్ద రద్దీ

భారీ వర్షంతో సేదదీరిన జనం

నర్సీపట్నం రూరల్: మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. నర్సీపట్నం, పెదబొడ్డేపల్లి, చెట్టుపల్లి, ఒ.ఎల్.పురం, గురందొరపాలెం, గబ్బాడ, నీలంపేట, వేములపూడి, తదితర గ్రామాల్లో వర్షం కురిసింది. నాలుగైదురోజులుగా తీవ్రమైన ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు వర్షానికి కొంత సేదతీరారు. పలు ప్రాంతాల్లో ఎండుతున్న వరి నారుమడులకు ఈ వర్షంతో కొంత ఉపశమనం కలుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా అరటి, చెరకు, సరుగుడు తోటలకు ఈ వర్షం కొంత మేలు చేస్తుందని రైతులు అంటున్నారు. నర్సీపట్నం పట్టణంలోని పాల్‌ఘాట్ జంక్షన్, పెదబొడ్డేపల్లి, మున్సిపల్ కార్యాలయ సమీపంలో లోతట్టు ప్రాంతాలన్నీ బురదమయం అయ్యాయి. వాహనచోదకులు, పాదచారులు రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.

వర్షంతో రైతుల హర్షం

నాతవరం: మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. నాతవరంతోపాటు పలు గ్రామాల్లో వర్షం పడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వర్షానికి స్థానిక పాఠశాల ఆవరణ జలమయం అయ్యింది. ఎండిపోతున్న వరినారు మడులకు ఈ వర్షం ఊపిరిపోసిందని రైతులు తెలిపారు. ప్రస్తుతం వేస్తున్న వరినాట్లుకు నారు దొరికిందన్నారు.



నర్సీపట్నంలో వర్షం కురుస్తున్న దృశ్యం



జలమయమైన తాండవ ప్రభుత్వ హైస్కూల్ ఆవరణ

నత్తనడకన తాగునీటి పైపులైన్ పనులు

కృష్ణాదేవిపేట:
ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో ఏడాది నుంచి చేస్తున్న ఇంటింటి పైపులైన్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందడం లేదు.కుమ్మరికాలనీ, బీసీకాలనీ, తదితర వీధుల్లో పైపులైన్ల కోసం తీసిన గోతులు పూర్తి స్థాయిలో పూడ్చకపోగా, కొన్నిచోట్ల జాయింట్లు చేయలేదు. దీంతో పగలు,రాత్రులు తేడా లేకుండా ప్రజలు ఆ గోతుల్లో పడుతున్నారు. ఈ సమస్యపై పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఏఎల్‌పురం పైపులైన్ కోసం తీసిన గొయ్యిలు

శిథిలావస్థకు చోద్యం సొసైటీ భవనం



శిథిలావస్థకు చేరిన చోద్యం సొసైటీ భవనం

గొలుగొండ:
చోద్యం సొసైటీ భవనం శిథిలావస్థకు చేరడంతో అధికారులు విధులు నిర్వహించడానికి అనేక అవస్థలు పడుతున్నారు. అప్పట్లో రికార్డులు కాలిపోవడంతో మండల కేంద్రానికి సొసైటీని తరలించి, ట్రెజరీ కోసం నిర్మించిన భవనంలో ఏర్పాటు చేశారు. ఆ భవనం శిథిలావస్థకు చేరడంతో సిబ్బంది పనిచేసేందుకు భయపడుతున్నారు. నూతన భవనం నిర్మాణానికి నిధులు ఉన్నప్పటికీ స్థలం లేకపోవడంతో పనులు ప్రారంభించలేదు. చోద్యం సొసైటీ భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులు, పాలకులను సొసైటీ సభ్యులు కోరుతున్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి సంప్రదించండి

నర్సీపట్నం:
స్థానిక విద్యుత్ డివిజన్‌లో వినియోగదారులు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని ఈపీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ వైఎల్ ప్రతాప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నర్సీపట్నం టౌన్ పరిధిలో విద్యుత్ సమస్యలకు సంబంధించి అసిస్టెంట్ ఇంజనీర్ పి.నాగేశ్వరరావును 9440812547 నంబర్‌లోనూ, నర్సీపట్నం రూరల్ సెక్షన్ పరిధిలోని సమస్యలకు అసిస్టెంట్ ఇంజనీర్ వి.శ్రీనివాసరావును 9440817648 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఇతర సమస్యలకు సహాయ డివిజనల్ ఇంజనీర్ పి.సత్యనారాయణను 9440812509 నంబర్‌లోనూ, డివిజనల్ ఇంజనీర్ వై.ఎల్.ప్రతాప్‌కుమార్‌ను 9491049790 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

పాయకరావుపేట మండలం ఫోన్ నెంబర్లు

పాయకరావుపేట పోలీస్ స్టేషన్	: 08854 254044
ఎంపీడీవో కార్యాలయం	: 9441953611
తహసీల్దార్ కార్యాలయం	: 9441836336
వెలుగు ఏపీఎం	: 9866074067

సినిమా గైడ్

గౌతమ్ : నిన్ను కోరి
సూర్యమహల్ : వాసుకి
సాయిమహల్ : గౌతమ్‌నంద
లక్ష్మీ (ఏసీ) : ఫిదా

అడుగడుగునా గోతులే

- అధ్వానంగా నక్కపల్లి ఉపమాక రోడ్డు
- కిలో మీటరు వరకు పూర్తిగా పాడైన రహదారి
- వర్షాలకు మరింత చిత్తడి
- పది గ్రామాల ప్రజలకు నిత్యం ఇబ్బందులు
- మరమ్మతులపై దృష్టిసారించని అధికారులు



గోతులతో ఉన్న ఉపమాక- నక్కపల్లి ప్రధాన రహదారి



ఉపమాక ఆలయ వద్ద ఉన్న రోడ్డుపై మేట వేసిన ఇసుక

నక్కపల్లి : నక్కపల్లి నుంచి ఉపమాక వెళ్లే ప్రధాన రహదారి రాళ్లు తేలిపోయి అధ్వానంగా వుంది. ఈ రోడ్డు మీదుగా రాజయ్యపేట పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే ప్రసిద్ధి చెందిన ఉపమాక వెంకటేశ్వరస్వామి క్షేత్రానికి కూడా రోజూ పెద్ద సంఖ్యలో భక్తులు వెళ్తుంటారు. అయితే రోడ్డు అత్యంత దారుణంగా ఉండడంతో వారంతా రాకపోకలకు ఇబ్బంది పడుతు న్నారు. సుమారు కిలోమీటరు పొడవునా రోడ్డు అడుగడుగునా గోతులతో నిండిపోయింది. దీంతో కొద్దిపాటి వర్షం వచ్చినా..నీరు నిలిచిపోతోంది. రాజయ్యపేట, బోయపాడు, చందనాడ, బుచ్చిరాజుపేట, నల్లమట్టిపాలెం, ఎన్. నర్సాపురం, పెదతీనార్ల, చినతీనార్ల, జానకయ్యపేట సహా ఉపమాక పంచాయతీ శివారు గ్రామాల ప్రజలు ఈ రోడ్డుపైనే ప్రయాణిస్తుంటారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైకిళ్లపైన, ఆటోలు, బస్సుల్లో ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తుంటారు. రహదారి పరిధిలో పలుచోట్ల గోతులు ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా ఉపమాక ఆలయం ముఖ ద్వారానికి ఆనుకుని వున్నరోడ్డుపై ఇటీవల పెద్ద ఎత్తున ఇసుక మేట వేసింది. దీంతో ద్విచక్ర వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇసుక వుందని తెలియని వాహనచోదకులు ఆదమరిచి ప్రమాదాలకు గురవుతున్నారు. తక్షణమే పాలకులు, అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



రహదారిలో గోతులు

రోడ్డు చాలా దారుణంగా ఉంది



ఉపమాక ఆలయం ముఖద్వారం ఎదురుగా ఇసుక ఉండడంతో రోజూ ఇద్దరు ముగ్గురు బైక్‌లపై పడిపోతున్నారు. రాత్రి వేళల్లో ఇసుక వుందని తెలియక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. టీటీడీ అధికారులు కనీసం ఇసుక తొలగించే పనులు కూడా చేపట్టడం లేదు.

మానం సత్యనారాయణ, ఉపమాక

కొద్దిపాటి వర్షాలకే చిత్తడి



నక్కపల్లి నుంచి ఉపమాక వచ్చే రహదారి కొద్దిపాటి వర్షానికే చిత్తడిగా మారుతోంది. అడుగడుగునా గుంతలతో కనబడుతోంది. బైక్‌పై రాత్రి వేళల్లో వెళ్లేటప్పుడు గోతుల వద్ద అప్రమత్తంగా లేకపోతే ప్రమాదం తప్పదు. కనీసం ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోయినా భక్తులను దృష్టిలో వుంచుకుని టీటీడీ అధికారులైనా రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

గరగ ప్రవీణ్, ఉపమాక

నేడు కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు

నక్కపల్లి :మండలంలోని ఉపమాక ఆలయంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు జరగనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శ్రీనివాసా భజన సమాజం ఆధ్వర్యంలో భజన జరుగుతుందన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో ఆరోగ్యానికి రక్షణ

నక్కపల్లి : పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సిన్ ప్రవేశపెట్టిందని ఉద్దండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోడి శ్రీనివాసరావు చెప్పారు. గురువారం ఆ పాఠశాలలో 140 మంది విద్యార్థులకు గొడిచెర్ల పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ 9 నెలలు నుంచి 15 ఏళ్లలోపు వయస్సున్న పిల్లలంతాఈ టీకాలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మారుతీభాయి, రమేష్‌బాబు, నరసింహరాజు, ఎస్. సూర్య, విష్ణమ్మ, సంజీవకుమార్, సుమబిందు, పాల్గొన్నారు.

'సూర్యారావు సేవలు మరువలేం'

కోటవురట్ల : కోటవురట్ల మేజర్ పంచాయతీకి నిమ్మల సూర్యారావు చేసిన సేవలు మరువలేమని ప్రజాప్రతినిధులు కొనియాడారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సూర్యారావు చిత్రపటాన్ని సర్పంచ్ గవ్వా గోవిందరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1964 నుంచి 88 వరకు ఆయన గ్రామానికి విశేషమైన సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు పాప, జానకి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు



కోటవురట్ల : మండలంలోని సర్పా, వరహా నదుల నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాసరావు హెచ్చరించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.పంట పొలాల్లో ఇసుక నిల్వలు ఉంటే తక్షణమే వాటిని సీజ్ చేయాలని వీఆర్‌ఓలను ఆదేశించారు. అలాగే అనుమతి లేకుండా ఇసుక తవ్వకాలు నిర్వహించినా.. రవాణా చేసినా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ విషయంలో వీఆర్‌ఓలు నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పల్లెల్లో పందుల స్వైరవిహారం

- అసలే గ్రామాల్లో అంతంతమాత్రంగా పారిశుధ్యం
- వరహాల సంచారంతో మరింత అధ్వానం
- దోమల వ్యాప్తితో రోగాల బారిన ప్రజలు
- పట్టించుకోని పంచాయతీల పాలకులు

కోటవురట్ల : మండలంలోని పలు గ్రామాల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. అసలే పల్లెల్లో పారిశుధ్యం అంతంత మాత్రం... దీనికితోడు పందుల సంచారం వల్ల పరిసరాలు మరింత పాడవుతున్నాయి. డ్రైనేజీలు, చెత్త ఉన్న చోట చిందరవందర చేయడం వల్ల దోమల వ్యాప్తి అధికమవుతోంది. కోటవురట్ల పంచాయతీ పరిధిలోని రాట్నాపాలెం గెడ్డలో గ్రామస్థులు బహిరంగ మల విసర్జన చేస్తుండడంతో పందులు రోడ్డుపై చేరుతున్నాయి. దీని వల్ల వాహనచోదకులు రాకపోకలు చేయలేకపోతున్నారు. కొన్నిసార్లు పందులను ఢీకొని గాయాలపాలవుతున్నారు.కె. వెంకటాపురంగ్రామంలోని ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేం ద్రం ఇంటి సమీపంలో పందులు పెంచడం వల్ల అక్కడి పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. ముఖ్యంగా దుర్వాసనకు పిల్లలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. లింగాపురం, కైలాసపట్నం, బీకే పల్లి, తదితర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. జనావాసాలకు దూరంగా పందు లను పెంచాలని హైకోర్టు నుంచి ఉన్నతాధి కారుల వరకు పదే పదే హెచ్చరికలు జారీ చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో గ్రామీ ణులు రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



రాట్నాపాలెంలో పందులు



కె. వెంకటాపురంలో మురుగు గుంతలో పందులు

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

నక్కపల్లి/కోటవురట్ల : నక్కపల్లిలోని డీఎల్‌పురం, వేంపాడు, కొత్తూరు గ్రామాల్లో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు దశరధరాజు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యకరమని చెప్పారు. డీఎల్‌పురం సర్పంచ్ లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు లొడగల చంద్రరావు మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతులుగా వుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గింజాల వెంకటరమణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి. అపరంజిని, పాల్గొన్నారు. అలాగే కోటవురట్లలోని తడపర్తి గిరిజన గ్రామంలోనూ తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



కోటవురట్ల : తడపర్తిలో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీలు

సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ - దండుపాళ్యం-2
తులసి చిత్రమందిర్ - నిన్నుకోరి
పరమేశ్వరి - పటేల్...ఎస్ఐఆర్

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- తక్షణమే స్పందించండి
- నిర్వాసితుల కష్టాలపై దృష్టిసారించండి
- ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు
- ఉన్నతాధికారులతో సమీక్ష

ఎలమంచిలి/అచ్యుతాపురం : అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లోని నిర్వాసితుల సమస్యలపై అన్నిశాఖల అధికారులతో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు గురువారం విశాఖలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన రాంబిల్లిలోని ఎన్ఏఓబీ, అచ్యుతాపురంలోని బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) నిర్వాసితులకు రావలసిన బకాయిలు, ఇళ్ల స్థలాల కేటాయింపు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ఆ సమస్యల్ని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే అచ్యుతాపురం మండలం బ్రాండిక్స్ కర్మాగారాన్ని ఆనుకొని ఉన్న దుప్పితూరు గ్రామాన్ని అచ్యుతాపురం-మార్టూరు. రోడ్డులో ఉన్న చెరువు పక్కకి తరలించాలని గతంలో ప్రతిపాదనలు తయారు చేశామని, గ్రామాన్ని తరలించకపోవడం వల్ల ఆ గ్రామంలో



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావడం లేదన్నారు. తక్షణమే గ్రామాన్ని తరలించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. తరలింపులో చట్టపరమైన అడ్డంకులేమైనా ఉన్నాయా? ఉంటే పరిష్కార మార్గాలేమిటి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏదిఏమైనా రెండు మండలాల్లోని నిర్వాసితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.

మండలాన్ని అభివృద్ధి చేయండి

రాంబిల్లి : రాంబిల్లి మండలాన్ని మరింతగా అభివృద్ధి



ఎమ్మెల్యే రమేష్‌బాబును కలిసిన రాంబిల్లి ఎంపీపీ అనిత దంపతులు

చేయాలని ఎమ్మెల్యే రమేష్‌బాబు స్థానిక ఎంపీపీ అనితకు సూచించారు. గురువారం ఎంపీపీ దంపతులు కె. అనిత, తిరుపతిరావు విశాఖలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మంచి పాలన అందించి వారి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ధూళి రంగనాయకులు, టీడీపీ మండల నాయకులు కె. తిరుపతిరావు, లాలం తాతబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

అచ్యుతాపురం : విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు గురువులను కూడా గౌరవించాలన్నారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనది, ఈ దశలో తప్పుతోవ పడితే జీవితం నాశనమవుతందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బలరాముడు, ఉపాధ్యాయులు రాంబాబు, ప్రభాకరరావు పాల్గొన్నారు.

కిటకిటలాడిన మార్కెట్



పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

అచ్యుతాపురం : అచ్యుతాపురంలోని మార్కెట్ గురువారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. శ్రావణ శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి పూజకు కావలసిన పువ్వులు, ప్రతి,పళ్లు కొనుగోలకు మహిళలు ఎగబడ్డారు. గతంలో అచ్యుతాపురం మండలవాసులు ఇక్కడ కొనుగోలు చేసేవారు. సెజ్ ఏర్పాటు తరువాత కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు కూడా ఇక్కడే కొనుగోలు జరుపుతున్నారు. దీంతో అచ్యుతాపురం జంక్షన్ మహిళలతో కళకళలాడింది.అయితే ధరల పెరుగుదలతో మహిళలు ఇబ్బంది పడ్డారు. రెండు బంతిపూలు పది రూపాయల చొప్పున విక్రయించారు. 15 రూపాయలున్న కొబ్బరి కాయ రూ. 25లకు అమ్మారు. ఇలా అన్ని సరుకుల ధరలు రెట్టింపునకు విక్రయించారు.

పూడిమడక అభివృద్ధికి ప్రతిపాదనలు

అచ్యుతాపురం : పూడిమడక సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు తయారు చేస్తామని ఎంపీడీఓ బలరాముడు అన్నారు. గురువారం పూడిమడకలో మన గ్రామం-మన విశాఖ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ మేరుగు కొండమ్మ మాట్లాడుతూ ఉప్పు టేరు వెడల్పు చేస్తామని గతంలో హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదన్నారు. అలాగే ఉప్పు టేరు మొగ వద్ద జెట్టీ నిర్మించాలని, రెండు శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులతో పాటు పూడివడక ఉప్పు టేరు పక్క నుంచి మొగ వరకు తారురోడ్డు నిర్మించాలని చెప్పారు. దీనిపై స్పందించి ఎంపీడీఓ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సీకే దేవరాయలు, మేరుగు బాపునాయుడు,



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ బలరాముడు

గంగిరి రాజు, మేరుగు వెంకటరావు, వాసుపల్లి అప్పారావు, దాసరి శ్రీను, ఉమ్మిడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం : సీఐ

అచ్యుతాపురం : విద్యార్థులు ఇప్పటి నుంచే చట్టాల గురించి తెలుసుకోవాలని ఎలమంచిలి సీఐ కేకేవీ విజయ్‌నాథ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని క్రైట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు తప్పనిసరిగా అవగాహన అవసరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రస్తుతం కఠిన తరం చేశామని, లైసెన్సు లేకుండా వాహనం నడపడం నేరమని చెప్పారు. దీని వల్ల వాహనం నడిపిన వారితో పాటు వాహన యజమానిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే సెల్ వాడకం ఎక్కువ కావడంతో సైబర్ నేరాలు పెరిగాయని, వాటిపై కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అచ్యుతాపురం, రాంబిల్లి ఎస్ఐలు దీనబంధు, సీహెచ్ మల్లేశ్వరరావు, కుమారస్వామి, కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, ప్రిన్సిపల్ ఆడారి అప్పలనాయుడు, సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎలమంచిలి సీఐ విజయ్‌నాథ్

ఎల్ఈడీ బల్బులు పంపిణీ

మునగపాక : గణపర్తి గ్రామంలో ఆర్ఈసీఎస్ సిబ్బంది గురువారం వినియోగదారులకు ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేశారు. సర్పంచ్ కర్రి జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు మారిశెట్టి కనకరామలక్ష్మి చేతుల మీదుగా కేటగిరి-1 వినియోగదారులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు కర్రి రామనాగేశ్వరరావు, పాల సంఘం అధ్యక్షుడు కాండ్రేగుల త్రినాథ, మారిశెట్టి వెంకటరమణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

మునగపాక : చూచుకొండ పీహెచ్‌సీ పరిధిలో పాము కాట్లు ఎక్కువగా జరుగుతున్నందున వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలని మేము సైతం మన ఊరి కోసం ప్రతినిధులు డాక్టర్ ఉదయ్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు గురువారం వారు వైద్యాధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ పీఆర్‌కేఈ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై కలెక్టర్‌కి ఫిర్యాదు

అచ్యుతాపురం : భోగాపురం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జన్మభూమి కమిటీ సభ్యులు గురువారం కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 102, 32, 125లోని ప్రభుత్వ భూముల ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని, తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సర్పంచ్ పుల్లగుజ్జుల అప్పారావు, కూండ్రపు వెంకటరావు, లాలం ప్రసాద్, కె. వరలక్ష్మి, రాజాన సూర్యనారాయణ. రాజాన కొండడు, ఉన్నారు.

గిరిజన వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం

అచ్యుతాపురం : ఏజెన్సీలోని గిరిజనులకు వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం డివిజన్ కన్వీనర్ రొంగలి రాము అన్నారు. గురువారం అచ్యుతాపురంలో ఆ పార్టీ నాయకులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు విష జ్వరాలతో మృత్యువాత పడుతున్నా..ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో ప్రజా సంఘాలు గత నెల 20 నుంచి ఏజెన్సీలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు రోగులకు భోజనాలు ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. ఈ మేరకు తాము విరాళాలు సేకరించి వారికి పంపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కర్రి అప్పారావు, బుద్ద రంగారావు, కె. సోమునాయుడు, కె. అప్పలరాజు, శివాజీ, రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకి గురైన గెడ్డ పరిశీలన

అచ్యుతాపురం : భోగాపురం పంచాయతీ పరిధిలోని కొల్లివానికొంపలులో కబ్జాకు గురైన గెడ్డను అధికారులు గురువారం పరిశీలించారు. గ్రామంలో ఉన్న గెడ్డను కొందరు కబ్జా చేసి పూడ్చివేశారు.దీంతో ఏమాత్రం వర్షం పడినా నీరు ఇళ్లలోకి వెళ్తోంది. ఈ విషయమై గ్రామస్థులు అధికారులతో పాటు ఎమ్మెల్యే రమేష్‌బాబుకి ఫిర్యాదు చేయడంతో ఆర్ఐ సురేష్, సర్వేయర్లు వచ్చి విచారణ జరిపారు. గెడ్డ కబ్జాకు గురైనట్టు నిర్ధారించారు. గెడ్డను యథావిధిగా కొనసాగించకపోతే కేసులు పెడతామని ఆక్రమణదారులను హెచ్చరించారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరావు

అచ్యుతాపురం : ప్రభుత్వం తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం అనకాపల్లి డివిజన్ అధ్యక్షుడు పలివెల వెంకటరావు డిమాండ్ చేశారు. గురువారం అచ్యుతాపురంలో జరిగిన వీఆర్ఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర శాఖల్లో అవుట్ సోర్సింగ్‌లో పని చేసిన వారికి కూడా ఇటీవలే జీతాలు పెంచారని, కానీ రెవెన్యూ శాఖలో ఏళ్ల తరబడి పని చేస్తున్న తమకు మాత్రం ఇప్పటికీ జీతాలు పెంచలేదు సరికదా రూ.6500 జీతం ఇచ్చి వెట్టి చాకరీ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేవారు. తెలంగాణాలో వీఆర్ఏలకు 18 వేలు జీతం ఇస్తున్నారన్నారు. తమకు కూడా జీతాలు పెంచాలని కోరారు.

కట్టుబోలులో గోపూజ

రాంబిల్లి : మండలంలోని కట్టుబోలు కైలాశ్వేర స్వామి ఆలయంలో గురువారం గోపూజ ఘనంగా జరిగింది. ఎలమంచిలికి చెందిన మండపాడి ప్రభావతి ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుడు రామకృష్ణ ప్రత్యేక పూజలు జరిపారు. స్వామి ఆలయ పునర్నిర్మాణం నిమిత్తంఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డబ్బీరు కైలాసపతిరావు, ఆలయ కమిటీ సభ్యులు జి. ఈశ్వరరావు, కశిరెడ్డి కృష్ణ, వై. నాగేశ్వరావు, కె. రాము, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

మునగపాక : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పీఏసీఎస్ డైరెక్టర్ రాపేటి పరమేష్ అన్నారు. మూలపేటలో వెలుగు ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు గ్రామంలోని పాఠశాలల వద్ద, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జేకే బ్రదర్స్, ఆడారి బాలామణి, ఆడారి కాశీరావు, తదితరులు పాల్గొన్నారు.

చైనా వస్తువులకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

అనకాపల్లి టౌన్ : రింగు రోడ్డులోని డాక్టర్ హిమశేఖర్ డిగ్రీ కళాశాలలో గురువారం సాయంత్రం చైనా వస్తువులకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. కళాశాల కరస్పాండెంట్ కొణతాల జనార్దన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర- నిన్నుకోరి
శ్రీసత్య - వశం
రాజా - గ్రీన్‌కార్డు
షిర్డీసాయి - దర్శకుడు
పర్తిసాయి- ఫిదా
రామచంద్ర : గౌతమ్‌నంద
శ్రీసత్యనారాయణ: నక్షత్రం

కాలువల్లో కదలని మురుగు

♦ తుమ్మపాల, గవరపాలెంలలోని పలు వీధులు దుర్గంధభరితం ♦ రోడ్డుపైకి చేరుతున్న నీరు ♦ పూడికల తొలగింపులో నిర్లక్ష్యం

తుమ్మపాల : ఇక్కడి దేవాంగుల వీధి దుర్గంధభరితంగా మారింది. ఈ వీధి నుంచి శివాలయానికి వెళ్లే దారి పొడవునా కాలువలో పూడిక పేరుకుపోవడంతో రోడ్డుపైకి మురుగు చేరుతోంది. దీంతో నివాసితులంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దోమలు విపరీతంగా పెరిగిపోయాయని వాపోతున్నారు. పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు.






దేవాంగుల వీధిలో రోడ్డుపై మురుగు

గవరపాలెం : ఇక్కడి పార్కు సెంటర్ వద్ద గల బుద్దరామదాసువీధిలో మురుగు తిష్ట వేస్తోంది. ఎక్కడికక్కడ కాలువలు పూడుకుపోవడంతో రోడ్డుపైకి చేరుతోంది. దీంతో నివాసితులంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువల్లో చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించకపోవడం వల్లే తరచూ ఈ పరిస్థితి





బుద్దరామదాసువీధిలో ఎక్కడి కక్కడ నిలిచిన మురుగు

తలెత్తుతోందని వాపోతున్నారు. వర్షాలు కురిసేటపుడు తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని చెపుతున్నారు. మురుగు కారణంగా దోమలు విపరీతంగా పెరిగిపోయి రాత్రివేళల్లో కునుకు ఉండడం లేదని, దుర్వాసన భరించలేకపోతున్నామని వివరించారు. జీవీఎంసీ అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

కుక్కల దాడిలో బాలునికి గాయాలు



గాయపడ్డ కార్తీక్

కశింకోట : ఇక్కడి సత్యానగర్ కాశీభట్లవారి వీధిలో కనిశెట్టి కార్తీక్ అనే బాలుడిపై గురువారం కుక్కలు దాడి చేశాయి. దీంతో కుడికాలు ముడుకు కింద భాగానికి తీవ్రంగా గాయమైంది. గ్రామంలో అప్పుడప్పుడు ఇటువంటి సంఘటనలు జరుగుతున్నా పంచాయతీ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు



బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

కొత్తూరు : సంపతిపురంలోని ప్రభుత్వ భూముల్లో ఆర్ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులను గురువారం ఏర్పాటు చేశారు. గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 217/2లోని 22.72 ఎకరాల విస్తీర్ణంలో గల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు యత్నిస్తున్నట్టు సమాచారం అందడంతో ఈ బోర్డులను ఏర్పాటు చేశారు. వీఆర్వో సాహితీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ అభివృద్ధిపై కమిషనర్‌తో ఎమ్మెల్యే 'పీలా' భేటీ

అనకాపల్లి టౌన్ : నూకాంబిక ఆలయ అభివృద్ధి విషయమై గురువారం రాజధానిలో దేవాదాయశాఖ కమిషనర్ వైవీ అనూరాధను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కలిశారు. ఆలయ అభివృద్ధిపై, రానున్న రోజుల్లో భక్తుల సౌకర్యార్థం చేపట్టబోయే నిర్మాణాలపై కమిషనర్‌తో చర్చించినట్టు ఇక్కడి విలేకరులకు తెలిపారు. నూకాంబిక ఆలయాన్ని విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం మాదిరిగా అభివృద్ధిపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్‌కు తెలిపినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే

తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ

కొత్తూరు : అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలే బిడ్డకు అన్ని విధాలా శ్రేయస్కరమని ఐసీడీఎస్ కొత్తూరు సెక్టార్ సూపర్‌వైజర్ శ్యామల కుమారి అన్నారు. కొత్తూరు అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలంతా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ శ్యామల మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. సర్పంచ్ మేడిశెట్టి రాధ, ఎంపీటీసీ గైపూరి క్రాంతికుమార్, హెల్త్ అసిస్టెంట్ జి.గుప్తా తదితరులు పాల్గొన్నారు. సుందరయ్యపేట పంచాయతీ శివారు అచ్చియ్యపేటలో



ఈ అవగాహన ర్యాలీని సర్పంచ్ రేఖా అమ్మాజీ ప్రారంభించారు. టీడీపీ నాయకుడు రేఖా రమణమూర్తి, వార్డు సభ్యుడు గోవింద తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

కొత్తూరు : సుందరయ్యపేట పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ విశేషకృషి చేస్తున్నారని సుందరయ్యపేట టీడీపీ నాయకుడు రేఖా రమణమూర్తి అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన గ్రామ సభలో మాట్లాడారు. అచ్చియ్యపేట పాఠశాల అభివృద్ధికి చుట్టూ ప్రహరీ నిర్మించాలని మండల పరిషత్ నిధులు రెండు లక్షలు మంజూరు చేశారన్నారు. అలాగే మొండుపాలెం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అచ్చియ్యపేటలో ఐదు లక్షలతో మోటారు ఏర్పాటు చేశారన్నారు. సర్పంచ్ అమ్మాజీ, ఎంపీటీసీ రాము, గ్రామ నాయకులు నాగేశ్వరరావు, గోవింద, లక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమణమూర్తి

6న నమూనా ఇళ్ల ప్రదర్శన

అనకాపల్లి టౌన్ : ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కృషితో అనకాపల్లికి అధికంగా ఇళ్లు మంజూరయ్యాయని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఇక్కడ లబ్ధిదారులతో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. మంజూరైన ఇళ్లకు సంబంధించి రావుగోపాలరావు కళాక్షేత్రంలో నమూనా ఇళ్లను ఎమ్మెల్యే సిద్ధం చేయించారన్నారు. ఈ నెల ఆరో తేదీన వీటిని చూసేందుకు లబ్ధిదారులంతా రావాల్సిందిగా కోరారు. పార్టీ నాయకులు పెతకంశెట్టి వెంకటరావు, సాలాపు నాయుడు, వానపల్లి కోటేశ్వరరావు, చింతపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

కశింకోట రూరల్ : మండలంలోని తాళ్లపాలెం మామిడివాక గెడ్డ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ సిబ్బంది గురువారం సీజ్ చేశారు. గెడ్డ నుంచి ఇసుక లోడ్ చేసుకొని తాళ్లపాలెం గ్రామంలోకి ట్రాక్టర్ వెళ్తుండగా రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందింది. దీంతో వీఆర్వో వీఎస్ఎన్ ప్రకాశరావు వచ్చి ట్రాక్టర్‌కు సంబంధించిన రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ సీహెచ్ విజయ మాట్లాడుతూ ఇసుక తరలింపును అరికట్టేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇసుక అక్రమ రవాణాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఎంతటి వారైనా నిబంధనల ప్రకారం చర్యలు తప్పవన్నారు.



విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్



నెహ్రూచౌక్ : గాంధీనగరం ఇమ్మాన్యుయేల్ పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను గురువారం వేశారు. ఏఎస్‌డబ్ల్యూఈసీ డాక్టర్ ఎంవీ రమణ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ తులసీ, సూపర్‌వైజర్ కె.శాంతరత్నం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎల్ఈడీ బల్బుల పంపిణీ

తుమ్మపాల : ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల నాయకుడు కరణం శ్రీనివాసరావు కోరారు. తుమ్మపాల ఆర్ఈసీఎస్ సెక్షన్ పరిధిలో గల మామిడిపాలెం, ఊడేరు గ్రామాల్లో గురువారం ఎల్ఈడీ బల్బుల పంపిణీ చేసి మాట్లాడారు. సర్పంచ్ ఇంటి సూరిబాబు, ఆర్ఈసీఎస్ ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి
5
పాడేరు
విశాఖపట్నం ● శుక్రవారం 4 ఆగస్టు 2017
పాడేరు | చింతపల్లి | గూడెంకొత్తవీధి | కొయ్యూరు | జి.మాడుగుల

పుట్టిన రోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు త్వరితగతిన సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
94917 64122

ఓ ఇంటి వరండాలో పిల్లలకు పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుడు



వసతిలో వెనుకబడి

పరాయి పంచన పాఠశాల
చాలీచాలని వరండాలో నిర్వహణ
పునాదులతో నిలిచిన భవన నిర్మాణం
వర్షం పడితే చదువులకు ఆటంకం
కోట్లగరువులో ఆది నుంచీ విద్యార్థుల కష్టాలు



పునాదుల స్థాయిలో నిలిచిపోయిన భవనం ఇదే..

చదువుకోవడానికి పిల్లలు ఉన్నారు.. వారికి పాఠాలు చెప్పడానికి గురువు వస్తున్నారు.. మరి! సమస్య ఏంటి!? అనే ఆశ్చర్యంతో కూడిన ప్రశ్న మెదలవచ్చు. అన్నీ ఉన్నా.. సదరు బడికి భవనం లేకపోవడమే అసలు చిక్కు. పాఠశాల ప్రారంభం నాటి నుంచి పరాయి పంచన బోధన సాగుతుండడమే దౌర్భాగ్యం. ఇదీ కోట్లగరువులో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న దుస్థితి.

జి.మాడుగుల: మండలంలోని వంతాల పంచాయతీ పరిధిలో ఉన్న కోట్లగరువు గ్రామానికి 2009లో ప్రాథమిక పాఠశాల మంజూరైంది. తర్వాత సంవత్సరంలోని పాఠశాల నిర్వహణ కోసం భవనం మంజూరు చేశారు. దీని నిర్మాణానికి రూ.15 లక్షలు విడుదల కాగా, వెంటనే పనులు ప్రారంభించారు. ఈ నిధుల్లో రూ.3 లక్షలు వెచ్చించి శరవేగంగా పునాదులు నిర్మించారు. అక్కడితో తమ పనైపోయింద నుకున్నారో..? ఏమో..? సదరు కాంట్రాక్టర్ పత్తా లేకుండా పోయాడు. పర్యవేక్షించాల్సిన అధికారులు తమ పని కాదని చేతులు దులిపేసుకున్నారు. దీంతో పాఠశాల మంజూరైనా, భవనం లేకపోవడంతో విద్యా బోధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారులు..

చాలీచాలని వరండాలో నిర్వహణ

ఈ పాఠశాలలో ప్రస్తుతం 35 మంది చిన్నారులు చదువులు నేర్చుకుంటున్నారు. వీరికి విద్యా బోధన చేయడానికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. ప్రతి రోజూ పాఠశాలకు శ్రద్ధగా విద్యార్థులు, వారి బోధించే ఉపాధ్యాయుడు వస్తున్నారు. అయితే, భవనం లేకపోవడంతో స్థానికంగా ఓ గిరిజనుడి ఇంటి వరండాలో పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఈ వరండా 35 మంది విద్యార్థులకు ఎటుకూ చాలడం లేదు. సరికదా! ఏమాత్రం వర్షం కురిసినా కారిపోతోంది. దీంతో విద్యా బోధనకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి. సమస్యను సంబంధిత అధికారులకు గ్రామస్థులు ఎన్నిసార్లు తెలిపినా కనీసం స్పందించడం లేదు. దీంతో తమ పిల్లలకు పూర్తిస్థాయిలో ప్రాథమిక విద్య అందడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెనక్కి మళ్లిపోయిన నిధులు

ఈ పాఠశాల భవన నిర్మాణానికి మంజూరైన నిధులు వెనక్కి మళ్లిపోయాయి. నిర్దేశిత గడువులో భవనాన్ని నిర్మించకపోవడమే దీనికి కారణం. రూ.15 లక్షలు మంజూరు కాగా, అందులో రూ.3 లక్షతో పునాదులు నిర్మించారు. మిగిలిన రూ.12 లక్షలు వెనక్కి వెళ్లిపోయాయి. ఆ తర్వాత పట్టించుకునే నాథులు లేక పాఠశాల భవనం పునాదులకే పరిమితమై పోయింది.

పాఠశాల భవనం పూర్తి చేయాలి



పాఠశాల మంజూరైందని ఎంతో ఆనందపడ్డాం. అయితే ఆరంభం నుంచి భవనం లేకపోవడమే సమస్యగా మారింది. పునాదుల స్థాయిలో నిలిపోయిన భవనాన్ని పూర్తి చేసి విద్యార్థులు అందుబాటులోకి తీసుకురాలి. అలాగే వారు చదువుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి. **- కె.సీతారాం,** గ్రామస్థుడు

భవన నిర్మాణానికి కృషి చేస్తా



కోట్లగరువులో పాఠశాలకు భవనం లేకపోవడమే సమస్యే. గ్రామ ప్రజలు, సర్పంచ్ కలిసి భవన నిర్మాణం కోసం వారంతా తీర్మానం చేయాలి. దీని కోసం వారితో మాట్లాడతాం. అలాగే గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి భవన నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తాను.

-కె.నాగభూషణం, ఎంఈవో


వర్షాకాలంలో చదువులకు ఆటంకం



పాఠశాలకు భవన సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలంలో విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు ఆటంకం ఏర్పడుతున్నది. ఓ ఇంటి వరండాలో విద్యార్థులకు చదువులు చెబుతున్నాం. భారీ వర్షాలు పడితే అది కారిపోతోంది. అధికారులు స్పందించి భవన నిర్మాణం పూర్తి చేస్తే ఉపయోగంగా ఉంటుంది.

- వంతాల లక్ష్మణరావు, ఉపాధ్యాయుడు

ఆంజనేయ విగ్రహం ఆవిష్కరణ



ఆంజనేయస్వామి విగ్రహం

సీలేరు: మేజర్ పంచాయతీ కేంద్రంలోని రామాలయం కూడలిలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. రామాలయం, సాయిబాబా ఆలయాల ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో స్థానిక వ్యాపారి నక్కా మాధవరావు తన తమ్ముడు జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించి, స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైకు

గిరిజనుడికి గాయాలు

చింతపల్లి: సీలేరు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొని ద్విచక్ర వాహనదారుడు గాయపడ్డాడు. ముల్లుమెట్ట గ్రామానికి చెందిన జల్లు వెంకటరమణ (45) ద్విచక్ర వాహనంతో వస్తున్నాడు. ఐటీఐ బస్టాప్ వద్ద బస్సును తప్పిస్తుండగా, బస్సు వెనుక భాగానికి సిలిండర్ తగలడంతో కిందకు పడ్డాడు. దీంతో గాయ పడ్డ వెంకటరమణను సీహెచ్‌సీకి తీసుకురాగా, పరీక్షలు నిర్వహించిన వైద్యులు నర్సీపట్నం తరలించారు.

గిరిజన చట్టాలు పక్కాగా అమలు చేయాలి

ఎస్టీ కమిటీకి ఆదివాసీ సమాఖ్య వినతి



కమిటీ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

చింతపల్లి: ఏజెన్సీలో గిరిజన చట్టాలు పక్కాగా అమలు చేయాలని ఎస్టీ కమిటీకి వినతిపత్రం అందజేసినట్టు భారతీయ ఆదివాసీ సమాఖ్య అధ్యక్షుడు జి.రామ్‌గోపాల్ తెలిపారు. గురువారం విశాఖపట్నం వచ్చిన కమిటీ చైర్మన్ శ్రీనివాసరావును కలిసి సమస్యలు వివరించామన్నారు గిరిజన ప్రాంతాల్లో భూ బదలాయింపు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని, బినామీల సంఖ్య పెరిగిపోయిందని కమిటీకి దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఆదివాసీ చట్టాలను ఉల్లంఘిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అలాగే ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సాధారణ రోగాలతో మృతి చెందుతున్నారని, ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కోరామన్నారు. దీనికి కమిటీ చైర్మన్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు పోతురాజు బాలయ్య, డాక్టర్ టి.నరసింహారావు పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ ఉత్పత్తిదారుల సదస్సు

కొయ్యూరు: వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు చేసే రైతుల ఆర్థికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహిస్తామని వెలుగు ఏపీఎం ఈశ్వరరావు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించనున్న ఈ సదస్సుకు మండలంలోని వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ అధికారులు హాజరవుతారని చెప్పారు. రైతులంతా సదస్సుకు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా సత్యారావు

చింతపల్లి: కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా గెంజి సత్యారావు నియమితులయ్యారని డీసీసీ అధ్యక్షుడు పి.బాలరాజు తెలిపారు. అలాగే కాపు విభాగం జిల్లా అధ్యక్షుడిగా బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా సూర శ్రీనివాస్, సీలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వాసపల్లి ముత్యాలును నియమించినట్టు చెప్పారు. వారంతా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

తాజంగి రిజర్వాయర్ అభివృద్ధికి చర్యలు

చింతపల్లి: తాజంగి రిజర్వాయర్ అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ ప్రత్యేకాధికారి నవీణ్ జ్ఞానమణి తెలిపారు. తాజంగి పంచాయతీ కార్యాలయంలో గురువారం మన గ్రామం-మన విశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ సమస్యను సర్పంచ్ రామస్వామి ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకు వచ్చారు. ఆయన వెంటనే ఇరిగేషన్ డీఈ రాజేశ్వరరావుకు ఫోన్ మాట్లాడి సమస్య తెలిపారు. రిజర్వాయర్ మరమ్మతుకు రూ.20 లక్షలు మంజూరయ్యాయని, పనులు తక్షణమే ప్రారంభిస్తామని డీఈ చెప్పారన్నారు. అలాగే తాజంగిలో తాగునీటి సమస్య పరిష్కారానికి, పారిశుధ్యం మెరుగు పరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి రవి రత్నకుమార్, ఉపాధి ఏపీవో లక్ష్మీనారాయణ, పెసా సభ్యులు పాల్గొన్నారు.

బాలికకు మలేరియా

ఏరియా ఆస్పత్రిలో చికిత్స

పాడేరు రూరల్: వాతావరణంలో మార్పులతో మన్యంలో జ్వర బాధితులు పెరుగుతున్నారు. ఈ నేపథ్యంలో చిన్నారులు మలేరియా బారిన పడి అల్లాడుతున్నారు. హుకుంపేట మండలం బాకూరు గ్రామానికి చెందిన బాకూరు రవితేజ కుమార్తె చరిష్మ(4) నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడడంతో కుటుంబ సభ్యులు గురువారం ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాలికకు పరీక్షలు చేయగా మలేరియా ఉన్నట్టు తేలింది. దీంతో ఏరియా ఆస్పత్రిలో ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు.

పుట్టిన రోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు త్వరితగతిన సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
9985411644, 9985403246

ఎక్కడికక్కడ డంపింగ్... ట్రాక్టర్లలో జంపింగ్



• యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా • చోద్యం చూస్తున్న రెవెన్యూ సిబ్బంది

మాడుగుల రూరల్: మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిపోతోంది. రాత్రి పగలు తేడా లేకుండా కళ్లెదుటే ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అటు రెవెన్యూ అధికారులు, ఇటు పోలీసులు పట్టించుకోకపోవడంతో ఆరు లారీలు మూడు ట్రాక్టర్లు మాదిరిగా అక్రమ వ్యాపారం సాగుతోంది. గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది ఉన్నప్పటికీ వారి ముందు నుంచే లారీలు, ట్రాక్టర్లలో ఇసుకను తరలించుకుపోతున్నారు. ఏటిప్రవాహ సమీపాల్లోను, పంట కళ్లాల వద్ద ఇసుకను ముందుగా పోగులు వేసి ఆ తరువాత లారీలు, ట్రాక్టర్లలో తరలించుకుపోతున్నారు. వీరవిల్లి అగ్రహారం పంచాయతీ పరిధిలో ఎరుకువాడ, లక్ష్మీపురం



ట్రాక్టర్‌లో ఇసుక లోడింగ్ చేస్తున్న దృశ్యం



ఎరుకువాడ, వాడపాడు పంట కళ్లాల సమీపంలో వేసిన ఇసుక కుప్పలు

గ్రామాలు ఉన్నాయి. అలాగే ఏటి అవతల పోతనపూడి అగ్రహారం ఉంది. ఈ గ్రామాలకు ఇద్దరు వీఆర్‌వోలతో పాటు ఐదుగురు తలయారీలు ఉన్నారు. అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణా నియంత్రణ జరిగినట్లు దాఖలాలు ఉండడంలేదు. వేకువ జామున, రాత్రి వేళల్లో పంటపొలాల వద్ద డంప్ చేసిన ఇసుకను ట్రాక్టర్లు, లారీల్లో అక్రమంగా తరలించుకుపోతున్నారు. అలాగే మండలంలోని వాడపాడు పెద్దేరు ఏటిప్రవాహం నుంచి ఇసుకను ఎడ్లబళ్లపై తోలుకుని వచ్చి పంటకళ్లాల వద్ద కుప్పలు వేసి ఆనక లారీలు, ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు తహసీల్దార్ ఓ యాక్షన్ టీమ్‌ను కూడా తయారు చేశారు. వీరవల్లి అగ్రహారం, జంపెన, చింతలూరు, గొటివాడ అగ్రహారం గ్రామాల్లోని ఆయా గ్రామ వీఆర్‌వోలు, తలయారీలను కమిటీగా నియమించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని, వాహనాలను, ఇసుకను పోలీసులకు గానీ, తమకు గానీ అప్పగించాలని ఆదేశించారు. అయినప్పటికీ కమిటీ ప్రభావం అంతగా కనిపించడం లేదు. ఇసుక తరలిపోతూనే ఉంది. ఇదిలా ఉంటే రావికమతం, ఇతర మండలాల్లో పలు ప్రభుత్వ ఇరిగేషన్ పనులు కట్టడాలు నిమిత్తం ఇసుకను ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కోరడంతో అధికారులు అనుమతులిస్తున్నారు. ఇదే అదనుగా ఒక లోడు అనుమతుల మీద మరో లోడు తరలించుకుపోతున్నారన్న ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. వీటిపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అసలు అనుమతులు మేరకు ఎంత వరకు ఇసుకను తీసుకువెళుతున్నారు అనే పలు విషయాలు వెలుగులోకి వస్తాయని దీనిపై అధికారులు దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



చీడికాడ: అంకితభావంతో పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని జేబీ పురం సర్పంచ్ గొల్లవిల్లి రాజబాబు అన్నారు. మండలంలోని వరహాపురం మోడల్ స్కూల్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులు వీవీ రమణ, దొడ్డి శ్రీనివాసరావు, బి.రామారావు, కె.త్రిమూర్తులమ్మ, బి.దేముళ్లను గురువారం సర్పంచ్ రాజబాబుతోపాటు పాఠశాల విద్యాకమిటీ ఛైర్మ ధర్మిశెట్టి బాపునాయుడు, ఉపసర్పంచ్ దొడ్డి సత్తిబాబు, గ్రామ పెద్ద ధర్మిశెట్టి అప్పలనాయుడు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.

గ్రామాల్లో జోరుగా వరినాట్లు



మాడుగుల: మండలంలో వివిధ ప్రాంతాల్లో వరినాట్లు జోరుగా సాగుతున్నాయి. వేసిన నారును తీసి నాట్లు వేసేందుకు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులకు అనుకూలించాయి. దీంతో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సినేషన్



విద్యార్థినికి వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

దేవరాపల్లి: మండలంలోని మామిడిపల్లి పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ రూబెల్లా వ్యాక్సిన్ ప్రతి విద్యార్థీ తప్పనిసరిగా వేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుడు పెద్దాడ వెంకటరమణ, ఏఎన్‌ఎం ఎ.కన్నతల్లి, అంగన్‌వాడీ బోధకులు జి.జానకి, ఆర్.చినతల్లి, ఎర్రయ్యమ్మ, రొంగలి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

దేవరాపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2016-17 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ పాయింట్లు సాధించిన విద్యార్థులకు చైతన్య గొంప ఛారిటబుల్ సంస్థ గురువారం నగదు ప్రోత్సాహకాలను అందించింది. అత్యధిక మార్కులు సాధించిన రొబ్బ నందిని(9.7)కి రూ.5వేలు, 9.2 శాతం మార్కులు సాధించిన యామల టెక్కలరావు, చొక్కాకుల సాయికుమార్, సబ్బిశెట్టి త్రివేణిలకు రూ.3 వేలు చొప్పున సంస్థ అధ్యక్షుడు మహేశ్వరినాయుడు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో మత సంస్థ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. సంస్థ నిర్వాహకుల ప్రేమ్‌గణేష్, ఎంఈవో సీహెచ్. రవీంద్రబాబు, పాండురంగారావు, దుక్కా సత్తిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయమేనా?

ఏఈని నిలదీసిన మాడుగుల-ఎం.కోడూరు రైతులు

మాడుగుల: పంట పొలాలకు పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా అందక నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, ఇలా తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగించడం తగదని మాడుగుల-ఎం.కోడూరు రైతులు స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలాలకు షిఫ్ట్ పద్ధతిలో రోజుకు ఏడు గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పిన అధికారులు అందుకు విరుద్ధంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు గంటల సేపు మాత్రమే సరఫరా చేస్తున్నారని, ఇందుకు కారణమేమిటని సబ్ స్టేషన్ అధికారులను నిలదీశారు.

రాత్రి సమయాల్లో గంటసేపు సరఫరా చేయాల్సిన విద్యుత్‌ను ఆ గంట సేపు కూడా ఇవ్వకపోవడం శోచనీయమని, విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తోందోనని రాత్రంతా పొలం గట్లపై వేచి ఉండాల్సి వస్తోందని మాడుగుల రైతులు అన్నారు. తమకు



ఏఈని ప్రశ్నిస్తున్న రైతులు

కూడా నాలుగైదు రోజులుగా విద్యుత్ సరఫరా ఎందుకు అందించలేదని ఎం.కోడూరు గ్రామానికి చెందిన రైతులు ప్రశ్నించారు. దీనిపై ట్రాన్స్‌కో ఏఈ ఎల్‌బీ ప్రసాద్ రైతుల సమస్యల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తమకు పగటిపూట విద్యుత్ అందించాలని మాడుగుల రైతులు కోరగా, కోడూరు రైతులు కూడా పగటి వేళల్లోనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

తల్లిపాల ఆవశ్యకతపై ర్యాలీ



దేవరాపల్లి: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సర్పంచ్ కిలపర్తి చిన్నమ్మలు అన్నారు. స్థానిక ద్రోణంరాజు కల్యాణ మండపంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యురాలు సోమిరెడ్డి సత్యవతి, పర్యవేక్షకురాలు కేవీ స్వర్ణలత, అంగన్‌వాడీ బోధకులు రమణమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంపై విచారణ : అనకాపల్లి డీఎస్పీ రమణ

మాడుగుల: మాడుగుల మండలంలో భూ వివాదం నేపథ్యంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ జరుపుతున్నామని అనకాపల్లి డీఎస్పీ కేవీ రమణ తెలిపారు. గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.

మండలంలో తాటిపర్తి పంచాయతీ చినకూర్మనాధపురం గ్రామానికి చెందిన కాగిత రమణమ్మ తన తండ్రి నుంచి పొందిన ఐదెకరాల భూమిని కొన్నేళ్లుగా సాగు చేసుకుంటుంటే పెదకూర్మనాధపురం, ద్వారక నగరానికి చెందిన సీర సన్నెమ్మ, చొక్కాకుల రామకృష్ణ వంతల శ్రీను, సింహాద్రి, అల్లంగి ఐసన్న, చిలుకమ్మ, నెల్లూరి చిన ఈశ్వర్రావు, ఓంద్రు మచ్చమ్మ అడ్డుకోవడమే కాకుండా, కులం పురుతో దూషించినట్లు తమకు ఫిర్యాదు అందిందని ఆయన చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు కాగిత రవణమ్మ పెట్టిందని అన్నారు. సీరా సన్నెమ్మ కూడా తనపై దౌర్జన్యానికి దిగి దుస్తులు చించారని, గందారపు నూకరాజుతో పాటు మరో 14 మందిపై కేసు పెట్టిందని అన్నారు. ఈ రెండు కేసులను విచారిస్తున్నామని అన్నారు. అనంతరం గ్రామంలో విచారణ జరిపారు.



గ్రామంలో విచారణ జరుపుతున్న డీఎస్పీ రమణ

పుట్టిన రోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు త్వరితగతిన సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
9985409890


లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు కనిశెట్టి మత్స్యరాజు


సమావేశంలో పాల్గొన్న లబ్ధిదారులు

పశుగ్రాస క్షేత్రాలతో పాల దిగుబడి పెంపు

అవగాహన సదస్సులో జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యరాజు

చోడవరం: గ్రామీణప్రాంతంలో పాల ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం అమలులోకి తెచ్చిన చంద్రన్న పశుగ్రాస క్షేత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు కనిశెట్టి మత్స్యరాజు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఊరూరా పశుగ్రాస క్షేత్రాలపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ పాల దిగుబడి పెంపుతో పాటు పాడి ద్వారా రైతులు అధికాదాయం పొందేలా ప్రభుత్వం ఈ పథకానికి అంకురార్పణ చేసిందన్నారు. సొంత భూమి కలిగి ఉన్న ప్రతి రైతూ తన పొలంలో పశుగ్రాసం పెంచేందుకు అవసరమైన సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలాగే భూమి లేని రైతులకు కూడా ఈ క్షేత్రాల కోసం భూమి లీజుకు రూ.20 వేలు సాయంగా అందిస్తుందన్నారు. పచ్చగడ్డి పెంపకంతోపాటు ఆ గడ్డిని అమ్ముకునే వెసులుబాటు కూడా కల్పించిందన్నారు. రావికమతం పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ పశుగ్రాస క్షేత్రంలో రెండేళ్ల పెట్టుబడికి రూ.48 వేలు, ఏడాది పెంపకానికి రూ.18 వేలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పచ్చగడ్డి ద్వారా 30శాతం పాల దిగుబడి పెరగడంతోపాటు, పశుదాణా అవసరం ఉండదన్నారు. ప్రతి గ్రామంలో పెంచే ఈ క్షేత్రాలలో పెరిగిన గడ్డిని ఆ రైతులు సొంతానికి వాడుకోవచ్చని, లేదంటే పొరుగు రైతులకు కిలో రూపాయి ధరకు అమ్ముకునే వెసులుబాటు ఉందన్నారు. ఈ పశుగ్రాస క్షేత్రం ఏర్పాటు చేసుకోవాలనుకునే రైతులకు సొంత భూమి ఉండాలని, ప్రభుత్వ భూమి చూపించకూడదని న్నారు. ఆ భూమికి నీటి సౌకర్యం ఉండాలని సూచించారు. ఏదైతే భూమిని చూపిస్తారో అదే భూమిలో తప్పనిసరిగా గడ్డిని పెంచాలని స్పష్టం చేశారు. రైతులు పశు సంవర్ధకశాఖతో ఒప్పందం కుదుర్చుకోవాలని తెలిపారు. ఈ పథకం నిర్వహణపై సామాజిక తనిఖీ కూడా ఉంటుందన్నారు. రైతులు భూమి దున్నుకున్న తరువాత తమ శాఖ గడ్డి విత్తనాలను సరఫరా చేస్తుందన్నారు. భూమిని దున్నడానికి అవసరమయ్యే కూలి డబ్బులను ఉపాధి పథకం కింద ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక పశుసంవర్ధకశాఖ ఏడీ వి.రుషిప్రసాద్, మాజీ ఎంపీపీ గూనూరు పెదబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వెలుగు డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం కనకమ్మ, వెలుగు కో ఆర్డినేటర్ మజ్జి దేవానంద్, చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం మండలాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

986 మందికి వ్యాక్సినేషన్

రోలగుంట: పిల్లలకు తప్పనిసరిగా తల్లిదండ్రులు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలని రోలుగుంట వైద్యాధికా పి.విజయకుమారి అన్నారు. మండలంలోని నిండుగొండ, కె.నాయుడుపాలెం, అంట్లపాలెం, చెట్టుపల్లి, కంచుగుమ్మల, వెలంకాయలపాలెం, కొండపాలెం తదితర గ్రామాల్లో 536 మంది పిల్లలకు గురువాం ఈ వ్యాక్సిన్ వేశారు. బుచ్చెంపేట ఆరోగ్య కేంద్రం పరిధిలో బీబీ పట్నం. బుచ్చెంపేట పాఠశాలల్లో 450 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారి మౌనిక తెలిపారు.

ఘనంగా శ్రావణ శుక్రవారం వేడుకలు


సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

చోడవరం: పట్టణంలోని చలపతి స్కూల్‌లో గురువారం శ్రావణ శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం విశిష్టత తెలిపేలా విద్యార్థులు ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణతో చిన్నారులు వరలక్ష్మీ వ్రతం, ఇతరకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రావణ మాసం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. పాఠశాల డైరెక్టర్ మధుసూదనరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిప్సం, జింక్ పంపిణీ


జింక్, జిప్సంను పంపిణీ చేస్తున్న దృశ్యం

రోలుగుంట: వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతులకు ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు చేసిందని మండల సహాయ వ్యవసాయాధికారి కె.చిరంజీవి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కె.నాయుడుపాలెంలో రైతులకు ఉచితంగా జింక్, జిప్సం పంపిణీ చేశారు. ఈ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కొవ్వూరు, కె.నాయుడుపాలెం, కంచుగుమ్మల గ్రామాల్లో 25 ఎకరాలను ఒక యూనిట్‌గా తీసుకుని అందులో 30 మంది వరకు రైతులను సభ్యులుగా చేర్చుకుని ఈ చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. గుములూరు చంద్రమౌళి, బెల్లపు వెంకట రమణ పాల్గొన్నారు.

భూమి సర్వే ఎస్డీసీగా రమణ


రికార్డులను పరిశీలిస్తున్న రమణ

బుచ్చెయ్యపేట : మండలంలోని లింగభూపాలపుర అగ్రహారం రెవెన్యూ విలేజ్‌లో లేని 109 సర్వే నంబరుతో రికార్డులు సృష్టించిన వైనంపై విచారణ జరిపేందుకు నేవల్ బేస్ భూసేకరణ విభాగంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కలెక్టర్ బీవీ రమణను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ నియమించారు. ఆయన గురువారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి 109 సర్వే నంబరుకుసంబధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. అ క్రమంగా 109 సర్వే నెంబరుపై పట్టాదారు పాసుపుస్తకాలను మంజూరు, రెవెన్యూ రికార్డులో ఈ నంబరును చేర్చిన వారిని గుర్తించి కలెక్టరుకు నివేదిక అందజేయనున్నట్లు ఎస్డీసీ రమణ తెలిపారు. మంజూరైయిన పట్టాదారు పాసు పుస్తకా ఎల్‌బిపీ.అగ్రహారంలో భూరికార్డులో లేని 109 సర్వే నెంబరును సృష్టించి, 7.90 ఎకరాల ప్రభుత్వ భూమి అమ్మకాలపై దర్యాప్తు చేపట్టిన సిట్ అధికారుల బృందం ఎనిమిది మందిపై క్రిమినల్ కేసుల నమోదు కోసం ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజునే ఈ అక్రమానికి బాధ్యులను గుర్తించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరను నియమించడం గమనార్హం.

తాగి ఆటోలు నడిపితే కేసులు : ఎస్ఐ

బుచ్చెయ్యపేట : మద్యం సేవించి ఆటోలు నడిపి కేసులలో ఇరుక్కోవద్దని బుచ్చెయ్యపేట ఎస్ఐ బి.కృష్ణారావు ఆటో డ్రైవర్లకు హితవు పలికారు. వడ్డాది జడ్పీ హైస్కూల్ గ్రౌండ్‌లో గురువారం ఆటో డ్రైవర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ముందు సీటులో కూర్చోపెట్టరాదని అన్నారు. మైనర్లు ఆటోలు నడపరాదన్నారు. సమావేశంలో శ్రీ దుర్గామాధురీ ఆటో యూనియన్ అధ్యక్షుడు కోవెల వెంకటరమణ, కార్యదర్శి వెలుగుల నాగేశ్వరరావు, కోశాధికారి నాళం వెంకటరమణ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆసరా కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

మట్టవానిపాలెం హెచ్ఎం బాలస్వామి

రావికమతం: ఆసరా కల్పిస్తే దివ్యాంగ పిల్లలు అద్భుతాలు సృష్టించగలరని మట్టవానిపాలెం ప్రధానోపాధ్యాయుడు జి.బాలస్వామి అన్నారు. మండలంలోని మట్టవానిపాలెం పాఠశాలలో గురువారం సహిత క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులను సాధారణ విద్యార్థులతో సమ్మిళితం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. ఈఈఆర్‌టీలు మహలక్ష్మినాయుడు, జగన్నాథం, సీఆర్పీ శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పండ్లు, పూల ధరలకు రెక్కలు

బుచ్చెయ్యపేట : శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా పూలు, పండ్ల ధరలు చుక్కలనంటుతున్నాయి. ప్రభావంతో పూల, పండ్ల ధరలు చుక్కలంటాయి. పండ్ల ధరలు రెండు రెట్లు పెరగ్గా, పూల ధరలు మూడు నుంచి ఐదు రెట్లు పెరిగాయి. నాలుగు రోజుల క్రితం కిలో ద్రాక్ష రూ.80 లోబడి ఉండగా గురువారం రూ.120కి చేరింది. డజను మీడియం సైజ్ యాపిల్ ధర రూ.250కి, డజను దానిమ్మ రూ. 120 నుంచి రూ.200 వరకూ ఉండగా శుక్రవారం ఒక్కసారిగా రూ.450 నుంచి 500 వరకూ చేరాయి. కొబ్బరికాయలు, అరటి పళ్ల ధరలు సైతం పెరిగాయి. రూ.15 కొబ్బరికాయ రూ.25లు,



డజను అరటి పండ్లు రూ.25 నుంచి రూ.35కి పెరిగాయి. చామంతి పువ్వుల ధర బాగా పెరిగింది. ఒక్కో చామంతి పువ్వు రూ.6లకి అమ్ముతున్నారు. బంతి, కనకాంబరం పూల ధరలు పెరిగాయి. సంపంది పువ్వురూ.5లు, కలువ పువ్వు రూ.10లకి అమ్ముతున్నారు.


శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు -చోడవరం

పుట్టిన రోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు త్వరితగతిన సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
9985409070

జి. కోడూరులో దాహం కేకలు

నెల రోజులుగా పనిచేయని నీటి పథకం

పట్టించుకోని అధికారులు



పనిచేయని నీటి పథకం వద్ద బారులు తీసిన జనం

మాకవరపాలెం: జి.కోడూరులో నీటి పథకం నెల రోజులుగా పనిచేయడం లేదు. అయినా పంచాయతీ అధికారులు పట్టించుకోలేదు. దీంతో గ్రామస్థులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఫ్లోరైడ్ వల్ల గ్రామంలోని ఐదు తాగునీటి బోర్లు మూసివేశారు. గ్రామంలో మూడు నీటి పథకాలు ఉన్నప్పటికీ వాటిలో రెండు నీటి పథకాలు పనిచేయకుండా పోయాయి. ఉన్న ఒక్క నీటి పథకం కూడా నెల రోజులుగా పని చేయకపోవడంతో స్థానికులు కష్టాలు అన్నీఇన్నీ కావు. అధికారులకు ఫిర్యాదు చేసినా నేటికి నీటి పథకాన్ని బాగు చేయలేదని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. గ్రామంలో ఉన్న సుజల స్రవంతి పథకం వద్ద నీటిని కొనుగోలు చేసుకొని దాహాన్ని తీర్చుకుంటున్నామన్నారు. వాడకానికి వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తీసుకువస్తున్నామన్నారు. పథకాలు పనిచేయకపోవడంతో తాగునీటి బాధలు ఎక్కువ కావడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నీటి పథకానికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

సూపర్‌వైజర్ విజయలక్ష్మి



ఏఎల్‌పురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కృష్ణాదేవిపేట: పుట్టిన బిడ్డకు తల్లిపాలు వెంటనే అందించడం ఎంతో మంచిదని ఏఎల్‌పురం సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం ఏఎల్‌పురంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ఆరు నెల వరకు తల్లిపాలు ఇస్తే చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. పలువురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఎల్‌పురం ఉపసర్పంచ్ గొంప శ్రీనివాస్, అంగన్‌వాడీ కార్యకర్తలు మంగతాయారు, పోతల విజయకుమారి, భవాని, రాజకుమారి, రాజేశ్వరి పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి

నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు



గొలుగొండ: నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అడిగర్ల అప్పలనాయుడు నియమితులయ్యారు. టీడీపీ మండల అధ్యక్షుడిగా ఉన్న అప్పలనాయుడిని ఏఎంసీ చైర్మన్‌గా నియమించడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ అప్పలనాయుడు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మంత్రి అయ్యన్నపాత్రుడు సహకారంలో మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు.

నర్సీపట్నం మార్కెట్ కమిటీ అభివృద్ధికి తీసుకోనున్న చర్యలు?

జవాబు: నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి గొలుగొండకు ఈ దఫా కేటాయించడం చాలా ఆనందంగా ఉంది. పార్టీలోని కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రోడ్లు, భవనాల శాఖామంత్రి అయ్యన్నపాత్రుడు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. దానికి నిదర్శనం తనను నియమించడమే. 1984 నుంచి టీడీపీలో ఉన్నాను. రెండు దఫాలు చోద్యం సొసైటీ అధ్యక్షుడుగా, ఎంపీపీగాను, పార్టీ అధ్యక్షుడుగా పనిచేశాను.

రైతుల అభివృద్ధికి తీసుకోనున్న చర్యలు?

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మంత్రి అయ్యన్నపాత్రుడు సహకారంతో రైతుల సంక్షేమానికి కృషిచేస్తాను. రైతులు వ్యవసాయ ఉత్పత్తులు గిడ్డంగుల్లో భద్రపరిచేందుకు సౌకర్యాలు కల్పిస్తాం.

గిడ్డంగుల్లో భద్రపచిన సరుకులకు ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తారు?

గిడ్డంగుల్లో భద్రపరిచిన సరుకుల విలువకు 70శాతం రుణాలు ఆరు నెలలపాటు వడ్డీ లేకుండా మంజూరుకు కృషి చేస్తాను. రైతుబజార్ రైతులకు కార్డులు మంజూరు చేస్తాను. కూరగాయలు భద్రపరుచుకునే విధంగా షాపులు ఏర్పాటు చేస్తాం. రైతుబజారులో కూరగాయల విక్రయాలు జరిగేలా చూస్తాను.

పొలాల రోడ్లు, కల్వర్టుల అభివృద్ధికి చర్యలు ఏమిటి?

మార్కెట్ కమిటీ పరిధిలోని పొలాలకు వెళ్లే రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి చర్యలు చేపడతాం. చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం.

అంగన్‌వాడీ కేంద్రాల గుడ్లపై ఐసీడీఎస్ ముద్ర

వారానికి ఒక రంగుతో ముద్రణ... బరువు తక్కువగా ఉంటే గుడ్లు తీసుకోవద్దని పీవో ఆదేశం

నర్సీపట్నం టౌన్: అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న కోడిగుడ్లపై ఐసీడీఎస్ మార్కు ముద్రించి పంపిణీ చేస్తున్నారు. ఈ మార్కు వారానికొక రంగులో ఉంటుంది. తొలివారం పసుపు, రెండోవారం ఆకుపచ్చ, మూడోవారం నీలం, నాలుగో వారం ఎరుపు, ఐదో వారం అందించే గుడ్లపై గోధుమ రంగుతో కూడిన ముద్రణ వేసి ఉంటాయి. గుడ్లు సరఫరాలో చిన్నవి ఉండడం, నిల్వ గుడ్లు అందజేయడం, కుళ్లిన గుడ్లు రావడం వంటివి వెలుగులోకి వస్తుండడంతో వీటిని నివారించేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఒక్కో గుడ్డు 45 గ్రాముల నుంచి 50 గ్రాములలోపు ఉండాలి. ఆ మాత్రం బరువు లేకపోతే వీటిని తీసుకోరాదని అంగన్‌వాడీ కార్యకర్తలను ఐసీడీఎస్ పీవో శ్రీకళ ఆదేశించారు. నర్సీపట్నం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 232 కేంద్రాలకుగాను 3.24 లక్షల కోడిగుడ్లు సరఫరా జరుగుతున్నాయని ఆమె తెలిపారు. గుడ్లపై ముద్రణ వేస్తూ రావడంతో పక్కాగా అర్థులందరికీ అందుతాయన్నారు. గుడ్లు పక్కదారి పట్టడానికి అవకాశం ఉండదన్నారు. కేంద్రాలకు చిన్నసైజు గుడ్లు వస్తే కార్యకర్తలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.



శివపురం -2 అంగన్‌వాడీ కేంద్రానికి నీలం రంగు ముద్రణతో సరఫరా అయిన గుడ్లు

నిరుద్యోగ భృతికి రాష్ట్ర వ్యాప్త ఆందోళన

డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీవీ.శ్రీనివాసరావు

నర్సీపట్నం టౌన్: తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ఇంటికొక ఉద్యోగం, నిరుద్యోగ భృతి హామీలు అమలు చేయాలని కోరుతూ త్వరలో రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతు న్నామని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని పలు డిగ్రీ కళాశాలల విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు వివిధ శాఖల్లో ఖాళీలను భర్తీ చేసేంతవరకు పోరాటాలు సాగిస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 5న నర్సీపట్నంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు ఆర్‌వి నాయుడు, జి.లోవరాజు, రమేష్, చిన్నబ్బాయి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

శ్మశానవాటికలో ఆక్రమణల తొలగింపు

మాకవరపాలెం: రాచపల్లి శ్మశానవాటికలోని ఆక్రమణలను రెవెన్యూ అధికారులు తొలగించారు. ఆక్రమణలపై గ్రామానికి చెందిన అడిగర్ల రాంబాబు సిటిక్కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు గురువారం శ్మశానవాటికలోని ఆక్రమణలను తొలగించినట్టు తహసీల్దార్ కె.రమామణి తెలిపారు. అయితే శ్మశానవాటికలో ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని ఫిర్యాదుదారుడు రాంబాబు రెవెన్యూ అధికారులను కోరారు.

ఇసుక రవాణా చేస్తే చర్యలు

మాకవరపాలెం: అభివృద్ధి పనులకు ఇసుక కోసం ప్రస్తుతం ఎటువంటి అనుమతులు ఇవ్వడం లేదని తహసీల్దార్ కె.రమామణి తెలిపారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టు వేయాలనే ఉద్దేశంతో అభివృద్ధి పనులకు కూడా అనుమతులు ఇవ్వడం లేదన్నారు. అభివృద్ధి పనుల పేరిట అనుమతులు తీసుకొని ఇసుక వ్యాపారం చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఇసుక రవాణాపై నిఘా పెట్టినట్టు తెలిపారు. ఇందులో భాగంగానే కొండలఅగ్రహారం, మాకవరపాలెం, బయ్యవరం సర్పానది రేవుల్లో ఇసుక అక్రమ రవాణా చేయకుండా రెవెన్యూ సిబ్బంది ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు.

అడిగర్లకు ఏఎంసీ చైర్మన్ పదవిపై హర్షం

గొలుగొండ: నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అడిగర్ల అప్పలనాయుడును నియమించడం పట్ల మండలంలోని నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారంతా మంత్రి అయ్యన్నపాత్రుడికి కృతజ్ఞతలు తెలి పారు. ఏఎంసీ చైర్మన్ పదవి ఇచ్చి గొలుగొండ మండలానికి ఎనలేని గుర్తింపు తెచ్చారని జడ్పీటీసీ సభ్యులు చిటికెల తారక వేణుగోపాల్, ఎంపీపీ సుర్ల లక్ష్మీనారాయణ, సర్పంచ్‌ల సం ఘం మండల అధ్యక్షుడు సుర్ల బాబ్జీ, చోద్యం, చీడిగుమ్మల సొసైటీ అధ్యక్షుడు భీమిరెడ్డి సత్యనారాయణ, కొల్లాన కొండలరావు, సీనియర్ నాయకులు కొల్లు రాంబాబు, కొల్లు సత్తిబాబు, చిటికెల సాంబమూర్తి, లగుడు ధనాజీ, అదపురెడ్డి ప్రభాకరరావు, పెట్ల నారాయణమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మరో బ్యాంకు ఏర్పాటు చేయాలి

నాతవరం: నాతవరంలో మరో బ్యాంకును ఏర్పాటు చేయాలని అన్నివర్గాలు కోరుతున్నాయి. ప్రస్తుతం ఒక్క గ్రామీణ వికాస్‌బ్యాంకు మాత్రమే ఉందని, ఈ బ్యాంకు ఎప్పుడు రద్దీగా ఉంటుందని వినియోగదారులు వాపోతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ఎక్కువ సమయం క్యూలో నిలుచోలేక అవస్థలు పడుతున్నారు. అలాగే ఉపాధిహామీ కూలి తీసుకోవడానికి వచ్చి ఒకరోజంతా బ్యాంకులోనే పడిగాపులు కాయల్సి వస్తున్నదని కూలీలు వాపోతున్నారు.

షైన్ సిద్ధార్థ నవోదయ
క్లాసులు ప్రారంభమైనవి
10 సం॥లలో సాధించిన సీట్లు 99
హాస్టల్ వసతి కలదు
నర్సీపట్నం
M. ప్రభాకర్
9247474231

పుట్టిన రోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు త్వరితగతిన సమాచారాన్ని అందించా లంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
9985409698

ఇష్టారాజ్యంగా ఉపాధి పనులు

- పంచాయతీకి సమాచారం లేదు
- సామాజిక తనిఖీ గ్రామ సభలో సర్పంచ్ కడింపల్లి నాగేశ్వరరావు
- తక్కువ వేతనం ఇచ్చారు : కూలీల ఆవేదన



గ్రామ సభలో నిర్వహిస్తున్న అధికారులు

పాయకరావుపేట : మండలంలోని పాల్తేరు పంచాయతీలో ఇప్పటివరకు జరిగిన ఉపాధి హామీ పనులకు పంచాయతీ తీర్మానం లేకపోగా కనీసం సర్పంచ్‌కి కూడా సమాచారం లేదు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని సర్పంచ్ కడింపల్లి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలో గతేడాది జూలై 1 నుంచి ఈఏడాది మార్చి 31వ తేదీ వరకు జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ వివరాలు తెలియజేసేందుకు గురువారం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో గ్రామాభివృద్ధి కోసం చేపట్టిన పనులకు పంచాయతీ తీర్మానం లేదన్నారు. జరుగుతున్న పనులపై కనీసం సర్పంచ్‌కు సమాచారం తెలియకపోతే ఎలా అని ప్రశ్నించారు. దీనిపై పలుమార్లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందితో పాటు ఏపీఓని అడిగితే సరైన సమాధానం చెప్పకుండా పనులు చేసుకుంటూపోయారన్నారు. దీనిపై ఎంపీడీఓ, ఏపీడీ, పీడీలకు ఫిర్యాదు చేసినా ఎవరూ సమాధానం చెప్పలేదని, కనీసం విచారణ కూడా చేపట్టలేదని వాపోయారు. దీనిపై సామాజిక తనిఖీ బృందం జిల్లా రీసోర్స్ పర్సన్ బి. అప్పారావు స్పందిస్తూ.. పంచాయతీ తీర్మానం చేసిన తరువాతనే ఎస్టిమేషన్లు చేసి పనులు చేపట్టాలన్నారు. పాల్తేరు విషయంలో వచ్చిన ఆరోపణలను ఉన్నతాధికారులు మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీలో తొమ్మిది నెలల్లో రూ.9.91 లక్షలతో 31 పనులు చేపట్టారని, ఇందులో ఐదు సాగునీటి చెరువుల్లో పూడికతీత, ఫారమ్ ఫాండ్స్ 13, నాడెప్ తొట్టెలు 14తో పాటు ఒక పుంత రోడ్డును అభివృద్ధి చేసినట్టు తెలిపారు. పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించగా రెండు నాడెప్ తొట్టెలకు ప్లాస్టింగ్ లేకున్నా... బిల్లులు చేశారని, ఇద్దరి జాబ్ కార్డుపై మరో ఇద్దరు పనులు చేశారని, ఒక రైతు భూమిలో నాడెప్ తొట్టె నిర్మించాలని ఎస్టిమేషన్ వేసి వేరొకరి భూమిలో పనులు చేశారని గుర్తించామన్నారు. ఇక వంద రోజుల పని దినాలు పూర్తిచేసిన వారు 29 మంది ఆదనంగా 151 రోజులు చేయడం వల్ల వారంతా 117 రోజుల కూలీ నష్టపోయారన్నారు. అనంతరం ఉపాధి కూలీలు యజ్జల చిట్టెమ్మ, ఎం. పోలేరు, చేపల బుల్లి, వి.మారబ్బాయి తదితరులు మాట్లాడుతూ తాము వారమంతా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పనిచేసినా వారానికి రూ.400 కూడా రాలేదని వాపోయారు. దీనిపై వీఆర్పీని అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదని తెలిపారు. దీనిపై డీఆర్పీ సమాధానమిస్తూ.. విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవవరపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు డి.అప్పారావు, పంచాయతీ కార్యదర్శి రవికిరణ్, సీనియర్ మేట్ సిద్దా దొరబాబు పాల్గొన్నారు.

మార్కెట్‌కు శ్రావణ శోభ

పాయకరావుపేట/ఎస్. రాయవరం (నక్కపల్లి) : పాయకరావుపేట, ఎస్. రాయవరంలోని అడ్డురోడ్డు మార్కెట్‌లు గురువారం శ్రావణ శోభను సంతరించుకున్నాయి. శ్రావణ శుక్రవారం కావడంతో పట్టణ పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి పూజా సామగ్రి, పండ్లు, వస్త్రాలు, బంగారం కొనుగోలు చేశారు. దీంతో మెయిన్ రోడ్డు, తాండవ వంతెన, అవతల ఉన్న తునిలోని గొల్ల అప్పారావు సెంటర్‌లోని దుకాణాలు కళకళలాడాయి. ఇదే అదునుగా వ్యాపారులు పత్రి, పండ్లు, పూలతో పాటు అన్ని వస్తువుల ధరలు గతేడాది కంటే 50 శాతం వరకు పెంచేశారు. అధిక సంఖ్యలో కొనుగోలుదారులు రావడంతో తాండవ వంతెనపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.అలాగే ఎస్. రాయవరంలోని అడ్డురోడ్డు మార్కెట్ కూడా ఉదయంనుంచి సాయంత్రం వరకు కొనుగోలుదారులతో కిటకిటలాడింది. నక్కపల్లి, ఎస్.రాయవరం,కోటవురట్ల మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు అడ్డురోడ్డు వచ్చి పూజా సామగ్రితో పాటు పూలు, పండ్లు కొనుగోలు చేశారు.



అడ్డురోడ్డులో పూజా సామగ్రిని విక్రయిస్తున్న వ్యాపారులు



కిటకిటలాడిన తుని మెయిన్ రోడ్డు

2,600 మందికి సాగు ధ్రువపత్రాలు

- 41 మంది కౌలు రైతులకు రూ.14.5 లక్షల రుణాలు
- పంటల బీమాలో 150 మంది చేరిక
- ఏఓ డి.సౌజన్య

పాయకరావుపేట : పాయకరావుపేట మండలంలో ఈ ఏడాది ఖరీఫ్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకున్న 2,600 మంది కౌలు రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్టు మండల వ్యవసాయాధికారిణి డి. సౌజన్య తెలిపారు. గురువారం ఆమె ఇక్కడి వ్యవసాయ కార్యాలయంలో కౌలురైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఈ ఏడాది రెన్యువల్ చేసుకున్న వారిలో 41 మంది కౌలురైతులకు బ్యాంకుల ద్వారా రూ.14.5 లక్షలు వ్యవసాయ రుణాలు మంజూరు కాగా మిగిలిన వారికి ప్రాసెస్ జరుగుతోందన్నారు. అలాగే సాగు ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిలో 500 మందికి వ్యవసాయ రుణాల ఇవ్వాల్సి ఉండగా, బ్యాంకుల నిబంధనలు, సాగుదారుడు గతంలో బ్యాంకుల నుంచి రుణం తీసుకుని కట్టకపోవడం తదితర కారణాల వల్ల సమస్య ఏర్పడుతోందన్నారు. కనీసం వంద మంది సాగుదారులకైనా రుణాలు మంజూరయ్యేలా బ్యాంకులతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గత నెలతో గడువు ముగియగా మండలంలో 150 మంది మీ సేవ, డీడీల ద్వారా బీమా చేయించుకున్నారని తెలిపారు. బ్యాంకులో రుణాలు తీసుకునేవారికి తప్పనిసరిగాఇన్స్యూరెన్స్ చేయాల్సి ఉన్నందున బ్యాంకుల ద్వారా పంటల బీమాకి ఇంకా గడువు ఉందని తెలిపారు. ఖరీఫ్‌లో ఇప్పటివరకు 200 హెక్టార్లలో నాట్లు పడ్డాయని చెప్పారు. ప్రారంభంలో భారీగా పడిన వర్షాలు ప్రస్తుతం తగ్గడం వల్ల సాగునీరు అందుబాటులో లేక బోర్ల కింద నాట్లు జరుగుతున్నాయన్నారు. తాండవ జలాశయం నీరు వదిలితే ఈనెల రెండో వారం నుంచి ఆయకట్టు భూముల్ల నాట్లు జోరందుకుంటాయని తెలిపారు.



కౌలురైతుకు సాగు ధ్రువీకరణ పత్రం ఇస్తున్న ఏఓ



నక్కపల్లిలో పడుతున్న వర్షం

నక్కపల్లి, కోటవురట్లలో వర్షం

నక్కపల్లి/కోటవురట్ల : నక్కపల్లి, కోటవురట్ల మండలాల్లో గురువారం గంట పాటు వర్షం పడింది.ఉదయం 10 గంటల సమయంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై మబ్బులు కమ్మి వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.చెరువులు, పొలాల్లో నీరు చేరింది. ఐదు రోజులుగా ఎండలు మండిపోతుండడంతో ఇబ్బంది పడిన ప్రజలు వర్షంతో ఉపశమనం పొందారు.అలాగే ఈ వర్షం వరి ఆకుమడులు, నాట్లకు ఎంతో మేలు చేస్తుందని రైతులు చెబుతున్నారు. నక్కపల్లిలో 20 మి.మీ వర్షపాతం నమోదైంది. ఉదయం నుంచి సాయంత్రంవరకు వాతావరణం చల్లగా వుంది. దీంతో ప్రజలు ఉపశమనం పొందారు.



పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత గురువారం సింహాచలం అప్పన్నస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. స్వామిని దర్శించుక్ను అనంతరం ఆమె కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు.

- విశాఖపట్నం

విద్యుత్ సరఫరా నిలుపుదల రేపు

పాయకరావుపేట : పట్టణంలో విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వార్షిక నిర్వహణలో భాగంగా శనివారం ఐదు గంటల పాటు సరఫరా నిలిపివేయనున్నట్టుఏపీ ట్రాన్స్‌కో (ఆపరేషన్) డీఈ ఎల్. మహేంద్రనాథ్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.స్థానిక 11 కేవీ తాండవ షుగర్స్, 11 కేవీ టౌన్-1 పరిధిలోని చెట్ల కొమ్మల కటింగ్, ఇతర మెయింటెనెన్స్ కోసం ఆ రోజు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పట్టణంతో పాటు పి.ఎల్.పురం గ్రామానికి సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దృష్టికి ఉపాధి కూలీల సమస్యలు



ఎస్.రాయవరం (నక్కపల్లి) : రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ బి. రామాంజనేయులను గురువారం సాయంత్రం అమరావతిలో ఎంపీ పీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏజర్ల వినోద్‌రాజు కలిశారు. ఆయన ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిలర్‌గా పని చేస్తున్నారు. ఈ మేరకు ఉపాధి కూలీల సమస్యలు, వేతనాలు మంజూరులో జరుగుతున్న జాప్యం తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు సంబంధించి మరికొన్ని అంశాలను కమిషనర్‌కు వివరించారు.ఆయనతో పాటు కృష్ణా జిల్లాకు చెందిన ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిలర్ గురుమూర్తి ఉన్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్

కోటవురట్ల : మండలంలో 7680 మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు కె. వెంకటాపురం పీహెచ్‌సీ ఎంపీహెచ్‌వో ప్రసాద్ చెప్పారు. గురువారం పందూరు, గొట్టివాడ, ములగలలోవ, గూడుపులోవ,రామచంద్రపురం, కైలాసపట్నం, బంధ గ్రామాల్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో తరహాలో ఈ టీకాలను ఇంటింటికి తిరిగి వేయరని, సిబ్బంది ఏర్పాటు చేసిన కేంద్రాల్లో మాత్రమే వేస్తారన్నారు.ఆయనతో పాటు హెల్త్ అసిస్టెంట్ రాంబాబు, తదితరులు ఉన్నారు.

పుట్టిన రోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు త్వరితగతిన సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
9985410044


కొండకర్లలో ఎండిపోతున్న వరి నారు

చినుకు సడి లేదు!

- ఖరీఫ్ ఆరంభంలో వర్షాలు
- తరువాత ముఖం చాటేసిన వరుణుడు
- ఎండిపోతున్న వరినార్లు
- మొదలు కాని దమ్ములు
- అదును దాటిపోతుండడంతో రైతుల్లో ఆందోళన
- ఈసారి నష్టాలు తప్పవేమోనని భయం


చోడపల్లి వద్ద ఏపుగా ఎదిన గంటి చేను

అచ్యుతాపురం రూరల్/రాంబిల్లి : ఖరీఫ్ ప్రారంభంలో కరుణించిన వరుణుడు ఆ తరువాత ముఖం చాటేశాడు.నెల రోజులుగా ఒక్క చినుకు కూడా రాల్చడం లేదు. దీంతో ఎండలకు వరినారు ఎండిపోతోంది. మరో వైపు ఇప్పటివరకు దమ్ములు, నాట్లు పడకపోవడంతో ఈ సారి కూడా న(క)ష్టాలు తప్పవేమోనని రైతులు భయపడుతున్నారు. పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలో ఇప్పటికీ రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. దేశం సుభీక్షంగా ఉండాలంటే రైతు చేతికి పంట రావాలి. దీనికి వానదేవుడు కరుణ కావాలి. కానీ నెల రోజులుగా వరుణుడు కరుణించడం లేదు. దీంతో పంటలు ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. మరో నెల రోజులు ఇలాగే వర్షం పడకుంటే రైతులకు నష్టాలు తప్పవు. అచ్యుతాపురం మండలంలో రైతులు అత్యధికంగా 1175 హెక్టార్లలో చెరుకు, 694 హెక్టార్లలో వరి, 400.28 హెక్టార్లలో గంట్లు వేస్తున్నారు. ఇవి కాకుండా నువ్వులు 42.78 హెక్టార్లు, పెసలు 36.13 హెక్టార్లు, కందులు 31.86 హెక్టార్లు, మినుములు 2.39, జొన్నలు 2. 37, మొక్కజొన్న 1.8, రాగులు 1.14 హెక్టార్లులో వేస్తుంటారు. వర్షాధార పంటలు పండిస్తున్న రైతులకు నెల రోజులుగా వర్షాలు పడకపోవడంతో ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. అలాగే రాంబిల్లి మండలంలో రైతులు ఈ ఏడాది తొమ్మిది వేల ఎకరాల్లో వరినాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. గత నెల మొదటి వారంలో వర్షాలు పడడంతో మేజర్, మైనర్ శారదా నదుల్లో నీరు ప్రవహించడంతో రైతులు నారుమడులు తయారు చేసుకొని విత్తారు. కొన్ని గ్రామాల్లో నీటి సదుపాయం లేక విత్తనాలు విత్తలేదు. అధికారులు ఇప్ప టివరకు కేవలం 60 శాతం మాత్రమే నారుమళ్లు తయారు చేశారు. ఇంకా 40 శాతం మేర విత్తనాలను విత్తుకోవాల్సి ఉంది. ప్రస్తుతం మరో 20 రోజుల్లో నాట్లు వేసుకొనేందుకు అనువుగా ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. వర్షాలు సకాలంలో పడక, నదుల్లో నీరు లేక నారుమళ్లు ఎండిపోతున్నాయి. పలు చోట్ల రైతులు వాటిని కాపాడుకొనేందుకు గూడల సాయంలో కాలువల్లోని నీటిని తోడుకుంటున్నారు. ఆ అవకాశం లేని వారు బిందెలతో నీటిని తీసుకువెళ్లి ఆకుమళ్లు తడుపుతున్నారు. మరో పది రోజుల్లో నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో నారు ఎండిపోతే నాట్లు వేసేది ఎలా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైవాడ నీటిని విడుదల చేయాలని పాలకులను, అధికారులను వేడుకుంటున్నా... ఎవరూ పట్టించుకోవడం లేదు. కాగా ఈ విషయమై ఏఓ గాయత్రి 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ వర్షాలు పడక, నదుల్లో నీరు లేక గ్రామా ల్లో నాట్లు వేయలేదన్నారు. ఇప్పటికే నాట్లు ప్రారంభమై ఈ నెలాఖరు నాటికి పూర్తి కావాల్సి ఉందన్నారు. అయి తే వర్షాలు పడకపోవడంతో చాలావరకు వరి విత్తనాలు విత్త లేదని చెప్పారు.


రాజుకోడూరు వద్ద ఎండిపోతున్న నారుమడిని బిందెలతో నీరు మోసి తడుపుతున్న మహిళా రైతు

రైతులు జాగ్రత్తగా ఉండాలి



రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తే పంట ఎండిపోయే పరిస్థితి రాదు. వర్షాలు రాకపోవడం వల్ల వరి పండించే రైతులు కొంత ఇబ్బంది పడే అవకాశం ఉంది. మరో నెలరోజులు వర్షాలు పడకుండా ఉంటే రైతుల చేతికి పంట వచ్చే అవకాశం తక్కువ. కొండకర్ల ఆవలోకి నీరు రాకపోవడం వల్ల ఆయకట్టు ప్రాంతాల రైతు ఇంకా వరి నాట్లు కూడా వేయలేదు. ముఖ్యంగా నీరందని ప్రాంతాల రైతులు ఎకరాకి 10 గ్రాముల యూరియా, 10 గ్రాముల పొటాషియం చొప్పున లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయడం వల్ల నారుమడి ఎండిపోయే అవకాశాలు తక్కువగా ఉంటాయి.

రంగాచారి, వ్యవసాయాధికారి, అచ్యుతాపురం

పంట నష్టపోతానేమోనన్న భయంగా ఉంది



వర్షాలు పడకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. నాలుగు ఎకరాల్లో వరి నారు వేశారు. నీరందక ఎండిపోతున్నాయి. రోజుకు ఒకసారి వ్యవసాయ మోటారుతో నారు తడుపుతున్నా సరైన రీతిలో నీరు అందడం లేదు. ఎరువులు వేసి, దుక్కిదున్ని ఎంతో కష్టపడి పెట్టుబడి పెట్టాము. చేతికి పంటరాకపోతే చాలా నష్టపోతాము.

కట్టుమూరి వరహాలమ్మ, రైతు, కొండకర్ల

గ్యాస్ ధరల పెంపు ఉపసంహరించుకోవాలి



అచ్యుతాపురం : కేంద్ర ప్రభుత్వం ప్రతి నెల వంట గ్యాస్ ధర పెంచడాన్ని నిరసిస్తూ.. సీపీఎం నాయకులు గురువారం అచ్యుతాపురం జంక్షన్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కన్వీనర్ రొంగలి రాము మాట్లాడుతూ కార్పొరేట్ సేవలో తరిస్తున్న బీజేపీ ప్రభుత్వం పేదల పొట్ట కొడుతోంద న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడం ఎంతవరకు సబబు అన్నారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని. లేకపోతే భారీస్థాయిలో ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కె. సోమునాయుడు, చోపిపల్లి అప్పారావు, బి. రంగారావు, అప్పారావు, పాల్గొన్నారు.

దిమిలిలో పని చేయని ఈపోస్ మెషీన్లు

రాంబిల్లి : మండలంలోని దిమిలి 1, 2 రేషన్ డిపోల్లో సరుకులు సరఫరా చేసే ఈ పోస్ మెషీన్లు మూడు రోజులుగా మొరాయిస్తుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు రేషన్ డిపోల్లో నిత్యావసర సరుకులు సరఫరా చేస్తారు. అయితే ఈ గ్రామంలోని రెండు డిపోల్లో మూడు రోజులుగా ఈ పోస్ మిషన్లు మొరాయించడంతో సరుకుల కోసం వచ్చే వారు గంటలు తరబడి పడిగాపులు కాస్తున్నారు.

ఎర్రవరంలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్

ఎలమంచిలి : చిన్నారులకు ఆరోగ్య భరోసా ఇచ్చే ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని టీడీపీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీనివాస్ అన్నారు. గురువారం యర్రవరం-25 వార్డులోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా పిట్టా శ్రీను మాట్లాడుతూ చిన్నారులకు ఎంతగానో ఉపయోగపడే ఈ వ్యాక్సిన్లు ప్రతి చిన్నారికి వేసేలా తల్లిదండ్రులు కూడా వైద్య సిబ్బందికి సహకరించాలన్నారు. వ్యాక్సిన్‌లు విద్యార్థులకు వేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత సియ్యాద్రి శ్రీనివాస్. వైద్య సిబ్బంది ఎల్. వరలక్ష్మి, దుర్గాసరస్వతి, ఉపాధ్యాయులు జి. లక్ష్మీదేవి, ఎం, సీతారత్నం, ఎ. శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.


పిల్లలకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

అరబుపాలెంలో వ్యవసాయ సదస్సు

మునగపాక : ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం అనకాపల్లి , నైరా వ్యవసాయ కళాశాల శ్రీకాకుళం సంయుక్తంగా అరబుపాలెంలో నిర్వహిస్తున్న గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా అరబుపాలెం గ్రామంలో మూడు నెలల పాటు వ్యవసాయ పంటలపై శాస్త్రీయ అవగాహన కార్యక్రమం జరుగుతుందని నైరా కళాశాల విద్యార్థులు పి.వెంకటరమణ, వినోద్, రఘునాథ్, తిలక్ తెలిపారు. మూడు నెలల పాటు ఇక్కడ జరిగే కార్యక్రమంపై క్యాలెండర్ విడుదల చేశామన్నారు. వ్యవసాయ అనుభవాలు, రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటూ ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.


చెరకు పంటను పరిశీలిస్తున్న నైరా కళాశాల విద్యార్థులు



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

చైనా రాఖీలు విక్రయించొద్దంటూ ర్యాలీ

ఎలమంచిలి : చైనా రాఖీలు వాడద్దంటూ పట్టణంలో గురువారం కృష్ణ వేణి స్కూల్ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు తులసీనగర్‌లోని ఆ పాఠశాల నుంచి దిమిలి రోడ్డు జంక్షన్ వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలను అభివృద్ధి చేయండి

ఎలమంచిలి : శత శాతం ఉత్తీర్ణత సాధించి అన్ని రంగాల్లోనూ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీనివాస్ కోరారు. 13వ వార్డు కొత్తపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన అప్పారావును గురువారం ఆయన కలిసి పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. మండలంలోని అత్యధిక శాతం విద్యార్థులున్న ఈ పాఠశాల ఏటా శత శాతం ఉత్తీర్ణత సాధిస్తూ వస్తుందని,ఇదేస్ఫూర్తితో ముందుకుపోవాలని సూ చించారు. స్కూలు అభివృద్ధికి నేతలెప్పుడూ ముందుంటారని, ఉపాధ్యాయులు సక్రమంగా పని చేయాలన్నారు.

పుట్టిన రోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు త్వరితగతిన సమాచారాన్ని అందించా లంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
9985411644, 9985403246

మార్కెట్లకు శ్రావణ శోభ

అనకాపల్లి పట్టణంలోని మార్కెట్లు గురువారం కిక్కిరిసిపోయాయి. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావడంతో అవసరమైన సామగ్రి కొనుగోలుకు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఎటుచూసినా సందడి వాతావరణమే కనిపించింది. - అనకాపల్లి టౌన్



రద్దీగా ఉన్న బంగారం షాపు





వస్త్ర దుకాణంలో..



చిత్రపటాల కొనుగోలులో..



ఘనంగా సత్తమ్మతల్లి జన్మదిన వేడుకలు

గవరపాలెం : పట్టణంలోని దాసరిగెడ్డ రోడ్డులో వేంచేసిన సత్తమ్మతల్లి జన్మదినం సందర్భంగా ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, పట్టణ సీఐ సంపతిరావు విద్యాసాగర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీధర్, వైస్ ఛైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, డైరెక్టర్లు తదితరులు అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు దాడి వెంకయ్యానాయుడు మాట్లాడుతూ ఈ వేడుకల్లో భాగంగా ఈ నెల తొమ్మిదో తేదీన అమ్మవారి జాతర జరగనుందన్నారు. అనంతరం మధ్యాహ్నం పెద్దఎత్తున అన్నసమారాధన నిర్వహించారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ మంత్రి దాడి

విద్యార్థులంతా మొక్కలు నాటాలి

కొత్తూరు : విద్యార్థి దశనుంచే మొక్కలు నాటడంతో పాటు సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పట్టణ సీఐ సంపతిరావు విద్యాసాగర్ సూచించారు. కొత్తూరు పంచాయతీ శారదానగర్ 8వ వీధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. కాలుష్య నివారణకు మొక్కల పెంపకం ఒక్కటే మార్గంగా పేర్కొన్నారు. ఉపసర్పంచ్ బీశెట్టి సత్యవతి, గ్రామ నాయకుడు బీశెట్టి జగన్, శివ, నాగేశ్వరరావు, రాజు, శ్రీను పాల్గొన్నారు.



శారదానగర్‌లో మొక్కలు నాటుతున్న సీఐ విద్యాసాగర్



కేఎన్ఆర్ పేట పాఠశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

అనకాపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

అనకాపల్లి రూరల్ : పర్యావరణ పరిరక్షణకు అంతా మొక్కలు నాటాలని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.జగదీశ్వరరావు కోరారు. అనకాపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కొత్తూరునర్సింగరావుపేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం మొక్కలు నాటారు. అలాగే కొండకొప్పాక జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించారు. అనకాపల్లి క్లబ్ అధ్యక్షుడు బుద్ద రమణాజీ, డిస్ట్రిక్ట్ సెక్రటరీ రవిరాం జోహార్, అసిస్టెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెంలో సమస్యలు పరిష్కరించాలి

అనకాపల్లి రూరల్ : అక్కిరెడ్డిపాలెం పంచాయతీ గల సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ నారపిన్ని వెంకటరావు కోరారు. గ్రామంలో గురువారం ఏర్పాటైన మన గ్రామం- మన విశాఖలో మాట్లాడారు. ఈ పంచాయతీ గతంలో మారేడుపూడి పంచాయతీలో ఉండేదని, 1995లో అక్కిరెడ్డిపాలెం పంచాయతీగా అవతరించినా రెవెన్యూ పరిధిని ఇప్పటివరకు మార్చలేదన్నారు. దీంతో పంచాయతీకి రెవెన్యూ పరంగా రావాల్సిన ఆదాయం దక్కడం లేదని పేర్కొన్నారు. ఎంపీడీవో పీవీ రమణ, ఈవోపీఆర్డీ జి.అప్పలరాజు, ఆర్ఐ అచ్చిబాబు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటరావు

'కేంద్ర ఓబీసీ కమిషన్ ఆమోదం బీజేపీ ఘనతే'

కశింకోట : ఏ ప్రభుత్వం చేయని కేంద్ర ఓబీసీ కమిషన్‌ను భారతీయ జనతా పార్టీ పార్లమెంట్, రాజ్యసభలోనూ ప్రవేశపెట్టి ఆమోదం పొందేలా చేసిందని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భర్నికాన అప్పలకొండ అన్నారు. కశింకోట కోదండసీతారామ మందిరంలో గురువారం జరిగిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా పదాధికారుల సమావేశంలో మాట్లాడారు. బీసీ కార్పొరేషన్‌ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వృత్తిదారులు, వ్యాపారస్థుల్లో అర్హులను గుర్తించి రుణాలు మంజూరు చేయాలని, బీసీల్లో గల పది ఫెడరేషన్లలో ఉన్న వృత్తిదారులను గుర్తించి బ్యాంకులతో సంబంధంలేకుండా నేరుగా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, ఓబీసీ కుల ధ్రువపత్రాలు సకాలంలో ఇవ్వాలని, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.విక్రమ్, లోవరాజు, వైస్ ప్రెసిడెంట్ తమరాన చినబాబు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఎం.నాయుడు, జిల్లా కార్యదర్శులు ఎం.అప్పలనాయుడు, సూర్యప్రకాష్, సోమేష్ పాల్గొన్నారు.